సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 13 - ఆదివారం 19 జూన్, 2016 సంపుటి : 1 సంచిక 38 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక Whatsapp No: 9440662699 పేజీలు 8 వెల : రూ. 5.00

## ముద్రగడ దీక్షపై సర్వత్రా ఉత్కంఠ



**గొల్లా అరుణ్‌కుమార్ రాజధాని ప్రతినిధి, కిర్లంపూడి :** కాపుల రిజర్వేషన్ల కోసం ఆందోళన చేపట్టిన ముద్రగడ పద్మనాభంను గురువారం పోలీసులు అరెస్టు చేసి, ఆసుపత్రికి తరలించారు. అరెస్టు చేసి రెండురోజులైనా ఆయన అక్కడకూడా తన నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. దీంతో ఉభయ గోదావరి జిల్లాలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది. ముద్రగడకు మద్దతుగా శనివారం నిర్వహించిన బంద్ పాక్షికంగా విజయవంతం అయ్యింది. ఆయన గురించిన వార్తలు ఎలక్ట్రానిక్ మీడియాల్లో రాకపోవడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ముద్రగడకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాపునాయకులు డిమాండ్ చేశారు.




కృష్ణాపుష్కరాలకు లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



సీతమ్మవారి పాదాల వద్ద నిర్మాణపు పనులు జరుపుకుంటున్న పుష్కరఘాట్

# ముంచుకొస్తున్న డెడ్‌లైన్


**రాజధాని ప్రతినిధి,(వెలగపూడి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తాత్కాలిక సచివాలయ పనులు భారీ వర్షాలతో నత్తనడకన సాగుతున్నాయి. జూన్ 15 నాటికి ఎల్ అండ్ టీ, పల్లోంజీ కంపెనీలు నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం డెడ్ లైన్ ఇచ్చింది. ఈ నెల 27కు సచివాలయ ఉద్యోగులు విధులను ఇక్కడి నుంచే నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే... ఇప్పటివరకు ఉన్న ఈశాన్య రాష్ట్రాల పనివారు, బీహార్, ఒరిస్సావాళ్లుకూడా ఈ బురదలో ఉండలేక, పనిచేయలేక వెళ్లిపోవడంతో శ్రీకాకుళం, నెల్లూరుల నుంచి లారీల్లో పనివారిని ఏర్పాటు చేశారు. అన్నిచోట్ల నుంచి కార్మికులను తరలించినా అతికొద్ది సమయంలో భవనాలను పూర్తి చేయడం కష్టమనీ, నిర్మాణం, వైరింగ్, ఫర్నీచర్ కేవలం 3 రోజుల్లో పూర్తికావడం సాధ్యపడదనీ పనివారు తెలిపారు. కొన్ని పత్రికల్లో తాత్కాలిక సచివాలయం పనులు పూర్తయ్యాయన్న వార్తలు చూసి వచ్చిన సందర్శకులు తిట్టుకుంటూ వెళుతున్నారని స్థానికులు తెలిపారు.

**బురదమయంగా సచివాలయ ప్రాంతం**

పూర్తి వాస్తుతో నిర్మించిన వెలగపూడి సచివాలయానికి ఉత్తరాని కృష్ణానదీ పరివాహకప్రాంతం, ఈశాన్యం కనకదుర్గ అమ్మవారి ఆలయం, పడమర అనంతవరం వెంకటేశ్వరస్వామి దేవాలయం, తూర్పున మంగళగిరి పానకాల స్వామివారి దేవాలయం ఉన్నాయి. అయితే అనంతవరం, పెదపరిమి, తుళ్లూరు, నెక్కల్లు, వడ్డమాను, రాయపూడి, ప్రాంతాలు ఎగువన ఉండగా వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయ ప్రాంతం దిగువన ఉండటంతో వర్షపునీరు సరాసరిన వెలగపూడికి చేరుకుంటోందని అందుకే సచివాలయ ప్రాంతం బురదమయంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. వెలగపూడి మాత్రం నల్లరేగడి ప్రాంతం కావడంతో భూమిలో నీటినిల్వసాంద్రత మూలంగా కొద్ది వర్షానికే బురదమయంగా మారుతోందని చెబుతున్నారు.



వర్షాలతో బురదమయంగా మారిన సచివాలయ ప్రాంగణం (ఫైల్)



ఎర్రమట్టి గ్రావెల్‌తో ప్రాంగణాన్ని నింపిన వైనం

**సచివాలయ ప్రాంతంలో ఎర్రమట్టి గ్రావెల్**

నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని

➤ మిగతా 2లో..

## ఈవారం రాజధాని

- రాజధాని రైతులకు 20 నుంచి స్థలాల కేటాయింపు : మంత్రి నారాయణ
- పుష్కర ఘాట్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : మంత్రి దేవినేని
- రైతు శిక్షణ కేంద్రం ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- విమానాశ్రయ తరహాల్లో ఆర్టీసీ బస్టాండ్
- తుని సంఘటనలో సీబీఐ దర్యాప్తు కోరిన జగన్
- దేశంలో గంటకు 17 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు
- రాజధానిలో ప్రారంభంకాని ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం
- రాజధానిలో ఫీజురీఇంబర్స్‌మెంట్ పై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం : విద్యార్థుల ఆందోళన
- రాజధానిలో ఏర్పాటు కాని 108 వాహనం : ఇబ్బందుల్లో రోగులు
- రాజధానిలో లంకభూములు సర్వే పూర్తి : ప్రకటించని భూముల జాబితాలు



ప్రహరీలేని తుళ్లూరు జెడ్.పి.హైస్కూల్లు

## సర్కారీ బడుల భద్రతకు

# చర్యలేవి..?

**రాజధానిప్రతినిధి -తుళ్ళూరు:** సోమవారం బడి గంట మోగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలో పున:ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని ప్రాంతంలో బడుల భద్రతపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది. తుళ్ళూరు మండలంలో 48 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, 6 జిల్లా పరిషత్ హైస్కూళ్లు ఉండగా అత్యధిక పాఠశాలలకు సరైన భద్రత లేదన్న విమర్శలు విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా హైస్కూళ్లలో ప్రహరీలు లేకపోవడం, నైట్ వాచ్‌మెన్‌లను నియమించడం పోవడం పాఠశాలల భద్రత పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందన్న వాదనలు చోటుచేసుకుంటున్నాయి. పాఠశాలల సరైన భద్రతలేకపోవడంతో రాత్రి వేళల్లో మందు బాబులు పాఠశాలల ఆవరణలోకి వెళ్లి మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం లాంటి చర్యలకు దిగుతున్నారన్న వాదనలు సర్వసాధారణమయ్యాయి. మండల కేంద్రం తుళ్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లోకి వెళ్లేందుకు మంచి నీటి ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన ప్రహరీ, గేట్లను ఇటీవల అధికారులు తొలగించారు. హైస్కూల్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు నిర్మించిన హెలీప్యాడ్ వద్దకు రాకపోకలు సాగించేందుకు అడ్డుగా ఉన్నాయని

**నేడు మోగనున్న బడిగంట**

➤ మిగతా 2లో..

# 20 వరకు బదిలీల పర్వం



- ఉద్యోగుల బదిలీలకు పచ్చజెండా
- నిషేధాన్ని సడలించిన ప్రభుత్వం
- మార్గదర్శకాలు విడుదల
- 14 లోపు ఆప్షన్స్ 15 నుంచి కౌన్సెలింగ్
- వ్యవసాయ శాఖకు మినహాయింపు
- 21 నుంచి బదిలీలపై నిషేధం అమలు

**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** జిల్లా ప్రభుత్వ శాఖల్లో ఈ నెల 20వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలు జరగనున్నాయి. ప్రభుత్వం హఠాత్తుగా ఉద్యోగుల బదిలీలపై నిషేధాన్ని ఎత్తేసింది. బదిలీలకు సంబంధించి మార్గ దర్శకాలను కూడా జారీ చేసింది. దీంతో ఈ ఏడాది ప్రభుత్వ శాఖల్లో బదిలీలు ఉంటాయో, లేదోనన్న సందిగ్ధానికి తెరపడింది. బదిలీల నుంచి వ్యవసాయ శాఖను మినహాయించారు. గిరిజన ప్రాంతాల్లో పని చేస్తోన్న ఉద్యోగులను గిరిజనేతర ప్రాంతాలకు బదిలీ చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఏ ప్రభుత్వ విభాగంలోనూ బదిలీల శాతం 20కి మించకుండా చూడాలని స్పష్టం చేసింది.

**స్వంత మార్గదర్శకాలతో...**

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రవాణా, విద్య, హెల్త్ తదితర శాఖలు స్వంత మార్గదర్శకాలతో బదిలీలు నిర్వహిస్తాయి. ఈ శాఖల్లో రెండేళ్లు ఒకే చోట పనిచేస్తే బదిలీకి విజ్ఞప్తి చేసుకోవచ్చు. 2017 జూన్ 30వ తేదీ లోపు ఎవరైతే సర్వీసు నుంచి రిటైర్ అవుతారో వారికి బదిలీల నుంచి మినహాయిచ్చారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు కూడా మినహాయింపు వర్తింపు చేస్తారు. ఈనెల 21వ తేదీ నుంచి తిరిగి బదిలీలపై నిషేధం అమలులోకి వస్తుందని,ఆ లోపు బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

**5 ఏళ్ళు నిండితే కదలాల్సిందే**

ఒక చోట మూడేళ్ల పని కాలం (జూన్ 1 వతేదికి) ముగియకుండా ఎవ్వరిని బదిలీ చేయొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఒకే చోట ఐదేళ్లకు పైగా కొనసాగడానికి వీల్లేదని ఆదేశించింది. బదిలీల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వంచేందుకు కౌన్సెలింగ్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉద్యోగులు ఈ నెల 14వ తేదీ లోపు బదిలీలకు సంబంధించిన ప్రాధాన్యాలు, ఆప్షన్స్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. 15 వతేది నుంచి కౌన్సెలింగ్ ప్రారంభించి 17 వ తేది లోపు పూర్తి చేయాలి. కౌన్సెలింగ్ తేదీ సమయం తదితర వివరాలను హెచ్‌వోడీలు ప్రకటిస్తారు.


## రంజాన్ వేళలు

ఇస్ దుఆ కో కస్‌రత్ సే పఢే.
అల్లాహుమ్మర్ హమ్‌నా యా అర్‌హమర్ రాహిమీన్

| తారీఖ్ | రోజే | రోజా | సహరీకా ఆఖ్‌రీ వఖ్త్ | ఇఫ్తార్ కా వఖ్త్ |
|---|---|---|---|---|
| 13-6-16 | పీర్ | 07 | 4-10 | 6-45 |
| 14-6-16 | మంగల్ | 08 | 4-10 | 6-45 |
| 15-6-16 | చహార్‌షంబ | 09 | 4-10 | 6-45 |
| 16-6-16 | జుమేరాత్ | 10 | 4-10 | 6-45 |
| అల్లాహుమ్మగ్ ఫిర్ లనా జునూబనా యా రబ్బుల్ ఆలమీన్, దూసరే 10 రోజ్ | | | | |
| 17-6-16 | జుముఅ | 11 | 4-10 | 6-46 |
| 18-6-16 | హఫ్‌త | 12 | 4-10 | 6-46 |
| 19-6-16 | ఇత్‌వార్ | 13 | 4-11 | 6-46 |

సహరీకే ఆఖరీ వఖ్త్ కే 5 మినిట్ బాద్ ఫజర్‌కీ ఆజాన్ దీజాయే

**అప్పు చేసైనా అభివృద్ధి చేస్తా..?**



3లో

**రాజధానిలో భూ కబ్జాలు**



6లో



# రాజధాని వార్తలు

కలం

## కాపు రిజర్వేషన్ల ఆందోళనల తీరు తెన్నులు

రాష్ట్రం కాపుల రిజర్వేషన్ల ఆందోళనలతో అట్టుడికి పోతుంది. ఆంధ్రప్రదేశ్ జనాభాలో 33 శాతం ఉన్నకాపులను బీసీల్లో చేర్చాలని ముద్రగడ పద్మనాభం ఆధ్వర్యంలో కాపులంతా ఉద్యమిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను బీసీల్లో చేరుస్తారని ఎన్నికల్లో వాగ్ధానం ఇచ్చి రూ.1000 కోట్లతో కాపుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తానన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆవిషయం నిర్లక్ష్యానికి గురైన విషయం తెలిసిందే... ఈ నేపథ్యంలో ముద్రగడ ఆందోళన ప్రారంభించారు.

కాపుల ఆందోళనకు దాదాపు 20 ఏళ్ల పైబడిన వయస్సుంది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కోట్ల విజయభాస్కరరెడ్డి హయాంలోనే ఈ ఉద్యమం రూపుదాల్చింది. నిజానికి కాపు, ఒంటరి,తెలగ,బలిజలను కాపుకులస్తులుగా చెలామణి అవుతున్నారు. ఉత్తరాంధ్ర కాపులను బీసీలుగానే ఉన్నారు. దాదాపు రెండువందల ఏళ్ల క్రిందట ఇక్కడి నుంచి తెలంగాణ వెళ్లి అక్కడే స్థిరపడిన మూడు నూరు కుటుంబాలను 'మున్నూరు కాపులు'గా బీసీగానే ఉంటున్నారు. మధ్య కోస్తాలోని కాపులు మాత్రమే ఓసీలుగా చెలామణి అవుతున్నారు. కాపుల వృత్తి పొలాలకు కాపు కాస్తూ, వ్యవసాయదారులుగా స్థిరపడి పాడిపంటలతో తులతూగడంతో గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల కాపులను ఓసీలుగా గుర్తింపు పొందారు. నిజానికి తెలంగాణలో స్థిరపడ్డ మున్నూరు కాపుల వర్గానికి చెందిన తెలంగాణ నాయకుడు కేశవరావు మున్నూరు కాపుకాగా, తూర్పు జిల్లాలకు చెందిన వైసీపీ నాయకుడు బొత్ససత్యనారాయణలు బీసీలుగా రిజర్వేషన్లు పొందుతున్నా సామాజికంగా మాత్రం ఓసీలుగానే గౌరవమన్ననలు అందుకుంటున్నారు.

రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల పాలన మొదట్లో ప్రబలంగా ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ స్థానాన్ని కమ్మవారు భర్తీచేశారు. ఆతదనంతర పరిణామాల్లో కాపులు కూడా రాజ్యాధికారం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేశారు. దానిలో భాగంగానే చిరంజీవి రాజకీయనాయకుడిగా ఎదగటానికి కృషి చేసి ప్రజారాజ్యం పార్టీని స్థాపించారు. ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులంతా హారతిపట్టారు అయినప్పటికీ తదనంతర పరిణామాల్లో ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేయడంతో ప్రస్తుతం ఖాళీని ముద్రగడ పూరించే ప్రయత్నంలో ఉన్నారు. ముద్రగడ వ్యవహారం మొదటినుంచి ఒంటెద్దు పోకడగానే ఉంటుంది. ఆయన చేసే నిరసన దీక్షలు, ఆమరణ దీక్షలు వెరైటీగా ఉంటాయి. ప్రజాబలం మెండుగా ఉన్నా ఇంట్లో తలుపులు వేసుకొని, భార్యాపిల్లలతో దీక్షలు చేస్తారు తప్ప బహిరంగంగా ఎటువంటి ఆందోళనలు చేపట్టకపోవడం ఉద్యమస్ఫూర్తికి కొరతే... పుష్కరకాలం కిందట ఒకసారి ఇంట్లో ఒక్కరే తలుపుగడియలు వేసుకొని ఎవరైనా ఇంట్లోకి వస్తే కాల్చుకు చచ్చిపోతానని 303 రైఫిల్, ఒక పిస్టల్‌తో హడావుడి చేశారు. ఆతరువాత పోలీసులు ఆ దీక్షను భగ్నం చేయడం, డీజీ ఆయుధాలకు లైసెన్స్ రెన్యూవల్ చేయకపోవడం జరిగింది. మొన్న జరిగిన కాపుల ఉద్యమం కోసం బహిరంగ సమావేశాన్ని పెట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు నిప్పుపెట్టే విధంగా చేసి అమాయక ప్రయాణీకులను భయభ్రాంతులకు గురయ్యేలా చేశారు. నాయకుడు సంయమనం పాటించాలనే ప్రాథమిక సూత్రాన్ని ఆయన మరచి పోయారని దీంతో స్పష్టం అవుతోంది. వారిపై కేసులు పెట్టడం, వారిని అరెస్టు చేయడంతో అమాయకులను కాదు నన్నే అరెస్టు చేయాలంటూ ముద్రగడ బైటాయించడంతో మళ్లీ అగ్ని రాజుకుంది. పోలీస్ స్టేషన్లో మొదట ధర్నా చేపట్టడం, ఆనక పోలీస్ వాహనం ఆపై ఇంట్లో మారడం పోలీసులు అరెస్టు చేయడానికి వస్తే పురుగుల మందు తాగడం పోలీసులు తలుపులు పగులగొట్టి రాజమహేంద్రి ఆసుపత్రిలో చేర్చాల్సి వచ్చింది. అయితే రైలు తగల బెట్టినందుకు అరెస్టు చేస్తే గోదావరి పుష్కరాల్లో 29 మంది మృతికి కారణమైన చంద్రబాబును అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేయడం కొసమెరుపు. మొత్తానికి ఇద్దరు నాయకుల మధ్య ప్రజలు బలవుతున్నారన్న మాట. ఏది ఏమైనా ఆందోళనలు తీరు తెన్నులు రానురాను హింసాత్మకంగాను, చట్టవిరుద్ధంగానూ మారుతున్నాయని చెప్పక తప్పదు. కుల రాజకీయాను ప్రోత్సహిస్తున్న నాయకులే ఇందుకు బాధ్యత వహించాలి. ఆర్థికంగా వెనుక బడినవారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిందే... అయితే గంపగుత్తంగా కాకుండా అర్హులైనవారికి రిజర్వేషన్లు కల్పించాలి.

జనబలం, ఆర్థికబలం ఉన్న హర్యానా జాట్లు, మహారాష్ట్ర పటేళ్లు, ఆంధ్రప్రదేశ్‌లో కాపుల ఆందోళనలు ఘర్షణలకు, హింసలకు దిగటం సామాన్య ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కాపుజాతి,కమ్మజాతి, రెడ్డి జాతి గా కాకుండా భరతజాతిగా ఎదగడం ఎంతో అవసరం...

# ఎదురులేని నాయకుడు



తుని అసెంబ్లీ ఎన్నికల తీరును పరికించితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి. ఏ అభ్యర్థి అయినా ఒకే పార్టీ తరపున పోటిచేసి హ్యాట్రిక్ సాధించితే ప్రజలు మాత్రమే కాదు, పరిశీలకులు సైతం ప్రశంసల వర్షం కురిపిస్తూ, అతని గొప్పతనాన్ని పొగడ్తలతో ముంచెత్తుతారు. వరుస విజయాల సంఖ్య నాల్గుకు చేరితే ఆకాశానికెత్తేస్తారు. అయిదు వరుస విజయాలు సాధించినవారు చరిత్రలో అరుదుగా కనిపిస్తారు. అదే రెండు హ్యాట్రిక్‌లు, అంటే ఆరుసార్లు వరస విజయాలు సాధించిన వారిని పొగడటానికి మాటలు దొరక్కపోవచ్చు. అలాంటి అరుదైన సంఘటనకు శ్రీకారం చుట్టారు. యనమల రామకృష్ణుడు మూడు దశాబ్దాలకు మించి ఒకే పార్టీలో కొనసాగిన ప్రారంభించినపుడు ఆ పార్టీ సభ్యత్వం తీసుకొని, మరో ఆలోచన కూడా లేకుండా, ఇతర పార్టీలు ప్రలోభాలు చూపించినా, ఒత్తిడులు తెచ్చినా చలించకుండా, పార్టీ ఆశయాలకు కట్టుబడి, చిత్తశుద్ధితో వ్యవహరించిన వారు చరిత్రలో అక్కడక్కడ మనకు కనిపిస్తారు. అలాంటి కోవకు చెందిన వారే రామకృష్ణుడు. పార్టీ ఒడిదుడుకుల్లో పడినపుడు, నాయకుడు రామకృష్ణుడు. శాసనసభ్యునిగా ఓటమి చూసిన సమయంలో కూడా పార్టీకి దూరంగా వుండకుండా, పార్టీ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వర్తించారు రామకృష్ణుడు.

| గౌ॥ యనమల రామకృష్ణుడు ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య, శాసనసభా వ్యవహారాల శాఖమంత్రివర్యులు, శాసనమండలి సభ్యులు | |
|---|---|
| నియోజకవర్గం | :తుని |
| జిల్లా | :తూర్పుగోదావరి |
| పుట్టినతేది | :1951 మే12 |
| జన్మస్థలం | :వి.గన్నవరం |
| విద్యార్హత | :ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి. |
| సెల్ | :98662 55111 |
| తల్లిదండ్రులు | : సరస్వతి, అప్పారావు |
| భార్య | :విజయలక్ష్మి |
| సంతానం | :దివ్య,సాహితి |

### పదవులకు నిధి

రామకృష్ణుడు నిర్వహించినన్ని శాఖలను మరొకరు నిర్వహించిన శాఖలను మరొకరు నిర్వహించిన దాఖలాలు మనకు చరిత్రలో కనపించవు. 1983లో తొలి విజయం సాధించినపుడు నందమూరి తారక రామారావు మంత్రిమండలిలో న్యాయస్థానాలు, పురపాలకశాఖను సమర్థవంతంగా నిర్వహించారు. 1984లో రామారావును అకారణంగా ముఖ్యమంత్రి పదవినుంచి దింపివేసినపుడు రామకృష్ణుడు ఒకవైపు కృంగిపోతూ, మరోవైపు కార్యకర్తలకు ధైర్యంగా వుండమని హితవు పలుకుతూ, పడ్డవాడు చెడ్డవాడు కాదు, ఏనాటికైనా న్యాయం జయిస్తుంది, మనకు మళ్ళీ మంచిరోజులొస్తాయి" అంటూ కార్యకర్తలకు ధైర్యంగా నూరిపోశారు. వారి మాటలు అక్షర సత్యాలై, నెలరోజుల వ్యవధిలోనే రామారావు రెండవసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అలంకరించగలిగారు. 1984లో ఏర్పాటయిన రామారావు రెండవ మంత్రివర్గంలో రామకృష్ణుడుకు మళ్ళీ స్థానం దక్కింది. మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ పూర్తిగా ఆయన చేతి కిందకు వచ్చేసింది. 1988 వరకు కొనసాగే అవకాశాలు ఆ మంత్రివర్గానికున్నాయి. అలా కొనసాగటం రామారావుకు ఇష్టంలేదు. మళ్ళీతన బలమేమిటో నిరూపించుకోవాలనుకొన్నారు. ఏడాది గడవకుండానే తిరిగి ఎన్నికలకు పిలుపు యిచ్చారు. 1985 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి ఎక్కువమంది విజయం సాధించారు. రామారావు మూడవ మంత్రివర్గంలో కూడా రామకృష్ణుడుకు స్థానం దక్కింది. అయితే బాధ్యతల్లో కొంచెం వ్యత్యాసం. న్యాయ వ్యవహారాలు, మున్సిపల్ వ్యవహారాలు పరిమితంగా వుంటాయి.

అలా కాకుండా గ్రామస్థాయిలో రామకృష్ణుడి సేవలు అవసరమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మూడవ మంత్రివర్గంలో సహకార శాఖను ఆయనకు అప్పగించారు. మంత్రిపదవులు కొందరికే పరిమితం కాగూడదని కొత్తవారికి కూడా బాధ్యతలు అప్పగించితే, భవిష్యత్‌లో బాధ్యతాయుతంగా మెలిగే విధానం అలవరచుకొంటారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కొందరు సీనియర్లను తప్పించి, కొత్తవారికి నాల్గవ మంత్రి వర్గంలో స్థానం కల్పించారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షానికి ఇది వజ్రాయుధంగా మారింది. విమర్శనాస్త్రాలు సంధించారు. కొందరు ద్వితీయశ్రేణి నాయకులు అవి నిజమని నమ్మారు. ఫలితంగా 1989 ఎనికల్లో తెలుగుదేశం మెజారిటీ సీట్లు సాధించలేక పోయింది. 1994 వరకు ప్రతిపక్ష పార్టీగానే కొనసాగలసి వచ్చింది. తెలుగుదేశం లోని ద్వితీయ శ్రేణి నాయకులకు నిజం బోధపడింది. పశ్చాత్తాపం చెందారు. సంపూర్ణ మెజారిటీ వుండికూడా ఒక్క ముఖ్యమంత్రి కూడా అయిదేళ్ళు కొనసాగే అవకాశం లేకుండా పోయింది. అయిదేళ్ళలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. ఢిల్లీ నాయకత్వం తెలుగువారిని చెప్పుల క్రింద తేళ్ళులా చూస్తుందని గ్రహించారు. ఢిల్లీ పెద్దల ఆశీస్సులు లేకుంటే బలం వుండి కూడా అధికారంలో కొనసాగే అవకాశం వుండదని స్పష్టమైపోవటంతో 1994లో తెలుగుదేశం పార్టీని మళ్ళీ గెలిపించారు.

1994లో రామరావు గారి ఐదవ మంత్రివర్గం ఏర్పాటయింది. అది కూడా ఎక్కువరోజులు కొనసాగలేదు ఎనిమిది నెలల వ్యవధిలో మెజారిటీ శాసన సభ్యలు చంద్రబాబు నాయుడిని నాయకునిగా ఎన్నుకొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యే విషయంలో రామకృష్ణుడు అవధుల మేరకు కృషి చేశారు. ఆ మంత్రివర్గంలో ఆయన చేరకుండా బయటే ఉండి, పార్టీ పటిష్ఠతకు అహర్నిశలూ శ్రమించారు. 1999లో చంద్రబాబు నాయుడు గారి రెండవ మంత్రివర్గంలో రామకృష్ణుడు ఆర్థికశాఖను చేపట్టారు. దీనితో పాటు శాసన సభా వ్యవహారాలను కూడా సమర్థవంతంగా నిర్వహించారు. 2001లో ఏర్పాటయిన చంద్రబాబునాయుడు గారి మూడవ మంత్రివర్గంలో కూడా రామకృష్ణుడు ఆర్థిక, శాసనసభా వ్యవహారాల శాఖను చేపట్టారు. 1994 రామకృష్ణుడు విజయం సాధించినా మంత్రివర్గంలో స్థానం లభించలేదు. అభిమానులు కొంచెం కినుక వహించారు. వారిని సముదాయించటంతో పాటు, పార్టీ కార్యక్రమాలు మరింత కట్టుదిట్టంగా అమలుపరచటానికి ఆయనకు మంచి అవకాశం ఏర్పడింది.

**- నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు**

### శాసన సభాపతిగా నియామకం

మంత్రిపదవి లేని రామకృష్ణుడుకు గాలం వేసేప్రయత్నం ఆరోజుల్లో జరిగింది. అయిన చలించలేదు. దృష్టి మరల్చలేదు. రాజకీయభిక్ష పెట్టిన పార్టీని వీడే ప్రసక్తేలేదని ఖరాఖండిగా చెప్పేవారు. ఆసమయంలో ముఖ్యమంత్రి నుంచి పిలుపు వచ్చింది. 1995 జనవరిలో శాసన సభాపతిగా నియమితులయ్యారు. 1999 వరకు శాసనసభ గౌరవ మర్యాదలను కాపాడుతూ, పాలన సజావుగా జరగటానికి దోహదపడ్డారు. రామకృష్ణుడు ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతిగా కొనసాగే రోజుల్లోనే, ఢిల్లీ పార్లమెంటు సభాపతిగా గంటి మోహనచంద్ర బాలయోగి నియమితులయ్యారు. బాలయోగి పార్లమెంటు స్పీకరు కావటానికి ముఖ్యమంత్రి ప్రధాన కారకుడైనా, ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేశాయి. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ స్పీకరు పదవులకు తూర్పు గోదావరి జిల్లాల వారికే కట్టబెట్టి, మిగిలిన జిల్లాలకు ముఖ్యమంత్రి అన్యాయం చేశారనే ప్రచారం ముమ్మరంగానే జరిగింది. అయినా ప్రజలు నమ్మలేదు. బడుగు, బలహీన వర్గాలకు చంద్రబాబు నాయుడు సమున్నత స్థానం కల్పించారని విశ్వసించి ఆనందించారు. రాష్ట్ర మంత్రిగా, శాసనసభాపతిగా కీలకమైన బాధ్యతలను నిర్వర్తించటమే కాక, పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ అధ్యక్ష్యులుగా, పబ్లిక్ అకౌంట్సు కమిటీ అధక్షులుగా, కీలకమైన పదవుల్లో కూడా కొనసాగారు. 2009 లో విజయం సాధించికూడా ప్రతి పక్షంలో గడపవలసివచ్చింది పదేళ్ళ పాటు పార్టీ శ్రేయస్సుకోసం రామకృష్ణుడు పనిచేశారని ఆయన్ని ఎరిగిన వారంతా ముక్తకంఠంతో అంగీకరిస్తారు. పాలిట్‌బ్యూరో సభ్యునిగానే కాక, పార్టీ సిద్ధాంతకర్తగా కూడా ప్రతిపక్ష నేతలు విమర్శనాస్త్రాలు సందించటం మానలేదు. ఓడిపోయిన రామకృష్ణునికి 'మంత్రి పదవి ఎలాయిచ్చారు'? అని అనామకంగా ప్రశ్నించే అర్భకులు న్నారు. ఆయన శాసనమండలి సభ్యునిగా కొనసాగుతున్న విషయం ఈఅర్భకులున్నారు. ఆయన శాసనమండలి సభ్యులు కానివారికి రాష్ట్రంలో మంత్రిపదవులు ఇచ్చి సత్కరించిన సంఘటనలను వారు మర్చిపోయివుంటారు పాపం. శాసనమండలిలో ప్రతిపక్ష నేతలుగా కొనసాగుతున్నవారు. రామకృష్ణుడు శాసనమండలి సభ్యుడన్న విషయం వారు మరచిపోయారు. తుని శాసనసభకు జరిగిన ఎన్నికల్లో మొదటి నాల్గు సార్లు రాజా వి.వి కె.బహుదూర్‌గా గుర్తింపు పొందిన వి.వి.రామకృష్ణంరాజు నాల్గుసార్లు విజయం సాధించారు. ఆ తర్వాత వారి కుమార్తె యన్.యం. విజయలక్ష్మీ దేవి రెండుసార్లు వరుస విజయాలు సాధించారు. ఆమె రెండుసార్లు యనమల రామకృష్ణుడు చేతుల్లో పరాజయం పాలయ్యారు. ఆర్.వి.వి.రామకృష్ణంరాజు 20 ఏళ్ళు తుని నియోజకవర్గం శాసనసభ్యులుగా సేవలందించారు. వారి కుమార్తె ఎన్.ఎమ్.విజయలక్ష్మీదేవి 10 ఏళ్ళ పాటు శాసనసభ్యత్వం కలిగి వున్నారు. టంగుటూరి అంజయ్య మంత్రి వర్గంలో శ్రీమతి విజయలక్ష్మిదేవి స్త్రీ శిశుసంక్షేమమంత్రిగా కొనసాగారు. 26 ఏళ్ళు పాటు రామకృష్ణులు శాసనసభ్యులుగా కొనసాగారు.


## పదేళ్లలోపే పెళ్లి

**న్యూఢిల్లీ :** దేశంలో బాల్య వివాహాలపై ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడయ్యాయి. పదేళ్ల వయసులోపు పెళ్లిళ్లు అయిన బాలలు 12 మిలియన్ల మంది ఉన్నారని ఇటీవల విడుదల జనాభా లెక్కలు వెల్లడిస్తున్నాయి. వీరిలో 65 శాతం మంది బాలికలు కావడం గమనార్హం. అంతేగాక బాల్యవివాహాలు చేసుకున్న నిరక్షరాస్యుల్లో ప్రతి 10 మందిలో ఎనిమిది మంది బాలికలు ఉన్నారు. గ్రామాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇక్కడ హిందూ బాలికలకు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. పదేళ్లలోపు వివాహమైన హిందూ బాలికలు 72 శాతం ఉండగా, ముస్లిం బాలికలు 58 శాతం ఉన్నారు. పట్టణ ప్రాంత యువతుల కంటే గ్రామీణ ప్రాంత యువతకు రెండేళ్ల ముందే వివాహమవుతోందని వెల్లడైంది. హిందూ, ముస్లిం యువతుల్లో వివాహ వయస్సు సరాసరిన 16 సంవత్సారాల 7 నెలలుగా ఉంటుండగా , క్రైస్తవులలో 20 సంవత్సరాల 6 నెలలుగా ఉంది. సిక్కుల్లో సరాసరి వివాహ వయస్సు 21 సంవత్సరాల 9 నెలలుగా ఉంది.

## చర్యలేవి..?

➤ మొదటి పేజీ తరువాయి

అధికారులు ప్రహరీ, గేట్లను కూలగొట్టారు.ఆ తరువాత వాటిని తిరిగి నిర్మించకుండా అలాగే వదిలేయడంతో ఆకతాయిల ఆగడాలు పెచ్చరిల్లాయని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో స్కూల్‌లో బెంచీలు తగలబెట్టడాన్ని గుర్తు చేస్తున్నారు.అనంతవరం జెడ్.పి.హైస్కూల్‌లోనూ మద్యం బాబులు రాత్రి వేళల్లో స్కూల్‌లోకి ప్రవేశించి మద్యం సేవించడం, తలుపులు పగలగొట్టడం లాంటి చర్యలకు తెగపడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఐనవోలు జెడ్.పి.హైస్కూలును ఊరి బయట నిర్మించడంతో సరైన భద్రత లేకుండాపోయిందని ప్రజాప్రతినిధులు సైతం పలుమార్లు వాపోయారు. పాఠశాలలో తాగునీరు, ఉపాధ్యాయుల కొరత పీడిస్తుందని విమర్శిస్తున్నారు. రాజధాని నేపథ్యంలో ఉద్యోగుల పిల్లలు ఇక్కడి పాఠశాలలో విద్యను అభ్యసించాల్సి ఉంటుంది. పాఠశాలలో భద్రత లేకపోవడం, కనీస సౌకర్యాలు కల్పించకపోవడంలాంటి చర్యలు రాజధాని ప్రాంతంలో విద్యారంగం వ్యాప్తికి ప్రధాన ఆటంకంగా మారే ప్రమాదం ఉందని పలువురు విద్యావేత్తలు వాపోతున్నారు.ప్రభుత్వం స్పందించి బడుల భద్రతకు చర్యలు తీసుకోవడంతో పాటు కనీస వసతులు కల్పించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.




## ముంచుకొస్తున్న డెడ్‌లైన్

➤ మొదటి పేజీ తరువాయి

చేరుకుంటున్నాయన్న వార్తల నేపథ్యంలో సచివాల యంలో బురద నుంచి రక్షణ కోసం ఆ ప్రాంతమంతా ఎర్రమట్టి గ్రావెల్ పరుస్తున్నారు. మొన్న కురిసిన వర్షాలకు అడుగు దిగబడిపోవడం, ముఖ్య మంత్రి వాహనంతో సహా నిర్మాణపనులకు ఉపయో గించే వాహనాలు, బైకులు కూరుకు పోవడంతో ఈ సారి జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.



వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన గుంత

**మంచినీటి ట్యాంకులు**

తాత్కాలిక సచివాలయానికి ఈ నెల 27న ఉద్యోగులు తరలి రానున్న సందర్భంగా వారి కోసం మంచినీటి ట్యాంకులను నిర్మించనున్నారు. వీటి ప్రారంభం కోసం ఇప్పటికే గోతులను సిద్ధం చేశారు. నాలుగు ట్యాంకులు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటిద్వారా మినరల్ వాటర్ పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

**ఆప్రాన్ పనులు**

ఆగస్టు 12 నుంచి పుష్కరాల ప్రారంభం సందర్భంగా ప్రకాశం బ్యారేజీ దిగువన అప్రాన్ పనులు ప్రారంభించారు.అంతకుముందు వచ్చిన వరదలకు ఈ ప్రాంతంలోని అప్రాన్‌లు పాడై పోవడంతో ఈ పనులను ప్రారంభించారు. పుష్కరాల నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సూర్య కంపెనీ తెలిపింది. ఈ కంపెనీయే సీతమ్మ పాదాల వద్ద పుష్కరఘాట్‌ను కూడా నిర్మాణం కూడా చేపట్టారు. ఆలస్యాన్ని సహించబోమని, జూలై 19న ట్రయల్ రన్ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

## రాష్ట్రాలకు పప్పు ధాన్యాలు

**న్యూఢిల్లీ :** రిటైల్ మార్కెట్‌లో ధరల అదుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 1.11 లక్షల టన్నుల పప్పు ధాన్యాలను రైతుల నుంచి సేకరించిరది. మరో 38,500 టన్నుల దిగుమతికి ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రాలు తమవద్ద నుంచి పప్పు ధాన్యాల కేటాయింపులు కోరవచ్చునని కేంద్రం తెలిపింది. రిటైల్ మార్కెట్ మార్కెట్‌లో వీటి ధర కేజీకి రూ.120కు మించకుండా చర్యలు తీసుకోవాలని కోరింది. నిత్యవసర వస్తువులపై వినియోగదారుల వ్యవహారాల కోరింది. సిత్యవసర వస్తువులపై వినియోగదారుల వ్యవహారాల శాఖ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది.

**ఆంధ్రా అడిగితే ఇస్తాం :** పప్పుధాన్యాల దిగుమతికి సంబంధించి 38,500 టన్నుల్లో ఇప్పటికే 13,000 టన్నులు దేశానికి చేరాయని, మరో ఆరు వేల టన్నుల రవాణా దశలో ఉన్నాయని వినియోగదారుల వ్యవహారాల శాఖ తెలిపింది. ఆ మేరకు ఖరీఫ్ సీజన్‌లో 51,000 టన్నులు, రబీలో 60,000 టన్నులను ఇప్పటి వరకు సేకరించారు. తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్తాన్, తెలంగాణా రాష్ట్రాల అభ్యర్థన మురకు వాటికి ఇప్పటికే పప్పు ధాన్యాలను కేంద్రం సరఫరా చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు రాష్ట్రాలు ధరల అదుపునకు వీటిని ఉపయోగించుకోవాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ పేర్కొంది.

**డిమాండు, సరఫరాకు మధ్య అంతరం :** ప్రపంచ దేశాలలో భారత్ అతిపెద్ద పప్పు ధాన్యాల ఉత్పత్తిదారుగా ఉంది. అయినప్పటికీ దేశీయ డిమాండ్ ఉత్పత్తిని అధిగమించింది. దాంతో దిగుమతుల ద్వారా డిమాండుకు సరిపడా పప్పు ధాన్యాలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. 2015-16లో పప్పు ధాన్యాల ఉత్పత్తి 17.06 మిలియన్ టన్నులుగా ఉంది. కందిపప్పు, మినపప్పు ధర మార్కెట్‌లో కేజీకి రూ.165 నుంచి రూ.190 వరకు పలికింది.

**గోధుమ నిల్వలు ఫుల్ :** భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) వద్ద 32 మిలియన్ టన్నుల గోధుమ నిల్వలు ఉన్నాయని వినియోగదారుల వ్యవహారాల శాఖ తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) అవసరాలకు 24 మిలియన్ టన్నులు సరిపోతుందని పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 6.25 మిలియన్ టన్నుల గోధుమలను బహిరంగ మార్కెట్‌లోకి విడుదల చేసినట్లు తెలిపారు. ఉల్లిపాయలు ధరల నియంత్రణలో భాగంగా నాఫెడ్, ఎస్ఎఫ్ఏసీ ఇప్పటి వరకు 15,635 టన్నులను అందుబాటులోకి తెచ్చాయని తెలిపింది.

## అద్దె భత్యం 30 శాతం

- అమరావతి వచ్చే ఉద్యోగులకు ఊరట
- జీఓ జారీ
- తరలింపుపై రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూపు
- 'స్థానికత' తేల్చాలని ఉద్యోగుల ఒత్తిడి

**రాజధాని ప్రతినిధి,(హైదరాబాద్) :** అమరావతికి తరలివచ్చే సచివాలయ ఉద్యోగులకు ఇంటి అద్దె భత్యంను (హెచ్ఆర్ఏ) 30 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది. హైదరాబాద్‌లో ఇప్పటికే 30 శాతం హెచ్ఆర్ఏ అందుకుంటున్నప్పటికీ అమరావతి వస్తే అదికోల్పోతామని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం విజయవాడలో ప్రభుత్వోద్యోగులకు హెచ్ఆర్ఏ 20 శాతం, అమరావతిలో 12 శాతంగా ఉంది. దాంతో హైదరాబాద్‌లో ఇస్తున్నట్లుగానే హెచ్ఆర్ఏ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించి జీఓ జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఏడాదిపాటు అమలులో ఉంటాయి. దీనిపై ఉద్యోగులలో సంతోషం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే ఉద్యోగులు మరో ప్రధాన డిమాండ్ అయిన 'స్థానితక' అంశం అపరిష్కృతంగానే ఉంది. అమరావతికి వెళ్తే తమ పిల్లలు 'నాన్ లోకల్' అవుతారని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. విద్యా, ఉద్యోగావకా శాలలో తీవ్రంగా నష్టపోతారని ఉద్యోగులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్ణయమైనప్పటి నుంచి ఈ అంశంపై వారు ఒత్తిడి తెసునకనప్పటికి కేంద్రంతో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం దీనిని ఓ కొలిక్కి తీసుకురాలేదు. అమరాతివకి తరలివెళ్లే విషయంలో ఉద్యోగు సంఘాల మధ్య విబేధాలు పొడచూపినప్పటికీ స్థానికత విషయంలో వారు ఒకే మాటపై ఉన్నారు. అవసరమైతే జాతీయ స్థాయిలో ఆందోళనను చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. అమరావతికి తరలి వెళ్లాల్సిన గడువు సమీపిస్తుండటంతో ఉద్యోగుల బదిలీ ఉత్తర్వులు సిద్ధమవుతున్నాయి. తరలింపునకు సంబంధించి వీలైనంత త్వరగా రోడ్ మ్యాప్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు మౌలిక సదుపాయాలు కల్పిస్తే తాత్కాలిక సచివాలయానికి వెళతామని పేర్కొంటున్న ఉద్యోగులు.. ప్రభుత్వం మరికొంత గడువు ఇవ్వకపో తుందా అని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే రోడ్ మ్యాప్‌ను ప్రకటిస్తే తమకు స్పష్టత వస్తుందని కొందరు ఉద్యోగులు చెపుతున్నారు. ఆయా కార్యాలయాలు ఎక్కడ ఏర్పాటవుతాయన్నది తెలిస్తే దానికను గుణంగా తాము సిద్ధమవుతామని వారంటున్నారు. హెచ్ ఓడీ కార్యాలయాల మండలాలలోనూ కార్యాలయాలు సిద్ధం చేస్తున్నారు. అలాగే గుంటూరు నగరం, పక్కన మండలాలలో ఆఫీసులకు పనికొచ్చే ప్రైవేటు భవనాలను అక్కడ జిల్లా యంత్రాంగం గుర్తించింది.కొన్ని శాఖలు ఇప్పటికే తమ కార్యలయాలను ఎంపిక చేసుకున్నారు. మిగిలిన శాఖల అధికారులు జిల్లా అధికార్లతో ఇంకా సంప్రదింపుల ఈనెల 27వ తేదీ కల్లా వెలగపూడికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. మిగిలిన ఉద్యోగులను దశలవారీగా రెండు మాసాల్లో తరలించాలని ప్రభుత్వం ప్రకటించింది.

**భద్రత పటిష్టం**

ప్రతి స్టేషన్‌కి కంప్యూటర్లు, ఇతర సామాగ్రి కోసం రూ 10 లక్షలను కేంద్రం అందజేసింది. కోస్తా తీరం వెంట వాహనాల రవాణను పరిశీలించే వ్యవస్థ, సీసీటీవీలు, ఓడరేవుల ప్రాంతంలో గస్తి తదితర చర్యలను ప్రభుత్వం చేపట్టనున్నది. త్వరలో సమావేశం జరగనున్న నేపథ్యంలో హోం శాఖ అధికారులు, భారత రిజిస్ట్రార్ జనరల్ తోనూ హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమా వేశమై పరిస్థితిని సమీక్షించారు. సరిహద్దుల్లో పనిచేసే భద్రతాధికారులు కూడా పాల్గొన్నారు.

# ఈ శతాబ్దపు మహిళ

# దిశౌన బార్బర్




ఆమె



ప్రపంచంలో ఎక్కడ చూసినా మహిళల పట్ల ఒకే అభిప్రాయాన్ని కలిగిన సమాజం గోచరిస్తుంది. కాకపోతే విదేశాలలో ఆర్థిక స్వాతంత్ర్య మహిళల్లో ఎక్కువగా ఉంటుంది. ఆడవాళ్లు అందంగా, సుకుమారంగా, సౌందర్యంగా ఉంటారు. వారు మిస్ వరల్డ్,మిస్‌యూనివర్స్, మిస్ ఇండియాల్లో బాగా రాణిస్తారు. ఇవే అభిప్రాయాలు అన్ని దేశాల్లోనూ వినిపిస్తుంటాయి. మనదేశంలో ఈ టైటిల్స్ గెలుచుకున్నవారంతా మోడలింగ్ మొదలుపెట్టి ఆపై సినిమా హీరోయిన్లుగా తేలుతారు. ఈ టైటిల్‌కోసం వారు చెప్పే అందమైన అబద్ధాలు ఆడియన్స్‌ను కట్టి పడేస్తాయనడంలో సందేహం లేదు. చాలా మంది అందాలపోటీల్లో చెప్పే సమాధానం తమకు మదర్ థెరెస్సా ఆదర్శమని, ఆమెలాగానే తాము కూడా సమాజసేవ చేస్తామని, కాని వీరంతా ఆ తర్వాత బోలెడన్ని అవకాశాలను రాబట్టుకొని కార్లు, బంగళాలు, విల్లాలో విహరిస్తారు.

కాని ఈ మధ్య అమెరికాలో ఇందుకు పూర్తి భిన్నంగా ఒక సంఘటన జరిగింది. అదేమంటే అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాలో మిస్ యూనివర్స్‌గా ఎన్నికైంది 26 ఏళ్ల దిశౌనా బార్బరా ఆమె మిలటరీ ఆఫీసర్ ...దీంతో ఆహూతులంతా ఆశ్చర్యపోయారు. ఒకవైపు పూర్తి భిన్నపరిస్థితుల్లో కఠిన బాధ్యతలు నిర్వహిస్తూ మరో వైపు ఆమె తన సుందర సుకుమారత్వాన్ని ప్రదర్శించడం ప్రపంచ మహిళలను అబ్బుర పరచింది. అందాల పోటీలకు ఎంపిక చేసే న్యాయమూర్తులకు ఇచ్చిన సమాధానాలు కూడా ఘాటుగానే ఉన్నాయి. పురుషులు ఎంత బలవంతులో మహిళలు కూడా అంతే అన్నారు. నాయూనిట్ లో పనిచేసే వారికి నేనెంతో శక్తిసామర్థ్యాలను అందిస్తూ, ఆర్మీలో అంకిత భావంతో పనిచేస్తున్నానన్నారు. మిలటరీలోని అన్ని విభాగాల్లో పనిచేయడానికి అమెరికా ప్రభుత్వం మహిళలకు అవకాశం ఇస్తుందని భావిస్తున్నానన్నారు.



నిజానికి ఈమె విశ్రాంత ఆర్మీ సార్జెట్ కూతురు...దీంతో పుట్టుకతోనే కాబట్టి పుట్టుకతోనే సాహసాన్ని ప్రదర్శించడం ఆమె నైజం. మహిళలను బలహీనులని, ఆత్మవిశ్వాసం లేనివారని ఎలా చెప్పగలుగుతారని ఏకే 47 బుల్లెట్లను ప్రశ్నలుగా సంధించారు. 2011 నుంచి ఆర్మీలో పనిచేస్తున్న ఈమె యుద్ధభూముల్లో తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించారు. లింగబేధం తమను ఎదగనీయకుండా చేయలేదనడానికి తనే ఒక నిర్శనమన్నారు. యుద్ధభూమినుంచి మరలిన తర్వాత సైనికులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, అనారోగ్యం పై దృష్టిస్తానన్నారు. ఐటీ ఎనలిస్టుగా కొలంబియాలో పూర్తికాలం పని చేస్తున్న దిశౌనా బార్బరాప్రతిభ, అందం తెలివితేటలు గల ఈ శతాబ్ధపు మహిళ అని చెప్పవచ్చు.

## మంత్రి గారు.. మా ప్రత్యేక హోదా ఎప్పుడు ?

### మాటదాటవేసిన స్మృతిఇరానీ



**రాజధాని ప్రతినిధి (విజయవాడ) :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేదు? అని ఓ విద్యార్థిని కేంద్రమానవ వనరుల శాఖమంత్రి స్మృతి ఇరానీని సూటిగా ప్రశ్నించింది. అయితే మంత్రి మాత్రం హోదా అంశాన్ని పక్కనపెట్టి తన శాఖ రాష్ట్రానికి ఏం ఇచ్చిందనే విషయాన్ని చెప్పి చాకచక్యంగా తప్పించుకున్న ఘటన నగరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... కేంద్రమంత్రి స్మృతి ఇరానీ నగర పర్యటనను పురస్కరించుకుని స్థానిక కాకరపర్తి భావన్నారాయణ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులతో యాజమాన్యం ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా శ్రీదుర్గ అనే విద్యార్థిని మాట్లాడుతూ, 'రాష్ట్ర విభజన సమయంలో నవ్యాంధ్రకు ప్రత్యేక హోదాను ఐదేళ్లపాటు ఇస్తామని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ హామీ ఇచ్చారని తెలిపింది. ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ ఐదేళ్లు చాలదని, పదేళ్లు కావాలని డిమాండ్ చేసిందని పేర్కొంది. అయితే రెండేళ్లు గడుస్తున్నా ఆంధ్రాకు ఎందుకు ప్రత్యేక హోదాను కల్పించలేదు, అని మంత్రిని ప్రశ్నించింది. దీనిపై స్మృతి ఇరానీ స్పందిస్తూ 'మానవ వనరులశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 11 కేంద్ర విద్యా సంస్థలను మంజూరు చేసిందని, వీటిలో ఈ ఏడాదిలోనే 9 సంస్థలను కేటాయించడం జరిగింది' అంటూ సమాధానం ఇచ్చారు. తన శాఖ పరిధిలోని విషయాలనే ఆమె వివరించి ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేదన్న ప్రశ్నకు జవాబును దాటివేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు. అదేవిధంగా మరి కొందరు విద్యార్థినీ విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ.. దేశంలో విద్యా వ్యవస్థలో మార్పునకు సంబంధించి గత మూడు దశాబ్ధాలుగా సమీక్ష జరగలేదన్నారు. బీజేపీ నేతృత్వంలో ఏన్డీఏ అధికారంలోకి రాగానే దీనిపై సమీక్ష జరిపి సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టినట్లు ఆమె వివరించారు. ముఖ్యంగా ఏడాది కాలంలో దేశంలోని అన్ని పాఠశాలల్లోనూ బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే ఉద్యోగినులతో సమానంగా పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థినులకు కూడా మెటర్నిటీ లీవును మంజూరు చేసే విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉడాన్ కార్యక్రమంలో భాగంగా సాంకేతిక విద్యను అంద చేస్తున్నామన్నారు. ఆత్యవిశ్వాసం ఉంటే ఎలాంటి సమస్యనైనా సరే అధిగమించవచ్చన్నారు. మన దేశంలో భావప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరికీ ఉంటుందని, అయితే కొందరు దానిని దుర్వినియోగం చేయడం దురదృష్టకరమన్నారు. తాను టీవీలో నటించిన కాలంలో 6 అవార్డులు గెలుచుకున్నానని, అయితే వాటి వల్ల పొందిన ఆనందం కంటే రాజకీయాల్లోకి రాగానే అనేక సవాళ్లను, వివాదాలను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. అయితే వీటన్నింటినీ ఆత్య స్థైర్యంతోనే అధిగమించినట్లు స్మృతి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి కామినేని శ్రీనివాస్, ఎంపీలు కంభంపాటి హరిబాబు, గోకరాజు గంగరాజు, జ్యోతి, బీజేపీ నాయకులు దగ్గుబాటి పురందేశ్వరీ, సోము వీర్రాజు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి తదితరులు హాజరయ్యారు.

## సెప్టెంబర్ 2న భారత్ బంద్

**రాజధాని ప్రతినిధి (విజయవాడ) :** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా కార్మికవర్గం సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని ఏఐటీయూసీ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశం విమర్శించింది. ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ,11 కేంద్ర కార్మిక సంఘాలు 400 స్వతంత్ర ఫెడరేషన్‌ల ఆధ్వర్యాన సెప్టెంబర్ 2న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని సమావేశం నిర్ణయించినట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావులపల్లి రవింద్రనాధ్ తెలిపారు. ఈ నెల 3,4 తేదీల్లో న్యూఢిల్లీలో జాతీయ అధ్యక్షులు రామేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో కేంద్ర కార్మిక సంఘాల నాయకులు, 24 రాష్ట్రాలకు చెందిన ఏఐటీయూసీ నేతలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చలసాని వెంకట రామారావు కూడా హాజరైనట్లు తెలిపారు. కార్మిక చట్ట సవరణల పేరుతో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు కాలరాస్తున్నారని, నరేంద్రమోడీ అధికారంలోకి రాగానే కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ వ్యాపిత ఆందోళనకు కార్మిక సంఘాలు పోరాటం ద్వారానే పీఎఫ్ విధానం యధావిధిగా కొనసాగింపు జరుగుతుందని, కనీస వేతన నిర్ణయం ద్వారా లక్షలాది మంది కార్మికులకు ప్రయోజనాలు చేకూరినట్లు జాతీయ కార్యవర్గం అభిప్రాయపడిందన్నారు. కార్మికులకు సంబంధించిన మొత్తం 12 డిమాండ్ల అమలుకు సెప్టెంబరు 2న దేశవ్యాపిత సమ్మె జయప్రదానికి కార్మికసంఘాలన్నీ కృషి చేయాలని రవీంద్రనాథ్ కోరారు.

## త్వరలో కేంద్రీయ, గిరిజన వర్సిటీలు

**రాజధాని ప్రతినిధి (విజయవాడ) :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కేంద్రీయ, గిరిజన విశ్వవిద్యాలయాలను నెలకొల్పుతామని కేంద్ర మానవవరులశాఖమంత్రి స్మృతి ఇరానీ హామీ ఇచ్చారు. విజయవాడలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన అమె సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబులో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తికి స్పందించిన ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కేంద్రం నుండి అన్నివిధాలుగా సహాయ, సహకారాలను అందచేస్తామన్నారు బడిమానేసినా పిల్లల్ని తిరిగి బడిలో చేర్చాలని, ఇందుకు కేంద్రం ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. పిల్లలకు రవాణా సదుపాయాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. స్టాన్‌ఫోర్డ్, యేల్, హార్వార్డ్ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వవిద్యాలయాలు తమ శాఖలను భారత్‌లో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆ విశ్వవిద్యాలయాల ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. విశ్వవిద్యాలయాల శాఖలు అమరావతిలో నెలకొల్పేందుకు సంపూర్ణ సహకారం అందచేస్తామన్నారు. నిబంధన ప్రకారం కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర తప్పనిసరని, తర్వగా ఆమోదం లభించే విధంగా కృషి చేయాలని ఆమెకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేస్తున్న విధానం తమకెంతో నచ్చిందని ఆమె చంద్రబాబును అభినందించారు. రాష్ట్రంలో విద్యారంగం ఎంతో అభివృద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఏపీలో పాఠశాలల్లో ప్రాథమిక స్థితిగతులను అధ్యయనం చేసి ప్రమాణాలు మెరుగుపరచుకునేందుకు తాము ఇంజనీరింగ్ విద్యార్థులను కోరిన విషయాన్ని ఈసందర్భంగా చంద్రబాబు కేంద్రమంత్రికి వివరించారు. అలాగే సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు అమలు చేస్తున్న ప్రణాళికలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో కేంద్ర రవాణాశాఖ మంత్రి పి రాధాకృష్ణన్, రాష్ట్ర మంత్రులు గంటా శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాస్, ఎంపీలు కొనకళ్ల నారాయణ, కేశినేని శ్రీనివాస్ (నాని), సీఎంఓ సంయుక్త కార్యదర్శి ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.

## 2020నాటికి 52 లక్షల మెట్రిక్‌టన్నుల 'ఈ-వేస్ట్'

**న్యూఢిల్లీ :** ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో ఐదవ స్థానాన్ని ఆక్రమించిన మనదేశం 2020 నాటికి 52 లక్షల మెట్రిక్ టన్నులను ఉత్పత్తి చేయనుందని ఆసోచోమ్ తాజాగా వెల్లడించింది. ఈ ఏడాది 18 లక్షల మెట్రిక్ టన్నులను వ్యర్థాలను ఉత్పత్తి చేసిన మన దేశం ఏటేటా 30 శాతం పెరుగుతోందని వీరి అధ్యయనంలో వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా ఎలక్రాకటనిక్ వ్యర్థాలు 2018 నాటికి 93.5 మిలియన్ టన్నుల నుండి 130 మిలియన్ల టన్నులకు చేరవచ్చునని అసాచోమ్ అంచనా వేసింది. భారతీయుల సంపద పెరిగేకొలదీ ఎలక్ట్రానిక్, కంప్యూటర్ పరికరాల మీద ఎక్కువగా వెచ్చిస్తున్నారు. వ్యర్థాల్లో 12 శాతం టెలికమ్యూనికేషన్ పరికరాలు, ఎలక్ట్రికల్ పరికాలు నికేషన్ పరికరాలు, ఎలక్ట్రికల్ పరికాలు 8శాతం, వెద్య పరికారలు 7 శాతం, గృహోపకరణాలు 4 శాతం ఉన్నాయి. వీటిలో 1.5 శాతం మాత్రమే రిసైక్లింగ్ చేసి పునర్వినియోగం చేస్తున్నారు. 95 శాతం వ్యర్థాలను స్క్రాప్ డీలర్లు,అసంఘటిత రంగాలు నిర్వహణ బాధ్యతలను చేపడుతుంది. ముఖ్యంగా కంప్యూటర్లు, టెలివిజన్లు, మొబైల్ ఫోన్లలో ఉండే అపాయ కరమైన లెడ్, మెర్క్యూరీ, కాడ్‌మియమ్ వంటి లోహాలను తొలగించినా వీటి వీటి జీవిత కాలం చాలా స్వల్పంగాఉంటుంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు మన దేశంలో పబ్లిక్, ప్రైవేటు రంగాలనుండి 75 శాతం ఉత్పత్తి అవుతోంది. ఈ-వ్యర్థాల్లోని 40 శాతం లెడ్, 70 శాతం హెవీ మెటల్స్‌తో నిండిఉంది. వ్యర్థాలనుంచి పునర్వినియోగ సమయంలో వెలువడే రసాయనాల వల్ల నరాల సంబంధిత వ్యాదులతోపాటు కిడ్నీలు, మెదడు దెబ్బతింటున్నాయని తేలింది. ఈ వ్యర్థాల వల్ల వాతావరణం కలుషితమై భూగర్భజలాల్లో కలిసి నేల ఆక్సీకరణంచెంది ఆ నీటి వాడకంతో రకరకాల వ్యాధులకు గురవుతున్నారు. తద్వారా స్కిన్, ఊపిరితిత్తుల క్యాన్సర్, బ్రాంకైటిస్, గుండె, లివర్ దెబ్బతింటున్నాయని వెల్లడవుతోంది. ఈ వ్యర్థాల వల్ల మన దేశంలోని కార్మికులు తీవ్రమైన శ్వాసకోస వ్యాధులకు గురవుతున్నారు.


## బహిరంగ విసర్జన రహిత రాష్ట్రంగా కేరళ

**రాజధాని ప్రతినిధి,( తిరువనంతపురం) :** బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా కేరళ అవతరించనున్నది. రాష్ట్రంలో బహిరంగ మలవిసర్జన లేకుండా చేయడానికి కేరళ ప్రభుత్వం సుచిత్వ మిషన్‌ను చేపట్టింది. ఈ ఏడాది నవంబరు 1 నాటికి తన లక్ష్యం సాధించడానికి సుచిత్వ మిషన్ పనిచేస్తున్నది. ఈ మిషన్ ప్రగతిపై సమీక్షించారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మేలో ప్రధాని నరేంద్రమోడీతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మిషన్ సుచిత్వాపై సమీక్ష వివరాలను సీఎం విజయన్ తెలుసుకున్నారు. నవంబరు 1 నాటికి కేరళ బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా రూపుదిద్దుకోవాలన్న తమ ఆకాంక్ష, రాష్ట్రాలకు కేరళ ఎప్పుడూ ఆదర్శంగానే ఉంటుందని చెప్పారు. సమావేశంలో టీకే జోస్ , రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పాల్గొన్నారు.

## మార్కెట్లో శాంసంగ్ న్యూవాషింగ్ మిషన్లు

**రాజధాని ప్రతినిధి (హైదరాబాద్) :** దేశంలోనే మొట్ట మొదటి యాడ్ వాష్ టెక్నాలజీని శాంసంగ్ సంస్థ ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగా ఫ్రంట్‌లోడ్ యాడ్ వాష్ 5 నూతన వాషింగ్ మెషిన్లను మార్కెట్లోకి విడుదల చేసింది. ఇవి ఫ్రంట్‌లోడ్ శ్రేణిగానూ,యాక్టివ్ వాష్, కెసిరీస్ పేరుతో వినియోగదారులకు అందుబాటులోకి వచ్చారు. యాక్టివ్ వాష్+టెక్నాలజీ వీటి విశిష్టతలు నూతన వాషింగ్ మిషన్లు ఇప్పటికే 33 దేశాల్లో జనాదరణను పొందాయని సంస్థ వైస్ ప్రసిడెంట్ (వినియోగ, ఎలక్ట్రానిక్ వస్తువుల) రాజీవ్ భుటానీ తెలిపారు. ఇవి యాడ్ డోర్‌తో లభిస్తున్నాయి. ఈ మిషన్లలో సూపర్ స్పీడ్ సైకిల్ ఉంటుంది. విద్యుత్‌ను పొదుపు చేస్తాయి. బిల్డ్‌ఇన్ సింక్‌ను వాషింగ్ మిషన్‌లోపలే అమర్చారు. దాంతో వినియోగదారులకు ఒకే ప్రదేశంలో ప్రీట్రీట్ చేయడం, లాండ్రీ ఉతకడం లాంటివి చేసుకోవచ్చు. ఫ్రంట్‌లోడ్ శ్రేణి 8 కేజీల సామర్థ్య గల వాషింగ్ మిషన్ల ధర రూ.37,250 నుండి రూ.43,850,9 కేజీల ధర రూ.59, 990 , యాక్టివ్ వాష్ +కె సిరీస్ టాప్‌లోడ్ శ్రేణి ధర రూ.18,590 నుండి 28,290 మధ్య ఉంది. శాంసంగ్ సంస్థటివి, స్మార్ట్‌ఫోన్లు, వేరబుల్ డివైజెస్, టాబ్లెట్లు, కెమెరాలు, డిజిటల్ అప్లయన్సెస్, ప్రింటర్లు, మెడికల్ ఎక్యూప్‌మెంట్, నెట్‌వర్క్ సిస్టమ్స్,సెమీ కండక్టర్స్, ఎల్ఇడి టివిలను తయారు చేస్తోంది.

# అప్పు చేసైనా అభివృద్ధి చేస్తా...?




ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**రాజధాని ప్రతినిధి (విజయవాడ) :** విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ వారి పిల్లలను చదివించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను కోరారు. పిల్లలను స్కూళ్లకు పంపితే ,వారిని ఎంతవరకైనా చదివిస్తానని ఆయన వాగ్ధానం చేశారు. అపారమైన తెలివితేటలు, సామర్థ్యం ఉన్న మీకు ఒక అన్నగా, తమ్ముడుగా ఉంటానని ముఖ్యమంత్రి మహిళలు నిలదొక్కుకునేందుకు అవసరమైతే 10 శాతం వడ్డీతో నిధుల తేవడానికి సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎ-1 కన్వెషన్ సెంటర్ ప్రాంగణంతో జరిగిన నవనిర్మాణ దీక్ష 3వ రోజు కార్యక్రమంలో పాల్గొని ఉద్వేగభరిత ఉపన్యాసం చేశారు. సాధికారిత దిశగా మహిళలు ధైర్యంగా వారి అభిప్రాయాలని వెల్లడించడం, సమస్యపై చర్చించడం ఎంతో ఉత్తేజాన్ని ఇస్తోందని వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. డ్వాక్రా సంఘాలను ఎర్పాటు చేసినప్పుడు కొందరు వారి వలన ఉపయోగం ఎమిటి అనే ప్రశ్న వేశారని, ఈ రోజు రాష్ట్రంలో ఒక ఉత్తేజబరితమైన శక్తిగా మహిళలు ఉన్నారన్నారు. వారికి ఆర్థికంగా చేయూత నివ్వడానికి డ్వాక్రా రుణ మాఫీ అందించానన్నారు. ప్రతి మహిళకు రూ. 3000 సహాయాన్ని అందించడంతో పాటు రాబోయే సంవత్సరాల్లో వారి రుణాల మొత్తాన్ని మాఫీ చేసేందుకు బ్యాంకుల ద్వారా మరిన్ని నిధులు విడుదల చేసి స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపడతానన్నారు. తలసరి ఆదాయం పెంచుకోవడం ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచాలని ఆయా ప్రాంతాలలో లభ్యమయ్యే వనరుల ద్వారా ఆ గ్రామ ప్రజల తలసరి ఆదాయం నిర్ధారణ అవుతుందని చంద్రబాబు తెలిపారు. జిల్లాల మధ్య, గ్రామల మధ్య వారి తలసరి ఆదాయంపై పోటీతో కూడిన తత్వం ఉండాలని అందుకు మంచి వాతావరణంలో ఒకరికి ఒకరు పోటి పడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఆశాస్త్రీయ విదానంలో రాష్ట్రం విభజనకు గురైనా,ఆర్థిక భారం ఉన్నా సంక్షేమానికి తాను కట్టుబడి పనిచేస్తున్నానని, ఇందుకోసం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో జోడించి ఫించన్లను, నిత్యావసర సరుకులను అందిస్తున్నామన్నారు. మనం కష్టంలో ఉండి దీక్షలు చేస్తుంటే వేరొకరు సంబరాలు జరుపుకుంటున్నారని,2014 నాటి సంఘటనలను మర్చిపోకుండా ఉండేందుకే నవనిర్మాణదీక్ష కార్యక్రమాన్ని చేపట్టి మీ సహాయ సహకారాలతో ముందుకు వెళుతున్నానన్నారు. ఈ సమావేశంలో మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీలు కొనకళ్ళనారాయణ, కేశినేని శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, శాసనసభ్యులు పాల్గొని ప్రసంగించారు.

### అశోక్ గజపతి రాజు

# మిస్టర్ పర్‌ఫెక్ట్



**విజయనగరం :** అశోక్‌గజపతిరాజు పేరుకు తగ్గట్టే రాజనిపించుకున్నాడు. తన తాతతండ్రుల నుంచి సంక్రమించిన లక్షల కోట్ల ఆస్తులు అన్యాక్రాంతమైనా పెద్దగా స్పందించిన దాఖలాల్లేవ్. తన పార్టీ అధినేతపై వందల ఆరోపణలు వచ్చినా, ఆయన పక్కనే ఉండే రాజుగారి వైపు ఏ కొమ్ములు తిరిగిన రాజకీయ పార్టీ ఇప్పటివరకూ కన్నెత్తి చూసిన దాఖల్లేవ్. పైసా అవినీతి గురించి ఆరోపించిన సందర్భాలు కూడా లేవు.దేశంలోనే తొలి విమానం కొనుగోలు చేసిన మహారాజా అలక్‌నారాయణ గజపతి మనుమడు అయిన అశోక్‌గజపతిరాజు విమానయాన శాఖా మంత్రి కావడం యాధృచ్ఛికమే అయినా, తన పనితీరుతో మోడీని కూడా ఆకట్టుకున్నారు. అయితే ఈ సారి అశోక్‌పై ఆరోపణలు వచ్చాయి. మంత్రి ఓఎస్డీ అప్పారావు వల్ల మంత్రి తొలిసారి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అశోక్‌గజపతి స్థానంలో వేరొకరు వుంటే..భండారీ తనకు తెలియదంటారు. అప్పారావు చేసిన అవినీతి, లావాదేవీలతో తనకేం సంబంధం అంటూ తప్పించుకుంటారు. కానీ విజయనగరం రాజావారు అలా కాదు. బెంగళూరు ఎయిర్ షోలో భాగంగా గతంలో తాను సంజయ్ భండారీని కలిసిన మాట వాస్తవమేనని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి హెూదాలో అశోక్‌గజపతిరాజు వివరణ ఇచ్చారు. ఓఎస్డి అప్పారావుచౌదరి పై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపిస్తానని పేర్కొన్నారు. అప్పారావు చౌదరి తన వ్యక్తిగత సిబ్బందిలో ఒకడని, వారి చర్యలకు తానే బాధ్యత వహిస్తానని ప్రకటించారు. ఈ కాలంలో వేలకోట్ల ఆరోపణలున్న సుజనా చౌదరి తనకు మారిషస్ బ్యాంకు ఎక్కడుందో తెలియదన్నారు. మరో మంత్రి సుష్మా స్వరాజ్ లలిత్‌మోడీకి తానేమీ సాయం చేయలేదని, ఆయన భార్యకు చేశానని చెప్పుకొచ్చారు. మరో మంత్రి దావూద్ ఇబ్రహీంతో మాట్లాడినట్టు రుజువులుంటే, దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసురుతాడు. తొలిసారిగా ఒక కేంద్రమంత్రి నిజం చెప్పాడు., నిజాయితీగా వ్యవహరించాడు. దొంగ మాటల్లేవ్. తప్పించుకునే ధోరణి అసలే లేదు. దటీజ్ అశోక్‌గజపతిరాజు.

## డీజిల్ వాహనాలపై తగ్గుతున్న మోజు

**న్యూఢిల్లీ :** డిజిల్ వేరియంట్ కార్లు కాలుష్యానికి సంబంధించి న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటుండటంతో వినియోగదారులు పెట్రోల్ వేరియంట్లపై మొగ్గు చూపుతున్నారు.దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు కూడా దీంతో తమ ఉత్పత్తి వ్యూహాన్ని మార్చుకుంటున్నాయి. పెట్రోల్ వేరియంట్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకోవడానికి ఇప్పటికే హ్యుందాయి, హూండా వంటి సంస్థలు తమ వ్యూహాలపై దృష్టిపెట్టాయి. ఎస్‌యూవీ సెగ్మెంట్లో కూడా ఇప్పటి వరకు డీజిల్ వేరియంట్ల విక్రయాలు బాగున్నాయి. కానీ ఇప్పుడు ఈ సెగ్మెంట్లో డీజిల్ వేరియంట్ల అమ్మకాల్లో తగ్గుదల కనిపిస్తోంది. విలాసవంతమైన కార్ల సెగ్మెంట్ కూడా దీనికి మినహాయింపేమీ కాదు. మెర్సిడెస్ బెంజ్‌య కంపెనీ భారతీయ కార్ల మార్కెట్ పెట్రోల్ కా వైపు మొగ్గు చూపుతుంతుందని ముందే గ్రహించినా ఇప్పటి వరకు దానికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోలేదు.

**ఇంధన ధరల్లో తేడా తగ్గింది**

గతంలో ఇంధన ధరలు తక్కువగా ఉండటం డీజిల్ కార్లకు భాగా కలిసి వచ్చింది. కానీ ప్రస్తుతం పరిస్థితి మెల్లగా మారుతోంది. గతంలో పెట్రోల్ డీజిల్ మధ్య తేడా రూ.14 వరకు ఉండగా అది ఇప్పుడు రూ.11.67కు చేరుకుంది. దేశ రాజధానిలో కాలుష్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చిన్న డీజిల్ వాహనాలపై 2.5 శాతం, ఎస్‌యూవీలు, పెద్ద వాహనాలపై ధరలో నాలుగు శాతం సెస్సు విధించింది. ఇదే చిన్న పెట్రోల్ వాహనాలపై కేవలం ఒక శాతం మాత్రమే సెస్సు విధించింది. దీనికితోడు రూ.10లక్షలకు పైబడిన వాహనాలపై స్టోర్స్ వద్దే ఒక శాతం పన్ను విధిస్తున్నారు.


## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎన్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహ బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

స్వస్తిశ్రీచాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం


# నాడీ జ్యోతిష్యం

12 రాశుల ఫలితాలు
జూన్ 12 - 18

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 9032450197




**మేషరాశి:** దైర్యసాహసాలు కోల్పోవుట ఆందోళన అతురతతో తరపాటు ప్రతి ఒక్కరు శత్రువులాగ కన్పించుట స్త్రీల విషయంలో ఆందోళన ప్రతివిషయంలో ఆటంకాలు అడ్డంకులు జీవనచక్రం స్తభించిందా అన్న భయం భవిష్యత్ అగమ్య గోచరం కొన్ని సందర్భములలో అందరు వృత్తిరేకతలు పౌరుషం పరాక్రమం ప్రకటించుట కోరికలకు బానిసంగా ఉంటారు.



**వృషభరాశి:** వాక్‌చాతుర్యం శారీరక మానసికబలం మంత్రికట్టు ఆకర్షణా వాక్ చాతుర్యం స్త్రీలకు ప్రత్యేకం మహారాణి యోగం ప్రవర్తనం తేడా వస్తే మాటలతోనే సమాధానం పరుచుట ఆస్తి విషయాలలో ఆలోచనలు చేయుట అంతర్గిత: టెంక్షన్స్ సంతాన యోగా అదృష్టం దైవభక్తి కుటుంబంలో అందరు అదృష్టవంతులే అంతా శుభం.



**మిథునరాశి:** మహారాణి 1 రాజు యోగం శత్రు, ఋణ రోగ భయం లేకుండుట నిల్వధనం దైవభక్తి క్రియలు ప్రతి విషయం అలోచించి ఇది మంచిది శుభకార్యము అని నిర్ధారణ అయిన తర్వాత ప్రతి ఒక్క రూపాయి ఖర్చు చేయుదురు. అన్ని విధానాలుగా శుభం తండ్రి / ఆర్థిక విషయాలలో ఆరోగ్యం జాగ్రత్తలు పాటించుట మంచిది మొత్తం మీద శుభం.



**కర్కాటక రాశి:** సర్వసుఖ సౌఖ్యాలు స్త్రీల వల్ల లభ్యం అనుకూలతలు వివాహాది శుభ కార్యానుకూలతలు ప్రతి విషయం ధర్మం న్యాయం మంచి శుభకార్యములు అనుకుంటేనే కుటుంబంలో అందరు ధనమును ఖర్చులు పెట్టుట గృహ అలంకరణ భక్తి పార్వశ లక్షణాలతో ఆత్మఅనంద అనుభూతులతో ప్రశాంతంతో జీవించుట సర్వశుభలక్షణాలు.



**సింహరాశి:** బందుమిత్ర సపరివారం అందరి వల్ల ప్రతి నిత్యం సదా ఎల్లవేళలా లాభము ఉండును. వ్యాపార వృత్తి ద్వారా స్త్రీల వల్ల లాభము అన్ని సుఖములు ఉన్న సంసారసౌఖ్యము తక్కువ రాత్రులందు కుటుంబ చికాకులు అధిక మానసిక ఒత్తిడులు. శారీరక మానసిక బలహీనతలు ప్రతి పని యందు అటంకులు నరాల బలహానతలు ఉండవచ్చు.



**కన్యరాశి :** బహిర్గత: అంతర్గిత: సర్వ కార్యములందు బందుమిత్ర సపరివారంతో జీవనపోరాటం ఆటంకాలు నరాల బలహీనతలు వ్యాపార వృత్తి యందు అధికారులు వల్ల చికాకులు అనాలోచితం కేవలం ఆత్మస్థైర్యంతో మొండిగా అనేక జీవితానుభవాలుతో ముందుకు సాగుట అంతర్గిత: తనవారే తనకు శత్రువులు.



**తులారాశి:** అనేక రకములలో టెంక్షన్స్‌లతో ఉన్న భార్య, భర్త, స్త్రీ, పురుషులు ఈ రాశివారు అందరు రాజు/రాణులే ఎవక్కరు తగ్గరు. సర్వం కోల్పోవుతున్నాం అనిపించిన ఈ జీవితం దేవునిదేభారం అనుకుంటారు. మొత్తం మీద సదా ఎల్లవేళలా లాభము పొందుతారు.సంతాన విషయంలో ఆందోళనలు ఉంటాయి.




**వృశ్చికరాశి:** శారీరక మానసిక బలం,బలహీనం ఆస్తి అన్నదమ్ములు బందుమిత్ర జ్యేష్ట సోదర(రీ) మణులు కుటుంబ సభ్యులు అందరి వల్ల అవమాన భాగంలు అందరు ఈ వ్యవస్థను శత్రువులుగా భావించుట. ఈ సృష్టే ప్రళయం వచ్చి కూలిపోతే ఎంత బాద ఉంటుందో అంతబాద ఆవేదన కన్పించును.



**ధనస్సు రాశి:** కేవలం శారీరకబలంతో జీవించుట ప్రతి విషయం చేయు కర్మ, కర్త,క్రియలు యందు ఆచి తూచి ఆలోచించి చేయుట సదా ఎల్లవేళల లాభాలు కనిపిస్తూనే కాన్సరు వ్యాధిలాగా మొత్తం డోల్ల అయిపోయింది కన్పించుట దానిని సమర్థించుకోని గొప్ప స్థితికోసం బహిర్గత:గా జీవనపోరాటం చేయుట అసలు ఈ ప్రపంచంలోనే గొప్ప గొప్పవారి పరిస్థితులు ఆస్తి పాస్తులు అనేక సమస్యలు కన్పించుట కొన్నిసందర్భములలో ప్రపంచ 0% బ్యాలెన్స్ కు వచ్చిందా అని ప్రతి మనిషికి భవిష్యత్ మీద ఆందోళన. ఆతురత కన్పించుట పెదవాళ్ళ కంటే ధనవంతులు శాసన కర్తలకు మైండ్ బ్లాంక్ అయిపోవుట లాంటి సంఘటనలు ప్రపంచంలో కన్పించుట.



**మకరరాశి:** శారీరక మానసికంగా చేసిన జీవనపోరాటం సంపాదించింది అంతా శత్రువులపాలే బాకీ రుణ బందుమిత్రులు అందరి కోసం అంతర్గిత: బహిర్గత: కన్పించుట అవమాన భంగములు ఎత్తైన ప్రదేశాల నుండి పడిపోవుట నోటి మాటతో చలామణి అగుట ఏమి చేసిన దేవుడు కరుణించలేదా అన్న భావనలు కన్పిస్తాయి.



**కుంభరాశి :** అనేక మానసిక టెంక్షన్స్ సర్వ సుఖములు అనుభవించుట చిత్ర, విచిత్ర సంఘటనలు మిశ్రమ యోగం, ప్రతికార్యం విషయాలలో ఉద్యోగం,వృత్తి యందు నిదానంగా అభివృద్ధి జరుగుట కొన్ని సందర్భములలో శత్రు స్థానం అన్నట్లు భావం. దైవభక్తి క్రియల వల్ల శుభ సంఘటనలు ఉంటాయి. భార్య, భర్త, స్త్రీ, పురుషులు రాణి/రాజు ప్రవర్తనం అంతర్గిత: సంతృప్తి ఉండును.



**మీన రాశి:** భూ. గృహాది వివాహాది శుభకార్యములు వల్ల లాభములు , వృత్తి ఉద్యోగంఅందు అభివృద్ధి తల్లి తండ్రులకు ఎంత కష్టపడిన గుర్తింపు లేని జీవితం లేదా వడ్డీలు కట్టుకొనుట ప్రతి విషయం ఆందోళన, ఆ దైర్యం వచ్చును. నిదానం, గుట్టు, రహస్యంగా జీవిత గమనం సాగుట కావలసినంత వరకు డబ్బులు చేకూరతాయి.

# ఎంత నీరు తాగాలి?


ఆరోగ్యం



డా॥ మంతెన సత్యనారాయణ రాజు

నీరు తాగే విషయంలోఎవరికి తోచినన్ని ఎవరికి కుదిరినన్ని వారు తాగుచున్నారే తప్ప ధర్మాలను, నీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని నీటిని తాగడం లేదు. ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం ఎన్ని తాగితే బాగుంటుందో ఆలోచిద్దాము. వైద్యులు చెప్పేది అయితే, ఎంత నీరు రోజుకి ఖర్చు అవుతున్నదో అంత తాగితే సరిపోతుందని. ఊపిరితిత్తులద్వారా, చమట ద్వారా, మలమూత్రల ద్వారా రోజుకి 2.1/2 లీటర్ల నీరు ఖర్చు అవుతుంది. అందుచేత 2 నుండి 2.1/2 లీటర్ల నీరు ప్రతిరోజు తాగితే సరిపోతుందని చెబుతారు. ఈ లెక్కల ప్రకారంగా అది కరక్టే. మనిషికూడా లెక్క ప్రకారంగా, నియమంగా రోజు మొత్తంలో వండినవి తినకుండా, పండ్ల గింజలు, పచ్చి కూరలను (ఏమి కలుపుకోకుండా) తిని జీవిస్తే పైన చెప్పిన కొలత సరిపోతుంది కానీ మనం అలా కాకుండా ప్రకృతి విర్ధుంగా ఆహారాన్ని వార్చి, వేయించి, మాడ్చి వాటికి రకరకాల రుచులను కలుపుకుని తింటున్నాము. ఇలా మనం తింటున్న రుచులనే కాలుష్యాలను పూర్తిగా బయటకు గెంటడానికి, శరీరం కడుక్కోవడానికి 2-2.1/2 లీ॥ నీరు సరిపోతుందా అలోచించండి. తప్పుచేస్తున్నాము కాబట్టి తప్పును సవరించడానికి ఎక్కువ నీటి ఖర్చు ఉంటుంది. వంట పాత్రలు మాడితే, బాగా అంటుకుపోతే వాటిని వదిలించడానికి ఎక్కువ సబ్బు, ఎక్కువ నీరు మాములు కంటే పెరగడం లేదా! అలానే మన శరీరానికి కూడా నీటి అవసరం పెరుగుతుంది. నాకు తెలిసి ఈ రోజులలో మనిషికి నీరు అసలు చాలదు. శరీరానికి మనం తాగిన నీరు చాలకపోతే వచ్చే లక్షణాలు ఎలా ఎంటాయో ఇప్పుడు తెల్సుకుందాము. దానిని బట్టి నీరు తాగే కొలతను నిర్ణయించవచ్చు. శరీరంలో ఎప్పుడన్నా మీకు ఉడుగ్గా అనిపించినా లేదా వేడి చేసినట్లుగా అనిపించినా, నోరు, పెదాలు ఎండినట్లుగా ఉన్నా, మూత్రం చిక్కగా ఉన్నా, ఆ మూత్రం పచ్చగా మీ కంటికి కనిపించినా మూత్రం పోసాక అంగం దగ్గర కొంచెం మంటగా అనిపించినా, మూత్రం పోసాక బాత్ రూమ్ వాసన వచ్చినా, ఎండలోకి వెళ్ళనప్పుడు చర్మం చుర్రుమన్నా. ఎండలో మాడు నొప్పిగానీ, పోటుగానీ వచ్చినా ఆ సమయంలో శరీరంలో నీరు అవసరాలకు సరిపడినంత లేదని శరీరం మీకు తెలియజేస్తున్నది. ఈ లక్షణాలన్నీ పోయేవరకూ మీరు నీరుతాగి చూడండి. ఎంత నీరు తాగితే సరిపోతుంది. మాలెక్క ప్రకారం అయితే రోజుకి 4 నుండి 5 లీటర్లు తాగితేగానీ ఈ లక్షణాలు పోవడం లేదు. ప్రకృతి ధర్మం, శరీర ప్రకారం ఆలోచిస్తే, ఆహారము, నీరు 1:3 అనే నిష్పత్తి ప్రకారం ఉండాలని తెలియజేస్తున్నది. ఆహారం కంటే నీరు ఎక్కువగా కావాలని శరీరం కోరుతున్నది. మనం ప్రతి రోజూ సుమారు 2 కేజీల ఆహారంపైనే తప్పని సరిగా తింటూ ఉంటాము. అలా చూసినా 5 లీటర్ల నీరు ప్రతిరోజూ తాగాలి. మనలో ఉన్న 70 శాతం నీరు గానీ పరిశుభ్రంగా ఉండాలంటే రోజుకి 7,8 గ్లాసుల గ్లాసుల నీరుగానీ లేదా 2 లీటర్ల నీరు గానీ ఒక మూలకు రావు. చరక సంహిత అనే ఆయుర్వేద గ్రంథంలో కూడా సూర్యోదయానికి ముందే 2.1/2 లీటర్లు ('8 దోసిళ్ళు అని ఉంది) తాగమని సుమారు 3000 సం॥ల క్రితమే చెప్పబడింది. రేపటి నుండి 5 లీటర్లు తాగి చూడండి. మీ శరీరం ఎలాంటి మంచి మార్పులను అందిస్తుందో మీకే తెలుస్తుంది. చిన్న పిల్లలకు (1-15 సం॥లోపు) 1 లీ నుండి 4 లీటర్ల వరకు వారి వయస్సును బట్టి తాగించండి. 16 సం॥ నుండి 60 సం॥ మధ్య వయస్సు వారు రోజు 5 లీటర్లు తాగితే సరిపోతుంది. 60 సం॥లు పైబడిన వారు రోజుకి 4 లీటర్ల వరకూ తాగవచ్చు. మజ్జిగ, కొబ్బరినీళ్ళు, కూల్‌డ్రింక్స్ మొదలగు వాటిలో ఉన్న నీటిని లెక్కవేయకండి. ఈ 5 లోటర్ల నీటిని ఎప్పుడు పడితే అప్పుడు తాగినా లేదా మొత్తం ఒకేసారి తాగితే తొందరగా మన శరీరానికి నీరనేది పగటి పూట, పరగడుపున రెండు వేరు వేరు ప్రయోజనాల కొరకు అవసరం. ఈ రెండు అవసరాలకు 5 లీటర్ల నీటిని విడగొట్టి తాగాలి. పరగడుపున 2.1/2 లీటర్లు, పగటిపూట 2.1/2 లీటర్లు తాగితే మంచిది. ఎండలో బాగా కష్టపడి పని చేసుకునేవారు, బాగా మలబద్ధకం ఉన్నవారు రోజుకి 6 లీటర్ల వరకు కూడా తాగవచ్చు. 6 లీటర్లు మించి తాగవద్దు. ముందుగా పరగడుపున నీటి గురించి తెల్సుకుందాము.

# యోధుడి అస్తమయం



మహ్మద్ అలీ..ఆపేరు వినగానే ప్రత్యర్థులను చిత్తు చేస్తున్న ఓ బాక్సింగ్ యోధుడు గుర్తుకొస్తాడు. కానీ...ఆయనో మానవతావాది. 1967లో వియత్నాంతో యుద్ధ సమయంలో ఆర్మీలో పనిచేయడానికి అలీని అమెరికా ఎంపిక చేసుకుంది.కానీ ఆయన ఈ ఆఫర్‌ను తిరస్కరించారు. శక్తివంతమైన అమెరికా కోసం పేద ప్రజలపై పోరాడనని తేల్చి చెప్పారు. వియత్నాంపై అమెరికా యుద్ధానికి నిరసనగా క్రైస్తవం నుంచి ఇస్లాంలోకి మారారు. అప్పుడే తన పేరును మహ్మద్ అలీగా మార్చుకున్నారు. మూడు దశాబ్దాల పాటు బాక్సింగ్ రింగ్‌ను శాసించిన ఓ వీరుడు. తన కెరీర్‌లో 56 మంది ప్రత్యర్థులను మట్టి కరిపించిన ఈ ధీరుడు 74 ఏళ్ల వయసులో మృత్యువు ముందు తలవంచాడు. 1981తో బాక్సింగ్ రింగ్ నుంచి నిష్క్రమించిన ఆయన.. ఈ రోజు ప్రపంచ యవనికపై నుంచి నిష్క్రమించారు. లెజెండరీ బాక్సింగ్ దిగ్గజం మహమ్మద్ అలీ తిరిగిరాని లోకాలకు వెళ్లడం క్రీడా ప్రపంచాన్ని నివ్వెరపరిచింది.

74 ఏళ్ల వయస్సులో తుదిశ్వాస వదిలిన ఆ అలుపులేని యోధుడికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు కన్నీటి నివాళులర్పిస్తున్నారు. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదురొడ్డి ప్రపంచంలోనే అత్యుత్తమ బాక్సర్‌గా పేరు తెచ్చుకున్న మహమ్మద్ అలీ తన వ్యక్తిత్వంలో అభిమానుల మనస్సులనూ దోచుకున్నాడు. ఆయన అంటే పెద్దవారే కాదు పిల్లలు పడిచచ్చేవారు.

ఫినిక్స్(యూఎస్ఏ) : బాక్సింగ్ దిగ్గజం మహ్మద్ అలీ (74) కన్ను మూశారు. తీవ్ర అస్వస్థతతో ఫినిక్స్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. పార్కిన్సన్ వ్యాధితో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. అలీ కొన్నేళ్లుగా చికిత్స చేయించుకుంటున్నారు. ఆయనకు 1980 లోనే ఈ వ్యాధి సోకింది. మూడు దశాబ్దాలుగా పార్కిన్సన్ వ్యాధితో పోరాడుతున్న అలీ కన్నుమూసినట్లు ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు. 'ది గ్రేటెస్ట్'గా పేరు తెచ్చుకున్న మహ్మద్ అలీ అసలు పేరు కాసియస్ మెర్సిల్లస్ క్లే జూనియర్. 1942 జనవరి 17న కెంటకీలోని లూయిస్ విల్లేలో ఓ క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. 12వ ఏట బాక్సింగ్‌లో శిక్షణ ప్రారంభించిన అలీ 22 ఏళ్లకే ప్రపంచ హెవీ ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించారు. 1964లో దిగ్గజ బాక్సర్ సోనీలిస్టన్‌పై గెలుపుతో ప్రపంచ ఛాంపియన్‌గా మహ్మద్ అలీ నిలిచారు. తర్వాత ఆయన ఇస్లాం మతం స్వీకరించి మహ్మద్ అలీగా పేరు మార్చుకున్నారు. 1967లోనూ హెవీవెయిట్ టైటిల్ సొంతం చేసుకున్నారు. 1964, 1974,1978ల్లో ప్రపంచ హెవీవెయిట్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచారు. గొప్ప ఛాంపియన్‌గా పేరొందినప్పటికీ ఆయన కెరీర్ వివాదాస్పదంగా కొనసాగింది. 1967లో అమెరికా-వియత్నాం యుద్ధ సమయంలో అలీని అమెరికా ఆర్మీలో పనిచేయడానికి ఎంపిక చేసుకున్నారు. కానీ అలీ ఆర్మీ ఆఫర్‌ను తిరస్కరించారు. శక్తివంతమైన అమెరికా కోసం పేద ప్రజలపై పోరాడనని తేల్చిచెప్పారు. ఇక, వియత్నాంపై అమెరికా చేసిన యుద్ధానికి నిరసనగా క్రైస్తవం నుంచి ఇస్లాంలోకి మారారు. అప్పుడే తన పేరును మహ్మద్ అలీ అని మార్చుకున్నారు. మరికొన్ని వివాదాలతో ఆయనకు బాక్సింగ్ టైటిల్ వదులుకున్నారు. ఐదేళ్ల జైలుశిక్ష కూడా అనుభవించారు. న్యాయ పోరాటం తర్వాత తిరిగి బాక్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు అనుమతి లభించడంతో మళ్లీ తన బాక్సింగ్ కెరీర్ ప్రారంభించారు. 1974లో ఫ్రేజియర్‌పై గెలుపొంది ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకున్నారు. తన బాక్సింగ్ కెరీర్‌లో ఐదుసార్లు మాత్రమే ఓడిపోయారు. అలీకి నాలుగు పెళ్లిళు అయ్యాయి. ప్రసుత భార్య లోన్నీ. ఆయనకు తొమ్మిది మంది సంతానం. ఏడుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు. అలీ 1981 లో రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ సమయంలోనే పార్కిన్సన్ వ్యాధి లక్షణాలు బయటపడ్డాయి. 1984లో అధికారికంగా పార్కిన్సన్ వ్యాధిని గుర్తించారు. 2005లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ మహ్మద్ అలీని అత్యున్నత అమెరికా పౌరపురస్కారం ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌తో సత్కరించారు. తన జీవితగాథపై పలు పుస్తకాలు కూడా రవించారు. ది గ్రేటెస్ట్, మై ఓన్ స్టోరీ, ది సోల్ ఆఫ్ ఎ బట్టర్‌ఫ్లై పుస్తకాలను అలీ రచించారు.

# ఇస్లాం అంటే శాంతి

- స్వార్థరాజకీయాలతో మతానికి మచ్చ
- ముస్లిం దేశాలు ఉగ్రవాదంపై గళం విప్పాలి
- శరణార్థులను వ్యతిరేకించొద్దు
- భారత్‌లో నాణ్యమైన విద్యకోసం డిమాండ్
- నోబెల్ అవార్డు గ్రహీత సత్యార్థి

ఇస్లాం అంటే శాంతి అని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, బాలల హక్కుల ఉద్యమకర్త కైలాష్ సత్యార్థి అన్నారు. ఇస్లాం ప్రతిష్టకు మచ్చ తెస్తున్న కొందరి చర్యలను సార్వత్రీకరించి శరణార్థులను, ప్రత్యేకించి మహిళలు , పిల్లలను అడ్డుకోవద్దని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. 'పవిత్ర ఖురాన్‌లో శాంతి, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వంను పేర్కొనే వందలాది వచనాలు ఉన్నాయి' అని సత్యార్థి అన్నారు. ఇక్కడ జరిగిన 2016 నోబెల్ పీస్ ప్రైజ్ ఫోరం కార్యక్రమంలో ఆయ మాట్లాడారు.

**మత ఛాందసవాదం వద్దు**

సైప్రస్‌కు చెందిన ఓ బాలుడు ముస్లింలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం గురించి సత్యార్థిని ప్రశ్నించారు. కొందరు నాయకులు తమకు (ముస్లింలకు) వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారు. సిరియా, ఇరాక్ నుంచి వస్తున్న మిలియన్ల కొద్ది శరణార్థుల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్టు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై సత్యార్థి స్పందిస్తూ..ఓ పిడికెడు మంది స్వార్థరాజకీయాల కోసం ఇస్లాంను ప్రతిష్టను దెబ్బ తీస్తున్నారని అన్నారు. కొన్నిసార్లు భావోద్వేగ పరమైన కారణాలతో కొన్ని చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా శాంతికి, మానవత్వానికి రాయబారులుగా ఉన్న ముస్లింలు, ముస్లింలు దేశాలు వాస్తవాలు మాట్లాడే తెగువ ప్రదర్శించాలని సత్యార్థి కోరారు. కొందరు మత ఛాందస వాదం ప్రదర్శించి యువకుల మెదళ్లను కలుషితం చేసి ఉగ్రవాదం వైపు తిప్పుతున్నారని ఆయన అన్నారు. ఐఎస్ఐస్, మరికొన్ని ఉగ్రవాద సంస్థలు ఇస్లాం ముసుగు వేసుకునే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయాన్నారు. ఇస్లాంను వక్రీకరించి కొందరు పాల్పడుతున్న ఈ చర్యలను, ధోరణిని తాము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

**బాలలే బాధితులు**

ఇంతకుముందెన్నడూ లేనివిధంగా ప్రపంచాన్ని సంక్షాభంలోకి నెడెతున్న శరణార్థుల సమస్యలో పిల్లలు అతిపెద్ద బాధితులుగా ఉంటున్నారని సత్యార్థి తెలిపారు. ఓ బాలుడు తాను శరణార్థి కావాలని కోరుకోడని, యుద్ధానికి, ఉగ్రవాదానికి వారు బాధ్యులు కారనిఅన్నారు. కాని వారు బలవంతంగా బాధితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకముందు ఇది జరగనివ్వకూడదని అన్నారు. ఇస్లాం ప్రతిష్టకు మచ్చ తెస్తున్న కొద్ది మంది చర్యల కారణంగా శరణార్థులను వ్యతిరేకించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.'ప్రతి ఇంటి హృదయం శరణార్థులైన పిల్లల కోసం తెరిచి ఉంచాలి. మతం , విశ్వాసం, దేశంతో సంబంధం లేకుండా పిల్లలందరు మన పిల్లలాంటివారే' అని సభికుల చప్పట్ల మధ్య సత్యార్థి ప్రకటించారు.

**సామాన్యుడే బలవంతుడు**

ఒక వేళ మీరు భారత ప్రధాని అయితే ఏం చేస్తారని ప్రేక్షకుల్లోని ఓ బలిక సత్యార్థిని ప్రశ్నించారు. తానెప్పుడు అలాంటి ఆలోచనే చేయలేదని, చేయబోనని చెప్పారు. 'సామాన్య ప్రజల శక్తి, ఓ సామాన్యుడి నైతిక శక్తి... ప్రపంచంలోని ఏ ప్రధానమంత్రి, ఏ రాజకీయ నాయకుడి కన్నా మిలియన్ల రెట్లు ఎక్కువే' అని సత్యార్థి చెప్పారు. భారత్ , పాకిస్తాన్ ,నైజీరియాలోని పిల్లలు తమకు నాణ్యత కూడిన విద్య కావాలని డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. చిన్నవయసులో వివాహాలను, బాల శ్రామికులుగా ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రతిచోటా మలాలాలు పెరుగుతున్నారని, హింసకు బదులు శాంతిని, అతివాదానికి బదులు సహానాన్ని వారు కోరుకుంటున్నారని చెప్పారు.

# ఉద్యోగావకాశాలు

**ఇన్‌ట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ :** మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ పరిధిలో గ్వాలియర్‌లో గల లక్ష్మీబాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **క్యాంపస్‌లు :** గ్వాలియర్, గైహతి
- **బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బీపీఈడీ) సీట్లు :** 300
- **అర్హత :** ఇంటర్ లేదా అందుకు సమానమైన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటర్నేషనల్/ నేషనల్/ ఇంటర్ యూనివర్సిటీ/ స్కూల్ నేషనల్ విభాగంలో ఆటల పోటీల్లో పాల్గొని ఉండాలి.

**మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్**

- **విభాగాలు :** స్పోర్ట్స్ బయోమెకానిక్స్, ఎక్సర్‌సైజ్ ఫిజియాలజీ, హైల్త్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైకాలజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ పెడగాజీ, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్.
- **సీట్లు :** 120
- **అర్హత :** బీసీఈడీ లేదా బీఎస్సీ (హైల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) ఉత్తీర్ణులై ఉండాలి.

**ఎంఏ ఇన్ యోగా**

- **సీట్లు :** 20 - అర్హత : బ్యాచిలర్ డిగ్రీ లేదా బీపీఈ/ బీపీఈడీ ఉత్తీర్ణత.

**పీజీ డిప్లమో**

- **విభాగాలు :** ఫిట్‌నెస్ మేనేజ్‌మెంట్, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్, స్పోర్ట్స్ జర్నలిజం, వాలీబాల్, క్రికెట్, ఎడ్యుకేషన్. డిప్లమో ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ (అథ్లెటిక్స్, వాలీబీల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్)
- **అర్హత :** బ్యాచిలర్ డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి. ఎంపిక విధానం, దరఖాస్తుకు చివరి తేదీ తదితర వివరాలను వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.
- **వెబ్‌సైట్ :** www.inige.gov.in

**ఎన్జీ రంగా అగ్రికల్చరల్ వర్సిటీలో..**

గుంటూరులోని ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **ఎంఎస్‌సి (అగ్రికల్చర్) :** బీఎస్సీ అగ్రికల్చర్/ సీఏబీఎం/ హార్టికల్చర్/ సెరికల్చర్/ ఫారెస్ట్రీ చేసిన అభ్యర్థులు అర్హులు.
- **ఏం.ఎస్‌సి (హోమ్ సైన్స్) :** అమ్మాయిలు మాత్రమే అర్హులు. బీఎస్సీ హోమ్ సైన్స్/ ఆనర్స్/ బీహెచ్ఎసీ (రూరల్) చదివిన వారు అర్హులు.
- **ఎం. ఎస్‌సీ (అగ్రికల్చర్) :** బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్/ హార్టికల్చర్/ బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్/ ఫుడ్ టెక్నాలజీ/ బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీ/ సంబంధిత కోర్సులు చేరినవారు అర్హులు.
- **ఎంటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) :** బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్/ ఫుడ్ టెక్నాలజీ చేసిన అభ్యర్థులు అర్హులు.
- **వయసు :** 40 సంవత్సరాలకు మించకూడదు.
- **పీహెచ్‌డీ :** అగ్రికల్చర్, హోమ్‌సైన్స్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ. సంబంధిత సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉన్నవారు అర్హులు.
- **దరఖాస్తు :** వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- **దరఖాస్తుకు చివరి తేదీ :** జూన్ 21
- **వెబ్‌సైట్ :** www. angrau.ac.in

**ఈపీఎఫ్ఓలో 257 పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం**

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ)లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్లు/ ఎకౌంట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది.

- **పోస్టుల సంఖ్య :** 257 (వీటిలో 21 పోస్టులను వికలాంగులకు కేటాయించారు)
- **పే స్కేల్ :** రూ. 9,300 నుంచి రూ. 34,800 (గ్రేడ్ పే రూ.4,600 అదనంగా చెల్లిస్తారు)
- **వయోపరిమితి :** 30 సంవత్సరాల లోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు సడలింపు ఉంటుంది.
- **అర్హత :** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. లా, ఎంబీఏ, పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమో ఇన్ మేనేజ్‌మెంట్/ కంపెనీ సెక్రటరీ, చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ ఉత్తీర్ణులకు ప్రాధాన్యం ఇస్తారు.
- **ఎంపిక :** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **ప్రొబేషన్ :** రెండు సంవత్సరాలు
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ :** జూన్ 23
- **దరఖాస్తు ప్రింట్‌ను సబ్‌మిట్ చేయడానికి చివరితేదీ :** జూన్ 24
- **వెబ్‌సైట్ :** www.upsc.gov. in, http://www.upsconline.nic.in
- **రాత పరీక్ష :** రెండు గంటల వ్యవధిలో నిర్వహించే ఆన్‌లైన్ పరీక్ష ప్రశ్నలన్నీ మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటాయి. తప్పు సమాధానాలకు నెగిటివ్ మార్కులు విధిస్తారు. జనరల్ ఇంగ్లిష్, భారత స్వాతంత్ర్య సంగ్రామం, సమకాలీన అంశాలు - అభివృద్ధి, ఇండియన్ పాలిటీ, ఇండియన్ ఎకానమీ, జనరల్ అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ లేబర్ లాస్, జనరల్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, జనరల్ మెంటల్ ఎబిలిటీ అండ్ క్వాంటిటెవ్ ఆప్టిట్యూడ్ తదితర అంశాలపై ప్రశ్నలు అడుగుతారు.
- **విధులు :** వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రికవరీ, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ క్యాష్, లీగల్ పెన్షన్, విచారణలు, నష్టపరిహారాల మదింపు, జనరల్ అడ్మినిస్ట్రేషన్ తదితర విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. జమ్మూ - కాశ్మీర్ తప్ప దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా పనిచేయాల్సి ఉంటుంది.

దివ్యఖుర్‌ఆన్ అవతరించిన నెల రమజాన్ నెల. ఇది ఎంతో శుభప్రదమైనది. ఈ నెలలో విశ్వాసుల ఆహారాదులలో సమృద్ధి కలుగును. విశ్వాసుల ఆరాధనలకు అనేకరెట్లు పుణ్యఫలము లభించును. ఈ నెలలో ఉపవాసాలు విధిగా నిర్ణయింపబడినవి. ఈ నెలలో ఫిత్రా దానము ఇవ్వాలని, తరావీహ్ నమాజ్ ఆచరించాలని ఆదేశింపబడినది. అల్లాహు తఆలా యొక్క సాన్నిధ్యాన్ని పొందడానికి, ఆయనను ప్రసన్నుని చేయడానికి ఉద్దేశింపబడిన 'ఇతికాఫ్', వెయ్యి రాత్రుల కంటే శ్రేష్ఠమైన రాత్రి, 'లైలతుల్ ఖద్ర్' ఈ నెలలోనే ఉన్నవి. కనుక ఈ నెలను అపారమైన వరాలను పొందే నెల అనవచ్చును.

## ఇస్లామ్‌యొక్క నాల్గవ మూలస్థంభం

# రోజహ్ (ఉపవాసము)

## (రమజాన్ సందర్భంగా)

**1. రమజాన్ యొక్క విశిష్టత మరియు శ్రేయ శుభాలు**

"మీపై ఒక శుభప్రదమైన నెల రానున్నది. దాని ఉపవాసాలను అల్లాహు తఆలా మీపై విధిగా చేశాడు. ఈ నెలలో స్వర్గద్వారాలు తెరచివేయబడతాయి. నరక ద్వారాలు మూసివేయబడతాయి. షైతానులు బంధించబడతారు. వేయి నెలల కంటే శ్రేష్ఠమైన రేయి ఒకటి ఈ నెలలోనే ఉంది. ఎవరైతే దీని శుభాలను కోల్పోయాడో అతను వాస్తవానికి ఎంతో దౌర్భాగ్యుడు" అని మన ప్రవక్త హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఉపదేశించారని హజ్రత్ అబూహురైరా గారు తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఇట్లు తెలిపిరి. "పవిత్రమైన రమజాన్ మాసము ప్రారంభమున స్వర్గ ద్వారములు తెరువబడును, నరక ద్వారములు మూసివేయబడును. షైతానులు సంకెళ్ళచే బంధింపబడును" **(బుఖారీ, ముస్లిమ్)**

పవిత్రమైన రమజాన్ మాసము ప్రారంభమైనచో, అల్లాహ్‌కు విధేయులై సర్వదా ఆజ్ఞాపాలనచేయు పుణ్యపురుషులు అల్లాహు తఆలాకు వినయ విధేయతలను ప్రదర్శిస్తూ ఆరాధనయందు నిమగ్నులగుదురు. ఈ నెలలో పగలు పవిత్రమైన ఖుర్‌ఆన్‌ను పఠించుటలోను, అల్లాహు తఆలా నామస్మరణలోను గడుపుదురు. రాత్రులలో ఎక్కువ భాగం తహజ్జుద్ నమాజ్ లోను, దుఆ(వేడుకోలు), ఇస్తిగ్‌ఫార్ (మన్నింపు) మొదలగు వాటిలో గడిపెదరు. ఈ పుణ్యకార్యాల ఫలితంగా మాములు రోజులలో తెలిసి తెలియక చేసే పొరబాట్లు, పాపాలు అర యుంటే, అవి చాలా వరకు తగ్గిపోతాయి లేదా అవి అసలు జరగవు.

పవిత్రమైన రమజాన్ మాసములో, ఎవరైనా అల్లాహు తఆలాను ప్రసన్నుని చేయుట కొరకు ఫర్జ్ ఆరాధనలకు అదనంగా సున్నత్, నఫిల్ ఆరాధనలు ఆచరించినచో, ఇతర రోజులలోని ఫర్జ్‌తో సమానంగా పుణ్యఫలము లభించును. ఫర్జ్ ఆచరించిన మామూలు రోజుల కన్నా 70 రెట్లు అధికముగా పుణ్యఫలము లభించును.

ఇది సహనము మాసము. ఇది శుభ ప్రదమైనది. అల్లాహు తఆల యొక్క అనుగ్రహాలతోను, కారుణ్యముతోను నిండియున్నది. ఈ మాసములో విశ్వాసుల రిజ్ఖ్ (ఉపాధి)లో అభివృద్ధి కలుగును. ఈ నెలలోని మొదటి పది రోజులు అల్లాహ్ యొక్క కారుణ్యముతోను, రెండవ పది రోజులు క్షమాపణ, మన్నింపుతోను, చివరి పదిరోజులు నరకాగ్ని నుండి విముక్తితోను కూడి యున్నవి.

అల్లాహు తఆలా మనకందరికి ఈ మాసపు ఔన్నత్యాన్ని గుర్తించే మాంగ్దర్భమును కలిగించుగాక. అల్లాహు తఆలాను ప్రసన్నుని చేయుటకు అత్యధికంగా పుణ్యకార్యాలు ఆచరించుటకు, ఆచరింపజేయుటకు కావలసిన అనుగ్రహాన్ని ప్రసాదించుగాక. **(అమీన్)**

**2. రోజహ్ (ఉపవాసము)**

రోజ (ఉపవాసము) అంటే ఆగి ఉండుట, అదుపు చేసుకోవటం, కట్టుబడి ఉండటం అని అర్థము. ఆరాధనా సంకల్పంతో సుబహ్‌సాదిఖ్ (ఉషోదయము) నుండి సూర్యాస్తమయము వరకు ఆహార పానీయాలు, శారీరక మానసిక వాంఛలకు దూరముగా యుండుటను రోజ (ఉపవాసము) అంటారు. అరబీ భాషలో రోజను 'సౌమ్' అని 'సియామ్' అని కూడా అందురు. రోజను విరమించుటను 'ఇఫ్‌తార్' అని అంటారు. (బిహెష్తీజేవర్ 3/2, దీనియాత్ 7 యుం, స. 68)

రమజాన్ నెలలో ప్రతి ముస్లిం ఉపవాస ముండుట ఫర్జ్-ఎ-ఐన్ (తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించవలసినది). ఈ విధిని నిరాకరించినవాడు. కాఫిర్ (అవిశ్వాసి) అవుతాడు. షరీఅత్ పరమైన ఎలాంటి కారణము (మినహాయింపు) లేకుండ రమజాన్ ఉపవాసాలను విడిచిపెట్టిన వ్యక్తి ఫాసిక్ (ఘోర పాపాత్ముడు) అవుతాడు.

"షరీఅత్ పరమైన కారణము గాని లేక వ్యాధి గాని లేకుండ (మినహాయింపు లేకుండ) ఎవరైన రమజాన్ నెలలో ఒక్క ఉపవాసము వదిలివేసినను, అతను జీవితాంతము ఉపవాసము పాటించినను మానివేసిన ఉపవాసాన్ని భర్తీచేయలేవు" అనగా అంతటి పుణ్యఫలము లభించదు. (తిర్మిజీ, అబూదావూద్)

**3. రోజహ్ విధి (ఫర్జ్) కావింపబడుట**

ఇస్లామ్ యొక్క ప్రాథమిక (మూల) బోధనలలో ఈమాన్, నమాజ్, జకాత్ తరువాతి స్థానము రోజకుయున్నది.

పవిత్రమైన ఖుర్‌ఆన్‌లో ఇట్లు తెలుపబడియున్నది : ఓ విశ్వాసులారా! మీలో ధర్మనిష్ఠ, పాపభీతి, భయభక్తులు కల్గుట కొరకు, మీ పూర్వపు సమాజా (ఉమ్మత్) లపై ఎట్లు ఉపవాసముండుట ఫర్జ్ (విధి) గావింప బడియుండినదో, అట్లే మీపై ఫర్జ్ చేయబడినది. (బఖర/183)

మన ప్రవక్త హ్జ్రత్ ముహమ్మద్ సల్లలాహు అలైహి వ సల్లమ్ ఇట్లు తెలిపిరి. "అల్లాహు తఆలా పవిత్రమైన రమజాన్ మాసములో ఉపవాసముండుట మీపై 'విధి (ఫర్జ్)' గావించెను. నేను మీ కొరకు తరావీహ్ నమాజ్‌ను 'సున్నత్' గావించితిని". అల్లాహు తఆలా యొక్క వాగ్దానాలపై సంపూర్ణ విశ్వాసముతో, అతని నుండి లభించే పుణ్యఫలాపేక్షతో రమజాన్ మాసములో ఉపవాసాలు ఉండి, తరావీహ్ నమాజ్ ఆచరించిన వ్యక్తి. ఈరోజే తన తల్లి నుండి జన్మించిన శిశువు వలె, తన సమస్త పాపాల నుండి పరిశుద్ధుడగును. (ఇబ్నె మాజహ్)

రమజాన్ మాసపు రాత్రులలో అల్లాహు తఆలా యొక్క వాగ్దానాలపై సంపూర్ణ విశ్వాసముతో, అతని నుండి లభించే పుణ్యఫలాపేక్షతో రమజాన్ మాసములో తరావీహ్ నమాజ్ ఆచరించిన వ్యక్తి పూర్వపు సమస్త పాపాలు క్షమించబడతాయి. **(బుఖారీ, ముస్లిమ్)**

ఇస్లామ్‌లో రమజాన్ నెల పూర్తిగా ఉపవాసముండుట విధి (ఫర్జ్) కావింపబడినది. ఎవరైనా షరీఅత్ పరమైన కారణము (మినహాయింపు) లేకుండ రమజాన్ మాసములో ఒక రోజు కూడా ఉపవాస ముండనిచో, అతను గొప్ప పాపిగా పరిగణింపబడును. ఇంకొక హదీసులో ఇట్లున్నది. ఎవరైన ఒక వ్యక్తి షరీఅత్ పరమైన ఎలాంటి కారణము (మినహాయింపు) గానీ లేక వ్యాధి గానీ లేకుండ ఒక్కరోజు ఉపవాసము విడిచి పెట్టినను, దానికి బదులు అతను తన జీవితాంతము ఉపవాసముండినను, ఆ విడిచిపెట్టిన ఉప వాసముతో సమానము కాదు. (తిర్మిజి, అబూదావూద్, ఇస్లాం క్యాహై? స.42)

రమజాన్ మాసములో వయోజనులైన (బాల్యమును వదలిన) ప్రతి ముస్లిం స్త్రీ పురుషుల కొరకు ఫర్జ్ కావింపబడి యున్నవి. అనారోగ్యము నుండి ఆరోగ్య వంతుడయ్యే ఆశ లేకున్నను, లేక వృద్ధాప్యపు బలహీనతవల్ల ఉపవాసముండలేని యెడల, భవిష్యత్తులో శక్తి కలిగే ఆశ లేనిచో, అతను రోజాకు బదులు "ఫిదియ" (మూల్యం చెల్లించుట) ఇవ్వవలెను. (బిహీష్తీజేవర్, 3/2 దీనియాత్ 2 యం./72)



**4. రోజహ్ యొక్క పుణ్యము**

"మనిషి చేసే ప్రతి పుణ్య కార్యానికి పది నుండి ఏడు వందల రెట్ల దాకా పుణ్యఫలము లభించును. కాని రోజాను గురించి అల్లాహ్ ఇలా తెల్పెను. 'మనిషి చేసే ఆచరణలన్నీ తన స్వయానికి సంబంధించినవే, ఒక్క ఉపవాసం మినహా. ఉపవాస విషయం ప్రత్యేకమైనది. అది కేవలం నా కోసమే పాటించ బడుతుంది. స్వయంగా నేనే (తలచుకున్నంత) దానికి ప్రతిఫలం ప్రసాదిస్తాను. దాసుడు నాకోసం మాత్రమే తన కోరికలను, అన్నపానీయాలను మానుకుంటారు" **(బుఖారీ, ముస్లిమ్)**

అల్లాహ్‌ను ప్రసన్నుని చేయుట కొరకు ఆరాధనా సంకల్పంతో, రోజలో ఆహార పానీయాలు, శారీరక మానసిక కోరికలను విడిచిపెట్టబడును. మన కోరికలు రుచులు విడిచిపెట్టబడును. అందువల్ల, అల్లాహ్ దాని పుణ్యఫలాన్ని కూడ అధికముగా నిర్ణయించి యున్నాడు. రోజ యొక్క పుణ్యఫలాన్ని స్వయంగా అల్లాహ్‌యే ప్రసాదిస్తాడు. సమస్త పాపాలను క్షమించివేస్తాడు. రోజ నరకాగ్ని నుండి రక్షించే డాలు లాంటిది. ఉపవాసముండు వారిని నరకాగ్ని నుండి రక్షించు దృఢమైన కోట లాంటిది. వారి నోటి వాసన అల్లాహ్ చెంత ముష్క్ (శ్రేష్ఠమైన సుగంధ ద్రవ్యము) యొక్క సువాసన కన్న శ్రేష్ఠమై యున్నది. **(ఇస్లాం క్యా హై? స. 43)**

**5. రోజహ్ యొక్క ఆత్మ**

"కేవలము అన్నపానీయాలకు దూరముగా యుండుటయే ఉపవాసము కాదు. చెడుగు, దుర్భాషలాడటానికి దూరముగా ఉండటం కూడా ఉపవాసములో అంతర్భాగమే. ఎవరైనా తనను తిడితే, నేను ఉపవాసమున్నానని పలుకమని" రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. **(బుఖరీ)**

"ఉపవాసముండి కూడ అసత్యాన్ని పలుకుట, చెడు మాటలు మాట్లాడుట, చెడును ఆచరించుట వదలనిచో, అతడు అన్నపానీయాలు వదలిపెట్టడం (ఉపవాసముండుట) అల్లాహు తఆలాకు ఏమాత్రం అక్కరలేదని" రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. **(బుఖరీ)**

అనగా ఉపవాసముంచుటలో అల్లాహ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమనగా, మానవుని పవిత్రుని చేయుటయే. ఉపమాసముండియు చెడును విడిచిపెట్టి మంచిని అలవాటు చేసుకొనక, సత్యమనే పునాదిపై తన జీవితమనే భవనాన్ని నిర్మించుకొనక, రమజాన్ నెలలో కూడా అసత్యమును పలుకుచు, చెడుకార్యాలు ఆచరిస్తూ జీవితాన్ని గడుపుచు రమజాన్ తరువాత కూడ అతని జీవితంలో మార్పులేనిచో ఇటువంటివారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎందుకు ఆహారపానీయాలు విడిచిపెట్టుచున్నారో, కొద్దిగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. (రాహె.అమల్, స.83)

ఈ హదీసు యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమనగా ఉపమాస ముండువాడు ఉపవాసముయొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని అనగా అన్నివిధాలుగా చెడును విడిచిపెట్టి మంచిని అలవరచుకోవడం అన్నది గుర్తుంచుకొని అమలుపరచాలి. రమజాను నెల ఒక శిక్షణ కాలము. ఆ శిక్షణ ఫలితాన్ని రమజాన్ నెలలోనే కాక సంవత్సర మంతయు సంవత్సరమేకాక జీవితమంతయు అమలులో పెట్టవలసినదిగా గుర్తుంచుకోవాలి. **(రాహె అమల్ స.83)**

**6. రోజహ్ వలన కలుగు ముఖ్య లాభాలు**

రోజ వలన ఒక ముఖ్య లాభమేమనగా మానవుని ధర్మనిష్ఠ, అల్లాహు తఆలాపై భయభక్తులు చెడును విడిచి మంచిని గ్రహించుట మొదలగు మంచి గుణములు అలవడుతాయి. మనస్సుయొక్క కోర్కెలను జయించే శక్తి కలుగుతుంది. అల్లాహ్ యొక్క ఆజ్ఞను అమలుపరచుట కొరకు మనస్సు యొక్క కోర్కెలను అణగద్రొక్కే అలవాటు కలుగుతుంది. ఆత్మకు సక్రమమైన శిక్షణ లభిస్తుంది. ఆత్మబలం అభివృద్ధి చెందుతుంది.

**పైలాభాలు కలుగవలెనన్న రెండు విషయాలయందు శ్రద్ధవహించవలెను.** **అవి :** 01. ఉపవాసముండువాడు వాటిని పొందాలనే ఉద్దేశ్యాన్ని కలిగియుండాలి. 02. మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ తెలిపిన విధముగా ఆచరించాలి. అనగా చిన్నవి గానీ పెద్దవిగానీ సమస్త పాపకార్యాల నుండి దూరముగా యుండాలి. అసత్యమాడరాదు. చాడీలు చెప్పరాదు. ఇతరులతో పోట్లాడరాదు. బాహ్య అంతరంగిక సమస్త చెడును వినుట. చేతులతో చెడును చేయుట, కాళ్లతో చెడు వైపుకు వెళ్ళుట మొదలగునవి బాహ్య చెడుకు సంబంధించినవి. మనసులో ఇతరులను గురించి చెడుగా భావించుట, ఈర్ష్యాద్వేషాలు కలిగియుండుట మొదలగునవి ఆంతరంగిక చెడుకు సంబంధించినవి. వీటినన్నింటినీ విడిచిపెట్టాలి.(ఇస్లాం క్యాహై? స.45)

హజ్రత్ రసూల్లులాలహ్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఇట్లు తెలిపిరి : రోజ మరియు పవిత్రమైన ఖుర్ ఆన్ దాసుని క్షమింపమనియు, పవిత్రమైన ఖుర్‌ఆన్ దాసుని క్షమింపమనియు, కారుణ్యమును ప్రసరింపజేయమని అల్లాహు తఆలాతో సిఫారసు చేయును. "ఓ పోషకుడా (అల్లాహ్)! నేను ఇతనిని పగలు ఆహారపానీయాలకు, శారీరక మానసిక కోరికలకు దూరముగా యుంచితిని. కాబట్టి ఇతని విషయంగా నా సిఫారసు అంగీకరించుము" అని రోజహ్ పలుకును. "ఓ అల్లాహ్! ఇతను రాత్రిపూట నిలబడి నమాజ్‌లో నన్ను చదివెను. నేను ఇతనిని రాత్రులందు నిద్రకు దూరము చేసితిని. కాబట్టి ఇతని విషయంగా నా సిఫారసును అంగీకరించుము" అని ఖుర్‌ఆన్ పలుకును. అల్లాహు తఆలా ఆవ్యక్తి విషయంలో ఆ రెండింటి సిఫారసును అంగీకరిస్తాడు. (బైహఖి ముస్లిమ్ ఖవాతీన్ కే లియే 20 సబఖ్, స.26)

అల్లాహు తఆలా చెంత ఉపవాస ముండువాని కొరకు గౌరవప్రదమైన గొప్ప స్థానము కలదు. "ఇతని నోటి నుండి వెలువడు (ఒక విధమైన) వాసన అల్లాహ్ చెంత మిక్కిలి శ్రేష్ఠమైన సుగంధ ద్రవ్యము 'ముష్క్' (కస్తూరి) యొక్క సువాసన కన్నా అధిక ప్రాధాన్యాన్ని కలిగియున్నది" అని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి.

ఇంతేకాక "ఉపవాసముందువాని కొరకు రెండు సంతోషాలు కలవు – 1. ఇఫ్తార్ (ఉపవాస విరమణ) సమయంలో, 2. విశ్వప్రభువు అయిన అల్లాహు తఆలాను కలుసుకొనిన సమయంలో" అని కూడా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. (ముస్లిమ్ ఖవాతీన్ కె లియె 20 సబఖ్, స.26)

కాబట్టి రమజాన్ నెలలో నిష్ఠతో ఉపవాసములు ఉండండి. వాటిని ఎటువంటి పరిస్థితులలోను విడిచిపెట్టకండి. తీవ్ర వ్యాది వలన గానీ, ప్రయాణము వలన గానీ ఉపవాసము విడిచిపెట్టిన, వీలైనంత తొందరగా వాటి ఖజా పూర్తి చేయండి.

ప్రతి వస్తువుకు దాని అనుకూల వాతావరణము ఉంటుంది. సందర్భానుసారం ఆ వస్తువుయొక్క ధర పెరుగుతుంది. రమజాన్ నెలలోని రోజాకు అత్యధికమైన ఘనత, మర్యాద, విలువ యున్నది. అందువలననే "ఎవరైనా రమజాన్ మాసంలో షరీఅత్ అనుమతించిన కారణము లేకుండా లేక తీవ్రమైన వ్యాధి లేకుండా రమజాన్ నెలలో ఒక్క ఉపవాసాన్ని విడిచిపెట్టినచో, దానికి బదులుగా అతడు జీవితాంతము ఉపవాసముండినను దానికి బదులు కాజాలదు" అని మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. అనగా ఖజా ఉపవాసముండినచో అల్లాహు తఆలా యొక్క ఆజ్ఞను అమలు పరచిన వారగుదురు. కానీ రమజాన్ నెలలో ఉపవాసముంచిన లభించిన ఔన్నత్యము, ఘనత, మర్యాద మాత్రము లభించదని అర్థము. (ముస్లిమ్ ఖావాతీన్ కే లియే బేస్ సబఖ్. స 26)

**7. వివిధ విధాలైన ఉపవాసాలు (రోజాలు)**

ఔన్నత్యం – ప్రముఖ్యం, ధర్మసమ్మతం–ధర్మవ్యతిరేకాల రీత్యా ఉపవాసాలు ఆరు రకాలుగా ఉన్నాయి. అవి : 01.ఫర్జ్, 02. వాజిబ్, 03. సున్నత్, 04. నఫిల్, 05. మక్రూహ్, 07. హరామ్.

7.1. ఫర్జ్

సంవత్సరములో ఒక నెల అనగా పవిత్రమైన రమజాన్ నెలలో ఉపవాసములుండుట విధి (ఫర్జ్) గావింపబడియున్నవి. ఇలాగే రమజాన్ నెలలో తప్పిపోయిన ఉపవాసాలు పూర్తి చేయుట (ఖజ) కూడా విధియై యున్నది.

7.2 వాజిబ్

మ్రొక్కుబడి, ప్రాయశ్చిత్తము (కఫ్ఫారహ్) కొరకు ఆచరించు ఉపవాసాలు వాజిబ్ (తప్పనిసరి) అయియున్నవి. ఫలానా కార్యము పూర్తయితే ఫలానా రోజు ఉపవాసముంటానని మ్రొక్కుబడి చేసుకుంటే, మ్రొక్కుబడి తీరిన తరువాత దానిని ఆరోజు పూర్తి చేయుట వాజిబ్ అవుతుంది. రోజు నిర్ణయించుకోకుండ మ్రొక్కుబడి చేసుకుంటే, మ్రొక్కుబడి తీరిన తరువాత వీలైనంత త్వరలో ఆ ఉపవాసముండాలి.

7.3 సున్నత్ (మస్నూన్)

ఏ రోజులలో మన ప్రవక్త హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు ఉపవాస ముండినట్లు లేక ఉపవాసముండుటకు ప్రోత్సహించినట్లు తగిన ఆధారాలున్న వాటిట సున్నత్ అంటారు. ఉదా : ఆషురే కా రోజ అనగా ముహర్రమ్ నెలలో తొమ్మిది (9) మరియు పది (10) లేక పది (10) పదకొండు (11) తేదీలలో ఉపవాసముండుట. అరఫే కా రోజ అనగా జిల్‌హజ్జా నెల యొక్క తొమ్మిదవ (9) తేదీన ఉపవాసముండుట, మరియు అయ్యామె బీజ్ అనగా ప్రతి ఇస్లామీ నెల 13, 14,15 తేదీలలో ఉపవాస ముండుట మొదలగునవి. ఇవి గైర్ ముఅక్కద రోజాలు. వీటిని తప్పక పాటించాలనే నియమము లేదు. పాటించితే పుణ్యం లభిస్తుంది. లేదంటే పాపమేమియు లేదు.

7.4 నఫిల్

ఇవి ఐచ్ఛిక ఉపవాసాలు. ఫర్జ్, వాజిబ్, సున్నత్ ఉపవాసాలను మినహాయించిన మిగిలిన అన్ని ఉపవాసాలు నఫిల్ ఉపవాసాలు. ఇవి ముస్తహబ్. (అభిలషణీయం) ఉదా : షవ్వాల్ నెలలో 6 ఉపవాసాలు, ప్రతి సోమ, గురు వారాలలో ఉపవాసముండుట, జిల్ హిజ్జ నెల తొలిదశకంలోని ఎనిమిది ఉపవాసాలు లేక రెండు పండుగ రోజులలోను, బక్రీద్ పండుగ తరువాతి మూడు రోజులు అనగా మొత్తము 5 రోజులలో తప్ప మిగిలిన రోజులలో అల్లాహ్‌ను ప్రసన్నుని చేయుటకు ఉపవాసముండిన, అవి నఫిల్ ఉపవాసాలు అనబడును.

7.5 మక్రుహ్ (అవాంఛనీయమైన ఉపవాసాలు)

మక్రూహ్ అంటే దైవానికి అయిష్టమయినవి అని అర్థము. కొన్ని రోజులు ఉపవాసాలుండుట మక్రుహ్ చేయబడ్డాయి. ఉదా : ముహర్రమ్ నెలలో కేవలం 10వ తేదీ మాత్రమే ఉపవాసముండుట మక్రుహ్ అగును.

7.6 హరామ్ (నిషిద్ధము)

సంవత్సరములో 5 రోజులు ఉపవాసముండుట ముస్లింల కందరికీ హరామ్ చేయబడినది. (నిషేధించబడినవి) అవి : 01. ఈదుల్‌ఫిత్ర్ అనగా రమజాన్ పండుగ రోజు, 02. ఈదుల్‌అజ్‌హా (బక్రీద్) పండుగ రోజు, అయ్యామె తష్‌రీఖ్ యొక్క 3 రోజులు అనగా జిల్ హిజ్జా యొక్క 11, 12, 13 తేదీలలో ఉపవాసాలు. (దీనియాత్ 2 యం. స. 68)

**8. రోజహ్ (ఉపవాసము) కొరకు షరతులు**

01. ముసల్మాన్ అయి ఉండాలి.

02. హైజ్ (బహిష్టు రక్తస్రావము), నిఫాస్ (ప్రసవించిన తరువాత రక్తస్రావము)ల నుండి పరిశుభ్రముగా యుండాలి.

03. నియ్యత్ అనగా ఉపవాసముండుటకు సంకల్పము చేసుకోవాలి. (బిహిష్తీజేవర్, 3/3, దీనియాత్ 2 యం. స. 69)

9. రోజహ్ (ఉపవాసము)లో ఫర్జ్‌లు

ఉపవాసములో 3 ఫర్జ్‌లు ఉన్నాయి.

01. ఉపవాసవ ు కొరకు సంకల్పము చేయాలి.

02. సుబహ్ సాదిఖ్ అనగా ఉషోదయం నుండి సూర్యుడు అస్తమించే వరకు ఆహారపానీయాలు గానీ లేక ఏ ఇతరములు గానీ కడుపులోనికి పోనీయకూడదు.

03. సంభోగము చేయరాదు.

10. రోజహ్‌లో సున్నత్‌లు

01. సహ్‌రీ (ఉషోదయమునకు పూర్వము చేయు భోజనము) ఆలస్యముగా చేయుట అనగా ఉషోదయానికి కొద్దిగా ముందు భుజించుట.

02. ఇఫ్తార్ (ఉపవాసమును విరమించుట) సమయము కాగానే ఉపవాసమును విరమించుట.

03. పవిత్రమైన ఖుర్‌ఆన్ గ్రంథమును చదువుట.

04. అనవసరపు మాటలను విడిచి పెట్టుట.

**11. రోజహ్ (ఉపవాసము) ఎవరిపై విధియై యున్నది?**

వివేచనా జ్ఞానముగల వయోజనులు (ప్రాజ్ఞ వయస్సుగలవారు), ఆరోగ్యవంతులు, స్థానికులు అయిన ప్రతి ముస్లిమ్ స్త్రీ పురుషులపై పవిత్రమైన రమజాన్ నెలలో ఉపవాసములుండుట విధియై యున్నది. ఉపవాసాలను నిరాకరించువారు అవిశ్వాసులగుదురు. తగిన కారణము లేకుండ విడిచిపెట్టువారు పాపాత్ములగుదురు (బిహీష్తీజేవర్, 3/3 దీనియాత్ 2 యం. స. 69)

**నోట్ :** బుద్ధి జ్ఞానము లేని పిచ్చివారిపై, యుక్త వయస్సుకు చేరని వారిపై ఉపవాసములుండుట విధి కాదు. ఉపవాసముంచుట, నమాజ్ చదివించుట యుక్తవయస్సుకు చేరక ముందునుంచే అలవాటు చేయవలయునను ఆదేశమున్నది.

**12. రోజహ్ (ఉపవాసము) ఎవరిపై విధి కాదు?**

యుక్త వయస్సుకు చేరని పిల్లలపై ఉపవాసము విధి కాదు. వ్యాధిగ్రస్తులకు, ప్రయాణీకులకు, రుతుస్రావము పురుటిస్రావానికి లోనై ఉన్న స్త్రీలకు, గర్భిణులకు, బాలింతలకు సడలింపు గలదు. వీరు రమజాన్ నెలలో ఉపవాసము పాటించకపోయినను పర్వాలేదు. వీరు రమజాన్ తరువాత ఆఉపవాసాల ఖజా పాటించాలి. కదు వృద్ధులైన స్త్రీపురుషులు, స్వస్థత చేకూరునను ఆశలేని రోగగ్రస్తులు ఫిదియా చెల్లించాలి.

**13. సహ్‌రీ (ఉషోదయమునకు పూర్వపు భోజనము)**

ఉపవాసము ఉండే ఉద్దేశ్యముతో ఉషోదయానికి పూర్వము తీసుకొనే ఆహార పానీయాలను సహ్‌రీ అందురు. సహ్‌రీ తినుట శుభప్రదమైనది. సౌభాగ్యప్రదమైనది. ఒక హదీసులో ఇట్లున్నది. "సహ్‌రీ భుజించండి. సహ్‌రీ భుజించడంలో శుభం ఉంది" (ముస్లిం) ఉపవాసముండుట కొరకు సహ్‌రీ చేయుట సున్నత్ అయి యున్నది.

ఇది మిక్కిలి శ్రేయస్కరమైనది. దీని మూలముగా పగలంతయు శక్తి కలుగును. ఒక హదీసులో ఇట్లుంది. "రాత్రివేళ ప్రార్థన కొరకు పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి, పగటివేళ రోజ పాటించేందుకు సహ్‌రీ భుజించడం ద్వారా శక్తి పొందండి" (ఇబ్నెమాజ) సహ్‌రీ ఆలస్యముగా తినడంసున్నత్, ఇక్కడ ఆలస్యముగా అంటే ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. ఏదైనా కారణముగా సహ్‌రీ భుజించకపోయినను ఉపవాసముండుట తప్పనిసరి. సహ్‌రీ భుజించకనే ఉపవాస ముండినను ఉపవాసము సంపూర్ణమగును. (బిహిష్తీజేవర్, 3/14).

**14. ఇఫ్తార్ (ఉపవాసపు విరమణ)**


ఇఫ్తార్ అనగా ఉపవాసము విరమణ. ఇఫ్తార్ చేయించుట ఒక పుణ్య కార్యము. ఒక హదీసులో ఇట్లున్నది : ఇఫ్తార్ సమయములో చేయబడే దుఆ నిరాకరింపబడదు (బుఖరీ) ఖర్జూరములో ఇఫ్తార్ చేయుట ముస్తహబ్ (అభిలషణీయము). ఖర్జూరపు పండ్లు లభించినచో నీటితో చేయడం అభిలషణీయము. ఇఫ్తార్ చేయుటలో త్వరపడవలెను. అనగా ఉపవాసపు సమయము ముగిసిన వెంటనే అని అర్థము. 'ఆఖరివేళలో సహ్‌రీ తినుచు, ఇఫ్తార్ చేయుట యందు త్వరపడినంత కాలము నా అనచర సమాజము సన్మార్గముపై యుందురని" (బుఖరీ, ముస్లిమ్, మస్‌నద్అహ్మద్, 5/172)

---


కాపు ఉద్యమనేత...

# ముద్రగడ అరెస్టు

## అమలాపురంలో రాస్తారోకో, సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు



**పండుబాబు, రాజధాని ప్రతినిధి(కోనసీమ) :** తీవ్ర ఉద్రిక్తతల నడుమ కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభంను అరెస్టు చేసి రాజమండ్రి తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. తుని కాపు ఐక్యగర్జన సభ నేపథ్యంలో చోటుచేసుకున్న విధ్వంసానికి సంబంధించి అరెస్టు చేసిన వ్యక్తులను ఎక్కడున్నారో తెలపాలని రాష్ట్ర కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం అమలాపురం టౌన్ పోలీస్టేషన్‌లో మంగళవారం బైఠాయించారు. తాను చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చమని వేడుకుని కాపు నాయకులను ఉద్యమానికి మద్దతునిచ్చిన నాయకులను కలిసి కృతజ్ఞత తెలుపుతుంటే అకస్మాత్తుగా ఉగ్రవాదులపై దాడులు మాదిరిగా కాపు యువకులను, ఉద్యమ నాయకులను అరెస్టు చేసి రహస్య ప్రాంతాలకు తరలించుకుపోయారని వీరి ఆచూకికై యావత్ కాపు జాతి ఎదురుచూస్తుందన్నారు. తాము, ఉద్యమ నాయకులు పరారీలో లేమని, తమ కదలికలపై చంద్రబాబు నాయుడు నిఘాపెట్టడం భావ్యంకాదని స్టేషన్‌లో బైఠాయించిన కాపు నాయకులు పేర్కొన్నారు. అరెస్టు చేశామని చెబుతున్న వ్యక్తుల వివరాలను అటు సిబిసిఐడి అధికారులు గానీ, ఇటు పోలీసు అధికారులు గానీ తెలియజేయడం లేదని, అమలాపురం పట్టణ పోలీస్టేషన్ పరిధిలో అరెస్టు చేసిన కాపు యువకుల ఆచూకీ తెలపకపోతే తమను అరెస్టు చేసి జైలుకు తరలించాలన్నారు. తాము ఎక్కడికీ పారిపోలేదని స్వచ్ఛందంగా వచ్చి అరెస్టు చేయమంటున్నా అధికారులు చేయడం లేదన్నారు. ఈ సందర్భంగా అమలాపురం డిఎస్‌పి ఎల్.అంకయ్య కాపు నాయకులతో చర్చలు జరిపారు. ఈ కేసులు వ్యవహారంలో పట్టణ పోలీసులకు గానీ, కోనసీమ పోలీసులకు ఎటువంటి సంబంధం లేదని, ఈ కేసును కేంద్ర రైల్వేశాఖ పోలీసులదేనన్నారు. ఈ అరెస్టుల వ్యవహారంలో సైతం తమ ప్రమేయం లేదన్నారు. దీంతో విభేదించిన ముద్రగడ అమలాపురం పట్టణ పోలీస్టేషన్ నుండే అరెస్టు చేశారని, దీనికి మీరే బాధ్యత వహించి అరెస్టు కాబడిన వ్యక్తులు ఎక్కడున్నారో తెలపాలని, లేదంటే తమను అరెస్టు చేసి మీ డిపార్టుమెంటుకు పేరు తెచ్చుకోవాలని హితవు చెప్పారు. పట్టణ పోలీస్టేషన్‌లో ముద్రగడ



పద్మనాభంతో పాటు ఉద్యమ నాయకులు కాపు సద్భావనాసంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు, కాపు పోరాటసమితి నాయకులు నల్లా విష్ణుమూర్తి, ఆకుల రామకృష్ణ, టిబికె జెఎసి కోనసీమ కన్వీనర్ కల్వకొలను తాతాజీ, మిండగుదిటి మోహన్, నల్లా పవన్‌కుమార్, నల్లా అజయ్, రంకిరెడ్డి రామలింగేశ్వరరావు తదితరులు బైఠాయించారు. కాపు యువకుల అరెస్టుకు నిరసనగా పట్టణ పోలీస్టేషన్ ఎదుట కొంతమంది యువకులు ముద్రగడ పద్మనాభం జిందాబాద్, పోలీసుల వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయగా పట్టణ సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ తన సిబ్బందితో చెల్లాచెదురు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పలుచోట్ల భారీ కేడ్‌లు ఏర్పాటుచేసి రాకపోకలు నిషేధించారు. భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరింపజేశారు.

జిల్లా అడిషనల్ ఎస్‌పి దామోదర్ అమలాపురం పట్టణానికి చేరుకుని పట్టణ పోలీస్టేషన్‌లో బైఠాయించిన ముద్రగడను రాజమండ్రి తరలించేందుకు ఏర్పాట్లుచేసి ముద్రగడతో పాటు పలువురు కాపు నాయకులను అరెస్టు చేసి వ్యాన్‌లో రాజమండ్రికి తరలించారు. గడియారస్థంభం సెంటర్ వరకు ముద్రగడ ప్రయాణిస్తున్న వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించి వెంటపడ్డారు. పోలీసులు అధిక సంఖ్యలో ఉండటం, ఉద్యమకారులను ఎక్కడికక్కడే నిలిపి వేయడంతో ముద్రగడ వాహనాన్ని గడియార స్థంభం సెంటర్ నుండి ముక్తేశ్వరం మీదుగా వానపల్లి, కొత్తపేట వైపునకు తరలించారు.

**కాపు జాతిని అణగద్రొక్కేందుకు కుట్ర :**

టిబికె జెఎసి నేత కల్వకొలను తాతాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరుతుంటే కాపు జాతిని అణగద్రొక్కేందుకు కుట్రలు చేయడం మంచి పద్ధతి కాదని కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల నాయకుడు కల్వకొలను తాతాజీ ఆరోపించారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి అమాయకులను బలిపశువులను చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

**హామీలను అమలుచేయండి : కాపు నేతలు నల్లా, వాసిరెడ్డి**


కాపులను బీసీల్లో కలుపుతామని ఇచ్చిన హామీని అమలుచేయమని అడుగుతుంటే పోలీసులచే ఉద్యమాన్ని అణగద్రొక్కేందుకు చూస్తున్నారని కాపు నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నల్లా విష్ణుమూర్తిలు మండిపడ్డారు. పట్టణ పోలీస్టేషన్ వీరు ముద్రగడకు బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా కేసుల్లో లేనటువంటి వ్యక్తులను ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముద్రగడపై నిఘా మాని బీసీల్లో కలిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రచార ప్రతుల్లో 'తెలుగు' భాషను వాడరా..?

**అన్నంరెడ్డి సుబ్బారావు, కొయ్యలగూడెం (రాజధానివార్తలు ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధికార భాష తెలుగు...1965 మే 14న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తెలుగును రాష్ట్ర అధికార భాషగా ఆమోదిస్తూ శాసనసభలో చట్టం ఆమోదించింది. 'ఏ రకమైన ప్రభుత్వ ఉత్తర్వును జారీ చేయటానికైనా ఆంగ్లభాషను వాడరాదని తెలుగు భాషనే వినియోగించాలని 1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పభుత్వం అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగులో కూడా ఇంగ్లీష్ బాషలో తమకు అందే ఏ ఉత్తరాన్ని కానీ, ప్రతిపాదనలను కానీ వెనక్కి తిప్పి పంపాలని గెజిటెడ్ అధికారులకు ప్రభుత్వం ఆ ఉత్తర్వులో అధికారాన్ని ఇచ్చింది. 1990, 2005లలో కూడా నాటి ప్రభుత్వాలు ఇలాంటి ఆదేశాలనే జారీచేశాయి. అయినా అధికార తెలుగు భాష (మాతృభాష)కు అధికారులు కనీస ప్రాధాన్యతను కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రం విడిపోయింది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి నవనిర్మాణదీక్ష చేపట్టి మహాసంకల్ప వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నవనిర్మాణ దీక్షకు ప్రజలు అందరి సహకారం కోసం ఆయన సంకల్పించారు. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు రాజధాని మొదలు ప్రతి మండల, జిల్లా కేంద్రాలలో నవనిర్మాణ దీక్షలను ఈ వారం రోజులు శ్రద్ధగా నిర్వహించాలని, దీక్ష ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేయాలని సిఎం ఆశయం. ఇందుకు జిల్లా అధికారులు జిల్లా కేంద్రం ఏలూరులో నిర్వహించే వారం రోజులు నవనిర్మాణదీక్ష కార్యక్రమాల 'స్లాట్'ను 8 పేజీల కరపత్రాలను ఇంగ్లీష్‌లో కంప్యూటర్ కాపీలు ముద్రించారు. మండల కేంద్రాలలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఆయా మండలాల కార్యక్రమాలలో కర పత్రాలు ముద్రించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా ఏలూరులో జరిగే కార్యక్రమాల పట్టిక ప్రతులనే ఆంగ్లబాషలో కంప్యూటర్ ప్రతులను తీయించి ప్రజాప్రతి నిధులకు, మీడియాకు అందజేశారు. మండలంలో జరిగిన రెండేళ్ళ అభివృద్ధి ఊసులేదు. తెలుగును విస్మరించారు. ఆంగ్లాన్ని అందలం ఎక్కించారు. ఇదీ అధికారుల తీరు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావలసిన కార్య క్రమాలు 11.30 దాటినా మొదలు కాలేదు.

తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు గంగిరెడ్ల మేఘలాదేవి





ఆంగ్లంలో ఉన్న నవనిర్మాణ దీక్ష ప్రచురణ పత్రం

# అభివృద్ధికి అడ్డు పడవద్దు



నిరసన తెలుపుతున్న నాయుకులు

**దేవసహాయం, రాజధాని వార్తలు, హనుమాన్‌జంక్షన్, :** గన్నవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో బాపులపాడు మండలం హనుమాన్‌జంక్షన్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర బాపులపాడు మండల నాయుకులు అవినీతి ప్రతిపక్ష నాయుకుడు ఆరు నెలలు జైలు చేసిన జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడిన అనుచిత వాఖ్యలనికి స్పందించారు. స్పందించి వారి తల్లి విజయమ్మని పదవీ కాంక్షతో పదవి రాలేదని ఆక్రోశతో ప్రజలని రెచ్చగొట్టి అభివృద్ధికి అడ్డం పడవద్దని చెప్పమ్మ,తాత రౌడీ రాజకీయాన్ని మాని అభివృద్ధికి సపోర్ట్ చేయమని చెప్పమ్మ,రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వ లేక ప్రత్యేక హోదా రాకుండా అడ్డు పడుతున్న తండ్రిలేని బిడ్డకి నీతులు వల్లించమని కోరుతూ హనుమాన్ దేవాలయం దగ్గర విన్నవించుకున్నారు. ఈకార్యక్రమములో చలసాని ఆంజ నేయులు,చెన్నుబోయిన శివయ్య,తుమ్మల కోమ్మలి, వేములపల్లి శ్రీని వాసరావు, వీరమాచనేని సత్యప్రసాద్,దయాల రాజేశ్వ రరావు,మజ్జిగ నాగరాజు, రాచప్రోలు ఆశోక్,కోమర్తి సాయిరాం, గుగ్గులోతు రమేష్ పాల్గొన్నారు.

# మురికినీళ్ళే మంచినీళ్ళు

**మూర్తినాయుడు, రాజధాని ప్రతినిధి: (వీరవాసరం) :** వీరవాసరం గ్రామంలో మంచినీళ్ళ వ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా ఉందని మళ్ళీ నిరూపితమైనది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వీరవాసరం బోదె గట్టు వద్ద మురికి కాలువలో నీళ్ళు వెళ్ళక ప్రజలు చాలా ఇంబ్బందులు పడుతున్నారు. మంచినీళ్ళ ట్యాప్ కూడా అదే బోదెలో ఉండటం వలన ట్యాప్ నీళ్ళు మురికి నీళ్ళ కలిపి పట్టుకోవలసిన దుస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతంలో చాలా మంది నివశిస్తునందువలన నీళ్ళు అవసరం చాలా ఉంది కానీ వచ్చే నీళ్ళు కూడా చాలా సన్నధారగా రావటం వలన చాలా సేపు నిలబడవలసి వస్తుందని, వచ్చినా కూడా మురికి నీళ్ళతో పాటుగా పట్టుకోవలసి వస్తుందని కలుషిత నీరు త్రాగటం వలన ఆనారోగ్యం పాలవుతున్నామని మహిళలు వాపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన నీళ్ళు సమస్య తీరటంలేదని స్థానిక నాయకులు ఓట్లు అడిగేటప్పుడు తప్ప మిగతా సమయాల్లో ప్రజల సమస్యల్ని పట్టించుకోవటంలేదని అంటున్నారు.



మురికి నీళ్ళులో ఉన్న ట్యాప్ ద్వారా మంచినీళ్ళు పట్టుకుంటున్న మహిళలు

# జగన్‌వి దిగజారుడు విమర్శలు

**అన్నంరెడ్డి సుబ్బారావు, కొయ్యలగూడెం (రాజధానివార్తలు ప్రతినిధి) :** తనవెంట ఉన్న వాళ్లంతా వెళ్లిపోతుండడం, చంద్రబాబు పాలనపట్ల, రాష్ట్ర పున నిర్మాణానికి ఆయన చేస్తున్న కృషి పట్ల ప్రజలలో, ప్రపంచదేశాలలో ఆయనకు పెరుగుతున్న ఆదరాభిమానాలు చూసి ఓర్వలేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై దిగజారుడు విమర్శలు చేస్తున్నారని ఏపీ మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు గంగిరెడ్ల మేఘలాదేవి చీత్కరించుకున్నారు.

జగన్ ప్రవర్తన ప్రతిపక్ష నాయకుడు హోదాకు తగ్గట్లుగా కాకుండా బజారు మనిషి స్థాయి కంటే హీనంగా వుందని, రాష్ట్ర ప్రజలు ఆయనను అసహ్యించుకుంటున్నారని ఆమె విమర్శించారు. తన స్వగృహంలో మేఘలాదేవి విలేకర్లతో మాట్లాడారు. తీవ్ర ఆర్థిక నేరస్తుడుగా ఉన్న జగన్ సీఎం చంద్రబాబు పట్ల అనంతపురం జిల్లాలో చేసిన వ్యాఖ్యలకువిమర్శలను ఆమె ఖండించారు. అయిదు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ప్రజాప్రభుత్వాధినేతను విమర్శించడమంటే రాష్ట్ర ప్రజలందరినీ అవమానించడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాటి ప్రధానమంత్రి పివి నరసింహారావు, ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి కడప జిల్లాలో బహిరంగ సభల్లో మాట్లాడుతున్నప్పుడు వారిపై సభలోనుంచి వేదికపైకి జగన్ తండ్రి చెప్పులు విసిరించారని, అదే నీచ సంస్కృతి జగన్‌కు ఉండటం సహజమేనని ఆమె ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై చెప్పులతో దాడి చేయాలని ప్రజలను భౌతికదాడులకు బహిరంగంగా ప్రోత్సహించిన జగన్‌పై క్షమించరాని నేరానికి పాల్పడ్డారని, దీనిని న్యాయస్థానం సుమోటోగా స్వీకరించి, విచారించి కఠినంగా శిక్షించాలని మేఘలాదేవి కోరారు. తీవ్రనేర ప్రవృత్తిగల జగన్ ప్రతిపక్ష నాయకుడిగా అనర్హుడని, ఎన్నికలు జరపాలంటూ ఆరాటపడుతున్న ఆయనకు వచ్చే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆమె ఆక్షేపించారు.

# ఆర్‌ఒబి నిర్మాణం పూర్తిచేసే వరకు నిద్రపోను

శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు

**మాధూర్, రాజధాని ప్రతినిధి - నిడదవోలు :** నిడదవోలు నియోజక వర్గ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను 80 శాతం పూర్తిచేయగలిగానని మిగిలిన ఆర్‌ఒబి బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేసేవరకు నిద్రపోనని నిడదవోలు శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యా లయంలో నవనిర్మాణ దీక్షా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా నిడదవోలు శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలలో చెప్పిన విధంగా ఆర్టీసి డిపో పునరుద్ధరించానని నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతున్నామని ఆయన అన్నారు. అలాగే ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన రావిమెట్ల, కంసాలిపాలెం మీదుగా తాళ్ళపాలెం రోడ్డు సమిశ్రగూడెం నుండి వేలివెన్ను రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఇదే కాకుండా పుష్కనిధులతో నిడదవోలు పట్టణ మరియు గ్రామాలలో అన్నిరోడ్లు పునరుద్దరించడం జరిగిందని శేషారావు అన్నారు. ఆర్‌ఒబి బ్రిడ్జి నిర్మాణం కూడా ఎంఎల్ఎ శేషారావు పూర్తి చెయ్యాలని బొబ్బా కృష్ణమూర్తి కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి కృష్ణ మోహన్, ఎంఆర్ఒ ఎం శ్రీనివాస్, ఎఇ అచ్యుతుడు, టిడిపి నాయకులు తిరుపతి సత్యనారాయణ, వైస్‌చైర్మన్ పేరూరి సాయిబాబా, కౌన్సిలర్లు ఎం సుబ్రహ్మణ్యం, జి వెంకట ప్రభావతి, రాజ రామ్మోహన్‌రాయ్ నాయకులు పాల్గొన్నారు.





# కులాన్ని బలహీన పర్చడానికే ముద్రగడ ప్రయత్నం

## - హోంమంత్రి చినరాజప్ప

**పండుబాబు, రాజధాని ప్రతినిధి(కోనసీమ) :** కాపులను రెచ్చగొట్టి కులాన్ని బలహీనపర్చడానికి ముద్రగడ పద్మనాభం ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తుని సభ సందర్భంగా జరిగిన రైలు ధ్వంసం సంఘటనలో వున్న రౌడీషీటర్లను వదిలిపెట్టమని పోలీస్ స్టేషన్‌లో బైటాయించడం మంచిపద్ధతి కాదని, నిందితులపై పెట్టిన కేసులను తొలగించే ప్రసక్తే లేదన్నారు. సిబిసిఐడి నిందితులపై కేసులు నమోదుచేసి అసలైన ముద్దాయిలను అరెస్టు చేశారని, కేసు నమోదులో గానీ, అరెస్టు చేసిన వ్యక్తుల్లో గానీ అమాయకులు ఎవరైనా ఉంటే వారిని కేసుల నుండి తొలగించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ముద్రగడ దీక్ష సందర్భంగా కాపులను బీసీల్లో కలిపేందుకు తొమ్మిది నెలల్లోగా బిసిల్లో కలుపుతామని కేబినెట్ సైతం తీర్మాణం చేసిందని, తొమ్మిది నెలలు పూర్తికాకుండానే ముద్రగడ కాపులను రెచ్చగొట్టడం భావ్యం కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలపాలనే ధ్యేయంతో కృషిచేస్తున్నారని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షనేత, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి సహకరించడం లేదని విమర్శించారు. వైఎస్ జగన్ సూచనల మేరకే ముద్రగడ ఉద్యమాలు, దీక్షలు చేపట్టారని ఆరోపించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాదయాత్ర సందర్భంగా కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషిచేస్తున్నారని, ఈ హామీల్లో భాగంగానే కాపు కార్పొరేషన్‌కు 1300 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. కాపులను విద్యాపరంగా అభివృద్ధిపర్చేందుకు, ఐఎఎస్, ఐపిఎస్‌లను తయారుచేసేందుకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేస్తామన్నారు. 1994 నుండి కాపులపై అనేక అన్యాయాలు, అక్రమాలు జరిగినా ముద్రగడ నోరు మెదపలేదన్నారు. ప్రభుత్వం కాపులకు మేలుచేసేందుకు ప్రయత్నిస్తుంటే ముద్రగడ దానిని చెడగొట్టి కాపు యువతను రెచ్చగొట్టి కేసుల్లో ఇరికించేలా ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిర్థిష్ట సమయంలో బీసీల్లో కలుపుతామని వివరించారు.

**కేసులు ఎత్తివేసే ప్రసక్తే లేదు :** తుని విధ్వంస సంఘటనలో నిందితులపై పెట్టిన కేసులను ఎత్తివేసే ప్రసక్తే లేదని, కేసులు న్యాయస్థానం పరిధిలో వున్నందున ప్రభుత్వం దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అమాయకులపై కేసులు పెడుతున్నారనే దానిపై ఆయన వివరణ ఇచ్చారు. తుని సంఘటనలో కేసుల్లో నమోదై వున్న వ్యక్తుల్లో ఎవరైనా అమాయకులుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, అమాయకులపై ఎట్టి పరిస్థితుల్లో కేసులు నమోదుచేయమన్నారు. ఈ సమావేశంలో అమలాపురం ఎమ్మెల్మె అయితాబత్తుల ఆనందరావు ఉన్నారు.

# దేశవ్యాప్తంగా 'సంస్కృత' పాఠశాలలు

**న్యూఢిల్లీ :** సివిల్ సర్వీసు అధికార్ల పిల్లల కోసం ఢిల్లీ తరహాలో దేశవ్యాప్తంగా మరిన్ని 'సంస్కృతి' తరహా పాఠశాలలు ప్రారం భించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అఖిల భారత సర్వీసులో ఉన్న కారణంగా తరచూ వివిధ రాష్ట్రాలకు బదిలీ అవుతున్న ఈ అధికార్లు... విద్యా సంవత్సరం మధ్యలో తమ పిల్లలకు పాఠశాల ప్రవేశాలు సంపాదించడంలో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. దీన్ని పరిగణంలోకి తీసుకున్న ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో సంస్కృతి పాఠశాలు ప్రారంభించాలని నిర్ణయించిందని సిబ్బంది వ్యవహారాల శాఖ విడుదల చేసిన ఓ ముసాయిదా విధా నంలో పేర్కొంది. సైనిక బలగాలలో పనిచేస్తున్నా వరికోసం ఇంతకు ముందు ఈ తరహాలో కొన్ని పాఠశాలలు ప్రారంభించారు. విద్యా సంవత్సరం మధ్యలో అడ్మిషన్లు అవసరమైన వారికి ఇవి ఉపయోగపడటం లేదు. సంస్కృతి పాఠశాలలు ఏ రాష్ట్రంలోనైనా, రాజధాని, లేదా ఇతర నగరాలలో ప్రారంభించవచ్చని ముసాయిదా పేర్కొంది. ఐఏఎస్ ఐఆర్ఎస్ అధికార్ల పిల్లల కోసం 1998లో సంస్కృతి పాఠశాలను తొలిసారి ప్రారంభించారు.

# రాజధానిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకై 'జాస్తి' వినతి

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజ నేయులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఈ నెల 7వ తేదిన గన్నవరం విమానాశ్రయంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందచేశారు. రాజధాని ప్రాంతం వెలగపూడి నుంచి ఈ నెల 27 తేదితో ప్రభుత్వ పాలన ప్రారంభం కానున్నందున ఉద్యోగుల పిల్లలు స్థానికులు, విద్యార్జన చేసేందుకు విద్యాలయం అత్యవసరమని వినతి పత్రంలో పేర్కొన్నారు.




మంత్రి స్మృతి ఇరానీకి స్వాగతం చెబుతున్న జాస్తి

# రాజధానిలో భూ కబ్జాలు

- పెరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్
- ఆందోళనకు గురువుతున్న భూయజమానులు
- వందకుపైగా ఫిర్యాదులు ఉన్నాయంటున్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** నవ్యాంధ్ర రాజధాని ప్రాంతమైన గుంటూరు జిల్లాలో వివాదాలకు కేంద్ర బింధువుగా మారింది. భూములు ధనలు నానాటికి పెరగడం, రాజధాని ప్రభావంతో భూముల ధరలకు రెక్కలు రావడంతో ఖాళీ స్థలాలు, స్థానికేతరుల వ్యవసాయ భూములపై కబ్జారాయుళ్ళ కళ్ళుపడుతున్నాయి. తాజాగా డిఎస్ నగర్‌లో విలువైన తన ఇంటిని కబ్జా చేశారంటూ యజమాని శివకుమార్ న్యాచస్తానాన్ని ఆశ్రయించారు. కబ్జాకు పాల్పడిన వ్యక్తులు కాంగ్రెస్ నాయకుల పేర్లు పిటీషన్‌లో పేర్కొన్నారు. కొద్ది రోజుల కిందట లాలాపేట గంటలమ్మ చెట్టు వద్ద ఆర్లపల్లి సుధాకర్, శేషగిరిలకు చెందిన 350 గజాలలో రెండస్తుల డాబా ఉంది. విలువ రూ.3 కోట్లపై మాటే.. ఇది గమనించిన మాజీ ఎమ్మెల్యే ఒకరు ఆ స్థలాన్ని తనకే అమ్మాలని, రూ 2 కోట్లేపై ఇస్తామని బెదిరించినట్లు బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై గత సంవత్సరం ఆగస్టు నెలలో లాలాపేట పోలీస్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసినప్పటికి పోలీసులు కేసునమోదు చేయలేదు. దీంతో బాధితులు కోర్టులు ఆశ్రయించారు. బెదిరించిన వారిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు హడావుడిగా కేసు నమోదు చేశారు. ఈలోపు ఆ స్థలం ఒక నాయకుని పేరున నకిలీ డాక్యుమెంట్స్‌లో రిజిస్ట్రేషన్ అయినట్లు బాధితులకు తెలిసింది. బాధితులు ఈ విషయంపై మళ్ళీ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేసింది. నగరంలోని సంఘటన కొద్ది రోజుల కిందట చోటు చేసుకుంది. ప్రజాప్రతినిధులు వివాదాల్లో ఉన్న స్థలాలు ఉన్న గుర్తించి వాటిని క్రమించుకునేందుకు ప్రత్యేకంగా బృందాన్ని తయారు చేసి వ్యవహారాలు నిర్వస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి వ్యవహారాలు కేవలం గుంటూరు నగరానికే పరిమితం కాదు. జిల్లాలోనా అన్ని ప్రాంతాల్లో భూముల దురాక్రమణ, అక్రమ రిజిస్ట్రేషన్ యదేశ్చగా సాగుతున్నాయి. అధికార పార్టీకి చెందిన నాయకుల పాత్ర ఈ వ్యవహారాలలో అధికంగా ఉందనే చెప్పాలి.



**అధికార యంత్రాగం సహకారం :** అక్రమ రిజిస్ట్రేషన్‌లు కేవలం నకిలీ డాక్యుమెంట్‌లు సృష్టించినంత మాత్రన తేలికగా పూర్తి కావు. అక్రమార్కులు ముందుగానే రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను సంప్రదించి వారికి విషయాన్ని తెలియజేసి అధిక మొత్తంలో లంచాలు ఆశ చూపడం అధికారులు రిజిస్ట్రేషన్ అవసరమైన అన్ని ధృవీకరణ పత్రాలు లేకపోయినా, ఆన్‌లైన్ రికార్డులో మరోకరి పేరుతో రికార్డులు ఉన్న పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్ తంతు పూర్తి చేస్తున్నారు. ఇలా అక్రమాలకు పాల్పడిన రిజిస్ట్రార్‌లు, కార్యాలయ సిబ్బందిపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఇటువంటి ఘటనలు తరచూ పునరావృతం అవుతున్నాయి. జిల్లాలో తెనాలి, గుంటూరు డివిజన్‌లలో 100కు పైగా పకిలీ, అధిక రిజిస్ట్రేషన్‌లకు ఫిర్యాదు ఉన్నాయని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులే చెబుతున్నారు. ఫిర్యాదులపై విచారణ జరుపుతున్నామంటున్నారు.

**నకిలీ రిజిస్ట్రేషన్‌లతో అధికారులకు తలనొప్పి :** జిల్లాలో నెలకొన్న నకిలీ రిజిస్ట్రేషన్‌లు జిల్లా ఉన్నాతాధికారులకు తలనొప్పిగా మారాయి. ప్రతి సోమవారం నిర్వహించే మీ కోసం గ్రీవెన్స్‌లో వందల సంఖ్యల వినతి పత్రాలు స్థలాలు, వ్యవసాయ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌లు, ఆక్రమణలకు సంబంధించినవే ఉంటున్నాయి. బాధితులు కార్యాలయాలు, కోర్టులు, పోలీసుస్టేషన్ చుట్టూ తిరిగుతూ న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు. భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సరైన విధానాన్ని ప్రభుత్వం తీసుకురానంత వరకూ నకిలీ రిజిస్ట్రేషన్‌లు కొనసాగుతూనే ఉంటాయనేది వాస్తవం.

# ముద్రగడ రాజకీయ ప్రయోజనాల కోసమే

# కులాన్ని రెచ్చగొడుతున్నారు

**పండుబాబు, రాజధాని ప్రతినిధి(కోనసీమ) :** రాజకీయ ప్రయోజనాల కోసమే కులాన్ని రెచ్చ గొడుతున్నారని, అమాయకులపై కేసులు ఉండవని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విమర్శించారు. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో బండారు విలేఖరులతో మాట్లాడారు. తునిలో రైలు దగ్ధం సంఘటనకు సంబంధించి ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుందని, వారిలో వివిధ కులాలకు చెందిన వారున్నారన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు.

అమాయకులను అరెస్టు చేస్తున్నారని వైకాపా, కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అదేపనిగా ప్రచారం చేస్తున్నారని, సిఐడి విచారణ అనంతరం అరెస్టు కాబడిది ఎవరనేది మీడియా కూడా వెలుగులోకి తీసుకురావాలని వారు చెప్పారు. కాపులను రెచ్చగొట్టే ప్రభుత్వాన్ని అస్థిరపర్చుడానికి ముద్రగడ ప్రయత్నాలు చేస్తున్నారని, ఆయన మాటలకు ఎవరూ ప్రభావితం కాకూడదని వారు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు సంయమనంతో జీవించే కోనసీమలో కులాల మధ్య చిచ్చు రాజేయడానికే ముద్రగడ అమలాపురంను ఎంచుకున్నారన్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో తుని విధ్వంసానికి సంబంధించి కేసులు నమోదు అవుతుంటే మిగిలిన జిల్లాల్లో మానేసి కేవలం కోనసీమనే ఆయన ఎంచుకోవడం వెనుక కుట్ర దాగివుందన్నారు. తుని సంఘటనకు సంబంధం లేని వారిపై ఎటువంటి కేసులుండవని, అరెస్టులు కూడా ఉండవని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యుడు ధరణాల రామకృష్ణ, మాజీ జడ్‌పిటిసి కోరం జయకుమార్, మండల టిడిపి అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మిద్దే ఆదినారాయణ, అద్దంకి చంటిబాబు, అన్యం మునీశ్వరరావు, శీలం సూర్యచంద్రరావు, నిమ్మకాయల చిన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పురావస్తుశాఖ సర్కిల్ ఏర్పాటు అభినందనీయం

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** భారత పురవస్తు శాఖను విభజించి నవ్యాంధ్ర రాజధాని అమ రావతిలో నూతన సర్కిల్‌ను ఏర్పాటు చేయ దానికి చర్యలు చేపట్టడం అభినందనీయమని అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు పేర్కొన్నారు. ఆమేరకు ఆయన పత్రికా ప్రకటన చేశారు. గత మూడు నెలలుగా పురావస్తు శాఖను విభజించి రాజధాని అమ రావతిలో నూతన సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రి కార్యాలయం, కేంద్రమంత్రి మహేష్ శర్మ ఇతర ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఎట్టకేలకు పురవస్తుశాఖను విభజించి రాజధాని అమరావతిలో నూతన సర్కిల్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలకు పూనుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# బాలికల సంరక్షణ, భద్రతకు కట్టుబడి ఉన్నాం

ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు

**తాళం హనుమంతరావు, రాజధాని ప్రతినిధి- ఉండి :** ప్రస్తుత సమాజంలో బాలికలను చిన్న చూపు చూస్తున్న తరుణంలో వారి సంరక్షణ, సంక్షేమానికి, భద్రతలకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద పీఠవేస్తుందనిఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు స్పష్టం చేసారు. ఉండి మండల పరిషత్తు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఉండి, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు మండలాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం జరిపి అంగన్ వాడీ గ్రాడ్యుయేషన్ డే-అంగన్‌వాడీ బాట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు సంబంధించి పటిష్టమైన చట్టాలను రూపొందించిందన్నారు. బాలికల సంరక్షణ పథకం వారి తల్లిదండ్రులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఒకే ఆడపిల్లతో ఆపరేషన్ చేయించుకుంటే రూ60వేలను, ఇద్దరు ఆడపిల్లలతో ఆపరేషన్ చేయించుకుంటే రూ30వేలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 18ఏళ్లు నిండిన వారికి వారి వివాహ సమయంలో అందేలా చేసిన ఈపథకానికి ఎంతో స్పందన వచ్చుందన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులకు చేయూత నిచ్చి వారికి భరోసా కల్గించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ఆడ పిల్లలంటే చిన్న చూపుతో భ్రూణ హత్యలకు పూనుకోవడం దారుణమన్నారు. నియోజకవర్గంలోని 70 కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. వైస్ఎంపిపిలకు అంగన్‌వాడి కేంద్రాల బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు, ఇబ్బందులపై ఎమ్మెల్యే ప్రత్యేక ద-ష్టి సారించి వసతులను మెరుగుపర్చేందుకు చేస్తున్న క-షికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉండి వైస్ఎంపిపి మంతెన క-ష్ణకుమారి మండలంలోని ప్రతి అంగన్‌వాడి సెంటరుకు సీలింగు ఫ్యానులను ఎమ్మెల్యే ఎమ్మెల్యే శివ చేతుల మీదుగా అందజేసారు. తదనంతరం బాలింతలకు శ్రీమంతం కార్యక్రమాన్ని సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించారు. గర్భిణీలకు షోషక ఆహారాలను అందజేసారు. పిల్లలకు అన్న ప్రాసన్న కార్యక్రమాన్ని నిర్వహించి ప్రీస్కూలింగులకు అవసరమైన సర్టిఫికేట్లను అందజేసారు. ఈకార్యక్రమంలో ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాలక-ష్ణరాజు, ఉండి జడ్‌పిటిసి కరిమెరక తులసిశ్రీనివాస్, వైస్ ఎంపిపి మంతెన క-ష్ణకుమారి సాయిరాజు, తహసిల్దారు వై దుర్గాకిశోర్, ఎంపిడివో ఏబిపివి లక్ష్మి, కలువపూడి సొసైటీ అద్యక్షులు మంతెన రాంబాబు, ఐసిడిఎస్ సిడిపిఓ సరస్వతి, ఉండి, ఆకివీడు సూపర్‌వైజర్లు వరలక్ష్మి, రత్నకుమారి, ప్రజాప్రతినిధులు మోపిదేవి నాగశ్రీనివాస్, సర్పంచ్ ముదునూరి విజయ క-ష్ణరాజు, ఈవోపిఆర్డీ వీరమల్లు రెడ్డియ్య, ఏఈలు సత్యనారాయణరాజు, పడమట రాంబాబు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు, పిల్లలు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చిన్నారులకు అన్న ప్రాసన్న చేస్తున్న ఉండి ఎమ్మెల్యే శివ



సీలింగ్ ఫ్యానుల అందజేస్తున్న ఉండి ఎమ్మెల్యే శివ

# హమ్మయ్య! సొంతింటి కల నెరవేరింది!

- 60ఏళ్ళ తరువాత అర్తమూరుకు పంచాయితీ ఆఫీస్ నిర్మాణం
- ఉండి ఎమ్మెల్యే శివ పట్టుదలే కారణం

**తాళం హనుమంతరావు, రాజధాని ప్రతినిధి, - ఉండి:** గ్రామ స్వరాజ్యం, స్థానిక ప్రభుత్వాల పటిష్టత, క్షేత్ర స్థాయిలో ప్రణాళికలు అమలైతేనే అభివృద్ధి సాధ్యం. దేశానికి పల్లెలే పట్టు కొమ్మలు, పల్లెల అభివ-ద్ధి తోనే దేశాభివృద్ధి సుసాధ్యం. పట్టణాలు, నగరాలకు వలసలను అరికాట్టాలి అంటి మాటలు ప్రతి సందర్భంలోనే తరచుగా వింటుంటాం! ప్రత్యేకంగా పాలకులు, ప్రజాప్రతినిధులు ఈపడి కట్టు పదాలను నిత్యం వల్లె వేస్తుంటారు. అలాంటి పల్లె సీమలను ప్రభుత్వాలు ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నావో ఈఉదాహరణ అద్దం పడుతుంది. **ఉండి ఎమ్మెల్యే శివ పట్టుదలతో నేటికి కార్యరూపం దాల్చింది!**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 7దశాబ్దాలు గడుస్తున్నాయి. అర్తమూరు పంచాయితీగా ఆవిర్భవించి సుమారు 60ఏళ్లు నిండాయి. అయినా ఈనాటి వరకు గ్రామ పంచాయితీ కార్యాలయమే లేదు. 5 ఏళ్ల క్రితం వరకు గ్రామ రెవెన్యూ చావిడిలోనే కాలక్షేపం చేసింది. అది శిధిలావస్థకు చేరి కుప్ప కూలే వరకు దానిలోనే కాలం వెళ్ల దీసింది. ఈపంచాయితీ రికార్డులు వర్షాలకు తడుస్తూ, ఎండికు ఎండుతూ రక్షణ లేకుండా పోయింది. అంతే కాదు పాలక వర్గ సమావేశాలప్పుడు, జనం ఏవో పనులపై ఇక్కడకు వచ్చిన సందర్భాల్లో పైకప్పు నుంచి తలలపై పడి గాయ పడిన పరిస్థితులూ ఉన్నాయి.గ్రామ పంచాయితీకే గూడు లేనప్పుడు పాలన ఎక్కడ నుంచి ఎలా నిర్వహిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికారులను ప్రశ్నించి ఏది ఏమైనా కార్యాలయ నిర్మాణం చేయవలసిందే అని గట్టిగా పట్టుపట్టారు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు. దీంతో స్థల సమస్య ముందుకొచ్చింది.


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అర్తమూరు గ్రామ పంచాయితీ కార్యాలయం భవనం


శిథిలావస్థలో ఉన్న గ్రామ చావిడి

గ్రామానికి చెందిన సామ్యాన్య రైతు కుటంబానికి చెందిన గోనబోయిన సూర్చ చంద్రరావు భార్య వరలక్ష్మి ఉదారంగా ముందుకొచ్చి గ్రామ కేడలిలో విలువైన 18సెంట్ల స్థలాన్ని పంచాయితీ పేరున రిజిష్టరు చేసారు.తెలుగుదేశంకు చెందిన అప్పటి సర్పంచ్ గోనబోయిన చిన వెంకటేశ్వరరావు, ఎంపిటిసి గూట్ల వెంకటేశ్వరరావులు ఉండి ఎమ్మెల్యే శివ ప్రోత్సాహంతో జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎన్నో నిధులు వెచ్చించి ఈస్థలాన్ని పూడ్పించి చదును చేయించారు.

వెనువెంటనే పంచాయితీ కార్యాలయం భవన నిర్మాణానికి రూ12.50లక్షల నిధులను ఉండి ఎమ్మెల్యే శివ గ్రాంటు చేయించారు. అయితే ప్రభుత్వం అప్రోల్ చేసిన డిజైన్ మేరకు భవన నిర్మాణం చేయాలంటే సుమారు మరో రూ2లక్షల ఖర్చు అదనంగా అవుతుందనే భయంతో కాంట్రాక్టర్లు ఎవరూ టెండరు వేయలేదు. దీంతో ఈగ్రాంటు వెనక్కి పోయింది. ఉండి ఎమ్మెల్యేగా శివ రాష్ట్రంలోనే మూడవ అతి పెద్ద మెజార్టీతో రెండవ సారి విజయం సాధించిన అనంతరం ఈగ్రాంటును సాధించిందేందుకు కృషి చేసి రూ13.50లక్షలను మంజూరు చేయించారు. సర్పంచ్ కందుల తులసమ్మ అప్పలరాజు, ఎంపిటిసి గోనబోయిన వెంకటేశ్వరరావుల హయాంలో ఈకార్యాలయ నిర్మాణం ఆరంభమై ఇప్పటికి పూర్తి అయింది. నేడో, రేపో ప్రారంభానికి తుది మెరుగులు దిద్దుకుంది. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న ఉండి ఎమ్మెల్యే శివ పట్టుదల, కార్యదక్షత వల్ల మైనర్ పంచాయితీ అర్తమూరు చిరకాల స్వప్నం నెరవేరింది. దీంతో అర్తమూరు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు ఉండి ఎమ్మెల్యే శివ స్ఫూర్తిని మనసారా అభినందిస్తున్నారు.

# కాంగ్రెస్ వల్లే కట్టుబట్టలతో రోడ్డున పడ్డాం

### - పోలవరం ఎమ్మెల్యే శ్రీనివాస్

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** రెండేళ్ల క్రితం కేంద్రంలోని కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజించి కట్టుబట్టలతో రోడ్డున పడేశారని పోలవరం ఎమ్మెల్యే, ఏపి గిరిజన సంక్షేమ శాసనభ కమిటీ ఛైర్మన్ మొడియం శ్రీనివాసరావు అన్నారు. కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర నవనిర్మాణ దీక్ష వారోత్సవాలలో భాగంగా జరిగిన చర్చా సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎంపిపి అయినపర్తి చందనశ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ అడ్డగోలు విభజనతో తెలంగాణకు ఆస్తులను, ఆదాయ వనరులను, ఆదాయాన్ని ఇచ్చిన కేంద్ర పాలకులు ఆంధ్రప్రదేశ్‌కు అప్పులు, లోటు బడ్జెట్‌ను అప్పగించి క్షమార్హం కాని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో చంద్రబాబును



నమ్మిన రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబునాయుడుకు పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొని ఆంధ్రప్రదేశ్‌ను సర్వతోముఖంగా అభివృద్ధి పరచటం కోసం, నవనిర్మాణ దీక్ష సంకల్పం చేపట్టి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. 2029 నాటికి దేశంలో అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచే మూడు రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌ను నిలపాలని చంద్రబాబు అలుపెరుగకుండా పట్టుదలగా పాటుపడుతున్నారని, రాష్ట్ర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు అందరం అదేఏ తపనతోనే ఆయనకు అండగా నిలిచి మద్దతు పలకాలని ఎమ్మెల్యే కోరారు. తల్లి, బిడ్డల సంక్షేమానికి, ప్రభుత్వం గత రెండేళ్ళలో చేపట్టిన పథకాలను కార్యక్రమాలపై చర్చ జరిగింది. ఎంపీపీ చందన శ్రీదేవి, జడ్పీ వైస్‌ఛైర్‌పర్సన్ చింతల వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, సొసైటీ అధ్యక్షుడు సోమరాజు, కె. గోపాలకృష్ణ గోఖలే తదితరులు ప్రసంగించారు. ఎపి మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, ఎంపీడీవో రాజు, తహశీల్దార్ మహేశ్వరి కూడా వేదికపై ఆసీనులయ్యారు. నవనిర్మాణ దీక్ష తొలిరోజు ఉదయం ప్రజాప్రతి నిధులు, నాయకులు, అధికారులు, ఉద్యోగులు, ఎంపీడీవో కార్యా లయం నుంచి చెక్‌పోస్టు కూడలిలోని సమైక్యాంధ్ర ఉద్యమ వేదిక వరకు ర్యాలీగా వచ్చారు. ప్రజాప్రతినిధులు జ్యోతిని వెలిగించిన అనంతరం నవనిర్మాణ దీక్ష ప్రతిజ్ఞ చేయించారు.

# ముద్రగడ దీక్షకు మద్దతుగా రిలే దీక్షలు

**పి.సురేష్ కుమార్, రాజధాని ప్రతినిధి, నిడదవోలు :** కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేస్తున్న దీక్షకు మద్దతుగా నిడదవోలు కాపునాడు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ రంగా కాంప్లెక్స్ నందు శుక్రవారం నిర్వహించారు. ఈ దీక్షా శిబిరంలో పట్టణ కాపునాడు అధ్యక్షులు రంగా మధుసూధనరావు, యాళ్ళ రామారావు, కొత్తూరి శ్రీనివాస్, కొండలపల్లి అచ్యుతరావు, ముప్పిడి వీరరాఘవులు, పట్నాల విష్ణుమూర్తి, ఉప్పులూరి సుధాకరరావు, పూసల అబ్బులు, గిద్దా శ్రీనివాస్, బలిజేపల్లి తాతారావు తదితరులు పాల్గొని ముద్రగడ దీక్షకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా మధుసూధనరావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అమాయకులైన కాపుసోదరులపై కేసులపెట్టి వారిని అరెస్ట్‌చేయడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమంచేస్తున్న కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను దీక్షా శిబిరం నుండి గురువారం అరెస్ట్‌చేయడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు కాపులకు రూపొందించిన మాన్‌ఫెస్టిఒలో హామీలను నెరవేర్చకుండా నేడు కాపుల పట్ల చూపిస్తున్నతీరు చాలా దారుణం అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు కాపులకు కల్పించే రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అందించి తుని సంఘటనలో అన్యాయంగా కేసులు పెట్టిన కాపుసోదరులపై కేసులు తొలగించి కాపులను బిసిలలో చేర్చాలని రంగా మధుసూధనరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు కాపునాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వచ్ఛ నియోజకవర్గంగా పోలవరం

### మహాసంకల్ప సభలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు



**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** పరిపాలనా సమర్ధుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర పునర్ని ర్మాణం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు, పథకాలను చేపట్టి అహర్నిశలు కష్టపడుతున్నారని పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు, పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేసి సిఎంకు అండగా నిలిచి మద్దతు తెలపాలని ఆయన కోరారు.

ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర నవ నిర్మాణ దీక్ష చివరిరోజు బుధవారం పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన మహాసంకల్ప సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన సుపరిపాలన అందించటం కోసం ముఖ్యమంత్రి అంకితభావంతో పాటుపడుతున్నారని, వ్యవసాయాన్ని ప్రైమరీ సెక్టారుగా చేపట్టి వ్యవసాయం రైతులకు లాభసాటిగా ఉండేందుకు చర్యలు చేపట్టారని, దేశంలో ఎన్నడూ, ఏ రాష్ట్ర ప్రభుత్వంలో చేయలేని రైతు రుణమాఫీని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుమతించిన మేరకు అమలు పరచిన ఘనత చంద్రబాబుకే దక్కిందని, డ్వాక్రా మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం కావటానికి రుణమాఫీ చేసి, గతంలో కన్నా అధికంగా రుణాలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుకునూరు, వేలేరుపాడు, మిగిలిన ఐదు మండలాల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు, అధికారులు, అధిక సంఖ్యలో మహిళా సంకల్ప సభలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హత్యకేసులో ఇద్దరికి యావజ్జీవ శిక్ష

**దేవసహాయం, రాజధానిప్రతినిధి, హనుమాన్‌జంక్షన్:** హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సి.ఆర్ నెం 51,09 యు:యస్ 302 ఆర్.డబ్లయు 34 ఐ.పి.సి కేసులో కానుమోలుకి చెందిన తొలిమెల్ల కుమార్ ఆర్.యమ్.పి డా:ఇచ్చిన పిర్యాధు మేరకు పోలిమెట్ల మేరీగ్రేస్ భర్త అయిన పోలిమెట్ల శోభనబాబు తండ్రి శేషయ్య అనువారిని చుక్కా కాంతారావు, కోటేప్రకాష్(శవనంపూడి మహేష్)ఇద్దరూ కలసి కర్ర,కత్తి తో దాడి చేసి 27,3,2009 వతేదిన చంపగా ఇరువురు ముద్దాయిలను నూజివీడు కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష,మనిషికి 5,000రూ జరిమానా విధించడమైనది

### మూలలంక ముంపు

## రైతులకు న్యాయం చేయాలి

### - ఎమ్మెల్యే మొడియం


నిరాహారదీక్షలు చేస్తున్న మూల లంక రైతులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

**కొయ్యలగూడెం (రాజధానివార్తలు ప్రతినిధి) :** జిల్లాలోనే అత్యధిక సారవంతమైన పోలవరం మండలం మూలలంక గ్రామంలోని 180 మంది రైతులకు చెందిన 204 ఎకరాలు పంట భూములను పోలవరం ప్రాజెక్టు డంపింగ్ యార్డు అవసరాల నిమిత్తం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమికి ధరను బట్టి పరిహారం విలువ చెల్లిస్తామని అధికారులు చెప్పటం ఎంతవరకు న్యాయమని ఆ గ్రామానికి చెందిన ముంపు భూముల రైతుల పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు వద్ద వాపోయారు. ముంపు రైతులకు చెల్లించినట్లుగానే పరిహారం, ప్యాకేజీలను ఇప్పించాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. పోలవరంలో ఈ నెల 8వ తేదీ సాయంత్రం జరిగిన ప్రభుత్వ మహా సంకల్పం సభలో హాజరుకావటానికి వెళుతూ ఎమ్మెల్యే ముందుగా రైతుల శిబిరానికి వెళ్లారు. పోలవరం ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, స్థానిక జడ్పీటీసీ సుభాషిణి, ఎంపిపి అరుణకుమారి తదితరులు కూడా ఎమ్మెల్యేతో పాటు ఉన్నారు.

## సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

**కొయ్యలగూడెం (రాజధానివార్తలు ప్రతినిధి) :** మండల కేంద్రం కొయ్యలగూడెంలో రూ.21.50 లక్షలు స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులతో నిర్మించే 7 సిసి అంతర్గత రోడ్లు పనులకు పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు భూమి పూజకు టెంకాయలు కొట్టారు. పరింపూడి పంచాయతీలోని కొయ్యలగూడెం ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయటానికి అంకాలగూడెంలో రూ.4 లక్షలతో చేపట్టనున్న త్రాగునీటి బోరు నిర్మాణం పనులకు కూడా ఆయన కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. జడ్పీ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, ఎపి మహిళా సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, ఎంపిపి అయినపర్తి చందన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### కేతినీడి,మానవత సౌజన్యముతో

## ఉచిత గుండె జబ్బుల నిర్ధారణ

**దేవసహాయం, రాజధాని ప్రతినిధి హనుమాన్‌జంక్షన్ :** ఏలూరు రోడ్డు నందున్న బాబు మందుల షాపు ఇండియన్ మెడికల్ హాల్ నందు సెంటిని హస్పటల్స్ విజయవాడకు చెందిన డా:ఎ అనిల్ గుండె జబ్బుల స్పెషలిస్టు డాక్టరు నాయకత్వంలో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ హనుమాన్‌జంక్షన్ శాఖ, హనుమాన్‌జంక్షన్ కేతినీడి చారిటబుల్ ట్రస్టు వారి సౌజన్యముతో ఉచిత గుండె జబ్బల నిర్ధారణ వైద్య శిబిరము నిర్వహించారు. 104మంది గుండె జబ్బుల నిర్ధారణ, సుగర్, బి.పి,ఇ.సి.జి,ఇ.సి.ఓ పరీక్షలు ఉచితంగా కేతినీడి చారిటబుల్ ట్రస్టు వారు నిర్వహించారు. అవసరమగు మందులు ఉచితంగా మానవత పంపిణి చేశారు. డా:ఎ అనిల్,వైద్య బృందానికి మానవత, కేతినీడి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమములో మానవత చైర్మన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, ఘమటా సత్యన్నారాయణ, కాట్నాని రామచంద్రరావు, నారగాని కొండలరావు, బట్టు సుందరరావు, డైరక్టర్లు భుమా పుల్లారావు, పొట్లూరు వెంకట శేషచలం,పి.వి కృష్ణారావు,కేతినీడి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కేతినీడి జయప్రకాశ్, అసిస్టెంట్స్ ఆచారి, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



**దేవసహాయం, రాజధాని ప్రతినిధి హనుమాన్‌జంక్షన్ :** శుక్రువారం సినీనటుడు శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరవల్లి, హనుమాన్ జంక్షన్‌లలో కేక్ కటింగ్ చేశారరు.అలాగే వీరవల్లి గ్రామ కూడలిలో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు, విగ్రహునికి పాలభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఫ్యాన్స్ కట్టా నాగార్జున, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, మండల టి.డి.పి అధ్యక్షులు చెన్నుబోయిన శివయ్య, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, మండల తెలుగు యువత అద్యక్షులు కలపాల సూర్యనారాయణ (పింకు), కృష్ణజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు యర్రంశెట్టి రామాంజ నేయులు, టి.డి.పి నాయుకులు వేగిరెడ్డి పాపారావు, వీరమాచనేని సత్యప్రసాద్,వీరవల్లి గ్రామ సర్పంచ్ నందమూరి కృష్ణప్రసాద్,కొల్లూరు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### రహదారుల అభివృద్ధికి, తాగునీటి సరఫరాకు

# ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

### - ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు


బయ్యనగూడెంలో రూ. 4 లక్షలతో చేపట్టిన తాగునీటి సరఫరా పథకానికి కొబ్బరికాయకొట్టి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఏ, ఎంపిపి, జడ్పీ ఉపాధ్యక్షురాలు, ఏఎంసీ ఛైర్మన్ తదితరులు

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** గ్రామాలలో అంతర్గత రహదారుల అభివృద్ధికి, అన్ని వీధులలో సిసి రోడ్ల నిర్మాణానికి, ప్రజలకు తాగునీటి సరఫరా సమృద్ధిగా అందించటానికి తెలుగుదేశం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పోలవరం ఎంఎల్ఏ మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెంలో రూ. 23.50 లక్షలతో నిర్మించనున్న 11 అంతర్గత సిసి రోడ్ల పనులకు, 4 లక్షల రూపాయలతో నిర్మించే తాగునీటి సరఫరా పథకం బోరుకు గురువారం ఆయన భూమిపూజ చేసి కొబ్బరికాయలు కొట్టారు. కొయ్యలగూడెం మండలంలోని గ్రామాలలో 45 సిసి రోడ్ల నిర్మాణానికి కోటి 10 లక్షల రూపాయలు స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు మంజూరైనట్లు ఈ సందర్భంగా ఎంఎల్ఏ తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలలో తాగునీటి పథకాలు నిర్మాణం, మరమ్మతులకు కోటి 53 లక్షలను ప్రభుత్వం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులను ఆయన కోరారు. ఎంపిపి అయినపర్తి చందన శ్రీదేవి, జడ్పి ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, స్థానిక ఎంపిటిసి సభ్యులు వేమా కృష్ణగౌరి, పారేపల్లి శ్రీనివాస్, సర్పంచ్ గొన్నూరి చెంచయ్య, ఎఇలు పాండురంగారావు, హరినాథ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో సీఎం చంద్రబాబును సన్మానించిన మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు


నవనిర్మాణ దీక్ష కార్యక్రమంలో భాగంగా జ్యోతిని వెలిగిస్తున్న ఎంపీపీ చందన శ్రీదేవి, జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ రామారావు, మేఘలాదేవి

**కొయ్యలగూడెం (రాజధానివార్తలు ప్రతినిధి) :** మహిళాభివృద్ధి కార్యక్రమాలను మంచి సంకల్పంతో ముందుకు తీసుకువెళ్ళటానికి తెలుగు మహిళా విభాగం నాయకీమణులు రాష్ట్ర మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ పాలకవర్గం కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ మహానాడు ముగింపు సందర్భంగా మే 29న తిరుపతిలో ఎపి మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు రూపొందించిన మహిళాభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు గంగిరెడ్ల మేఘలాదేవి, నిర్మల ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుష్పమాల ఇచ్చి సన్మానించారు.

# గోడు వినండి.. గోడ కట్టండి


ఆర్వీడీఐ పూర్తి స్థాయి ప్రహరీ లేని రౌతుల పూడి ఉన్నత పాఠశాల

**రౌతులపూడి :** మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు దాదాపు ప్రహరీలు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయముగా మారుతున్నాయి. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు 50 కాగా వీటిలో 42 చోట్ల పూర్తి స్థాయిలో ప్రహరీలు లేవు. మండలంలో మాతయ్యపేట, ఎన్ఎస్.పట్నం, రౌతుంపూడి, (కోటవీధి), ఆర్. వెంకటాపురం, రామకృష్ణాపురం, మలగపూడి,(ట్యాంక్ వీధి), లచ్చిరెడ్డిపాలెం, ప్రాథమిక పాఠశాలలకు మాత్రమే ప్రహారీలున్నాయి. వీటి పరిస్థితి కూడా అంతంత మాత్రమే. పాఠశాలలకు ప్రహరీలు లేకపోడవంతో ఇబ్బందులు తలెత్తున్నాయి. విద్యార్థులు రికార్డులు,పాఠశాల పర్నిచర్, కంప్యూటర్లు, ల్యాబ్‌ల సామాగ్రికి రక్షణ కరువవుతుంది. సాయంత్రం కాగానే అల్లరి మూకలు పాఠశాలలకు చేరుతున్నాయి. మద్యం తాగడం, జూదాలు ఆడడం వంటి అసాంఘిక కార్యామాలను పాఠశాలలు నిలయముగా మారుతున్నాయి. మండలంలో కొందరు పలుచోట్ల ఉదయాన్నే పాఠశాలలకు వెళ్లి ఖాళీ మద్యం సీసాలు సేకరించుకుని, విక్రయించుకుంటున్నారంటే పరిస్థితి తీవ్రత అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

- పి.శ్రీనివాస్

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
రాజధాని వార్తలు
మార్కెటింగ్ రంగంలో పని చేయుటకు
ఇంటర్, డిగ్రీ చదువుకున్న
18 నుండి 25 సం॥ల వయస్సుగల ఉత్సాహవంతులైన
యువతీ / యువకులు కావలెను
అనుభవం ఆధారంగా జీతభత్యములు,
ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించగలరు
రాయపూడి, తుళ్ళూరు మండలం, సెల్: 9440662699

## ఈ ఏడాదీ ..వ్యవసాయ కూలీల

# వలస తప్పదా?





**బాబూరావు, రాజధాని,ప్రతినిధి -తుళ్లూరు :** రాజధాని ప్రాంత వ్యవసాయ కూలీలు ఈ ఏడాది కూడా పొలం పనుల కోసం వలసబాట పట్టక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి వ్యవసాయ భూములను సమీకరించడంతో ఇప్పటి వరకు వ్యవసాయ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కూలీలకు పనులు లేకుండా పాయాయి.ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు వృత్తి నైపుణ్య శిక్షణాకేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, భూమి లేని నిరుపేదలకు ఇచ్చే 2,500 రూ.ఫించను కుటుంబ జీవననానికి సరిపోక వ్యవసాయ కూలీలు వలసబాట పడుతున్నారు.

కూలీ పనుల కోసం ప్రధానంగా మహిళ కూలీలు పొరుగు మండలాలకు వలస వెళుతున్నారు.గత ఏడాది వ్యవసాయ సీజన్‌లో పొలం పనుల కోసం మండల కేంద్రమైన తుళ్లూరు పరిసర గ్రామాలకు చెందిన మహిళా కూలీలు తాడికొండ, అమరావతి మండ లాల్లోని పలు ప్రాంతాలకు ఆటోలలో వెళ్లి పొలం పనులకు వెళ్లాల్సి వచ్చింది. ఈ పర్యా యం కూడా వ్యవ సాయ సీజన్‌లో కూలీ పనుల కోసం వలస పోక తప్పని పరిస్థితులు ఏర్పడేలా ఉన్నాయని వ్యవ సాయ కూలీలు అంటున్నారు. రాజధాని నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం కాకపోవటం, ఉపాధి అవకాశాలు లభ్యమయ్యే పరిస్థితులు లేకపోవడంతో అనివార్యంగా వలసపోక తప్పదని చెబుతున్నారు.

# అగమ్యగోచరంగా ట్రాక్టర్ యజమానుల భవితవ్యం

### చాలిచాలని ఆదాయాలతో సతమతం



**రాజధాని ప్రతినిధి -తుళ్లూరు :** రాజధాని ప్రాంతంలోని ట్రాక్టరు యజమానుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందన్న మాటలు వినవస్తున్నాయి. రాజధాని నిర్మాణ నేపథ్యంలో ప్రభుత్వం వ్యవసాయ భూములను సమీకరించడంతో తమకు కష్టాలు వచ్చి పడ్డాయని ట్రాక్టరు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో సుమారు 1500 ట్రాక్టర్లు ఉండగా ఒక్క తుళ్లూరు మండలంలోనే 500 లకు పైగా ట్రాక్టర్లు ఉన్నట్లు అంచనా ప్రభుత్వం రాజధాని నిర్మాణంలో ట్రాక్టర్లను వినియోగిస్తామని నమ్మబలికింది. కానీ ఇప్పటి వరకు రాజధాని నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం కాకపోవటంతో ట్రాక్టరు యజమా నులు అయోమయంకు గురౌతున్నారు. తాత్కాలిక సచివాలయ నిర్మాణం పనులు జరుగుతున్నప్పటికీ స్థానికంగా ఉన్న ట్రాక్టర్ల వినియోగం పరిమితంగానే ఉందన్న మాటలు వినవస్తువున్నాయి. నిన్నమొన్నటి వరకు పంటల సాగు ఉండడంతో వ్యవసాయ పనుల్లో ట్రాక్టర్ల వినియోగం ఎక్కువగా ఉండేదని ఇప్పుడు పొలం పనులు లేకపోవడంతో ఆదాయం గణనీయంగా పడిపోయిందని ట్రాక్టర్ యజమానులు వాపోతున్నారు. తుళ్లూరు మండలంలో 21 గ్రామాలు ఉండగా కేవలం 3 గ్రామాలను (వడ్డమాను, అబ్బరాజుపాలెం, హరిశ్చంద్రపురం) మాత్రమే ప్రభుత్వం ల్యాండ్‌పూలింగ్ నుంచి మినహాయించింది. తగ్గిన ఆదాయాలతో కుటుంబాలను పోషించుకోవాల్సి రావడంతో పాటు ట్రాక్టర్ల కొను గోలుకు బ్యాంకుల నుంచి పొందిన ఋణాల్ని చెల్లించాల్సి రావడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డామని బాధను వ్యక్తం చేస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో ఎప్పటికి మొదలౌతాయో తమకు ఏ విధంగా న్యాయం జరుగుతుందో అర్థం కావడం లేదని రాజధాని ప్రాంత ట్రాక్టర్ యజమానులు తల్లడిల్లుతున్నారు.

– బాబూరావు

## రుచికర వంటలకు

# 'రవి హోటల్'



వెలగపూడిలోని రవి హోటల్, ఇన్‌సెట్‌లో ప్రొప్రయిటర్ జొన్నలగడ్డ రవి



**రాజధాని ప్రాంతం – వెలగపూడి :** సెంటర్‌లో రుచికరమైన వంటకాలకు రవి హోటల్ కేరాఫ్‌గా మారింది. రాజధాని నేపథ్యంలో ఈగ్రామంలో తాత్కాలిక సచివాలయ నిర్మాణం జరుగుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులకు రవి హోటల్ అందు బాటులోకి వచ్చింది. ఈ నెల 1 వతేదిన హోటల్‌లో ప్రారంభమైంది. మొదటి నుంచి హోటల్ నిర్వహణలో అనుభవం ఉన్న వెలగపూడి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు కుమారుడైన రవి హోటల్ మొదలు పెట్టారు. హోటల్ నిర్వహణ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు సరసమైన ధరలకు భోజనం,టిఫిన్ సౌకర్యం కల్పించడంతో పాటు కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు. 17 మంది బీహారీలకు తన హోటల్‌లో పని కల్పించారు. చికెన్, మటన్,ప్రాన్స్, చేపలు, పాలక్ పన్నీరు, కాజుకర్రీ, మెంతు చామంత్, మేఘాలయ్ చికెన్, పంజాబీ చికెన్ తదితర వంటకాలు లభ్యమౌతున్నాయి. ఆర్డర్‌లపై కేటరింగు సౌకర్యం కల్పించినట్లు హోటల్ నిర్వాహకులు రాజధాని వార్తలు ప్రతినిధికి తెలిపారు.

# పింఛను ఇప్పించండి మహాప్రభో...!




రాయపూడి గ్రామానికి చెందిన షేక్ మజీద్

**రాజధాని ప్రతినిధి,(తుళ్ళూరు) :** రాజధాని ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం అందజేస్తున్న రూ.2500 లు పింఛన్ అర్హులకు అందడం లేదన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. రాజధాని ప్రకటన అనంతరం భూములున్న రైతులకు ప్రభుత్వం ఏడాదికి ఎకరా పొలంకు రూ.30,000లు కౌలు అందిసున్తడగా భూమి లేని నిరుపేదలకు నెలకు రూ.2500లు ఏడాది పాటు పింఛన్ చెల్లిం చేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా రాజధాని ప్రాంతంలో సర్వేనిర్వహించి భూమి లేని నిరుపేదలకు గత ఏడాది ఏప్రియల్ నుండి రూ.2500లు చొప్పున పంపిణీ చేపట్టింది. పంపిణీ ప్రక్రియలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అర్హులుకు పింఛన్‌లు అందడం లేదని అరోపణలు వచ్చాయి. జాబితాలన్నీ సరిచేసి సక్రమంగా పింఛన్‌లు అందజేస్తామని అధికారులు ఎప్పటికప్పుడు చెబుతూవచ్చారు. కానీ వాస్తవంలో అవిధంగా జరగడం లేదని పింఛన్‌దారులు వాపోతున్నారు. ఏడాదికిపైగా గడిచినా అర్హులకు పింఛన్ అందని దుస్థితి నెలకొందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిదిలోని రాయపూడి గ్రామానికి చెందిన షేక్ మజీద్ అనే భూమి లేని నిరుపేదకు పింఛన్ అందజేయడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.

భూమి లేని నిరుపేదల జాబితాలో పేరు ఉండడంతో అధికారులు షేక్ మజీద్‌కు గత ఏప్రియల్ నుంచి 6నెలల పాటు రూ.2500లు పింఛన్ అందజేస్తూవచ్చారు. ఆతర్వాత నీపేరు లేదంటూ అర్థంతరంగాపింఛన్ నిలిపివేశారు. అదేమని అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పడం లేదంటూ వాపోయాడు. తనకు సెంటు భూమి కూడా లేదని పింఛన్ పైనే ఆధారపడి బతుకుతున్నానని అవేదన వెలిబుచ్చాడు. అధికారులు స్పందించి తనకు పింఛన్ అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.

# రాజధానిలో పెరుగుతున్న కార్ల వినియోగం



**రాజధాని,ప్రతినిధి – తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలో కార్ల వినియోగం గణనీయంగా పెరిగిందన్న అభిప్రాయం వ్యక్తమౌతుంది. రాజధాని నేపథ్యంలో భూములు ధరలు భారీగా పెరగడంతో కార్ల కొనుగోలుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నారు.దీని గమనించిన పలు కార్ల కంపెనీలు నేరుగా రాజధాని ప్రాంతంలోనే అమ్మకాలు నిర్వహి స్తున్నాయి. ప్రధానమైన సెంటర్‌లో టెంట్లు వేసి కార్ల అమ్మకాలు సాగిస్తున్నారు. భూములు అమ్ముక్ను వారు ఎప్పటి నుంచే కారు కొనుక్కోవాలన్న కోరికను తీర్చుకుంటున్నారు. కారు కొనేందుకు ఇంటి యజమాని ఆసక్తి చూపకపోయిన ఇతర కుటుంబ సభ్యులు ప్రధానంగా యువత కార్ల కొనుగోలుకు ఒత్తిడి చేస్తుడడంతో కార్ల కొనుగోళ్లు పెరగడానికి ఒక కారణంగా కన పడుతోందని పలువురు చర్చించు కుంటున్నారు.

తుళ్ళూరు మండలంలో సుమారుగా 1200 నుంచి 1500 వరకు కొత్తగా కార్లు కొనుగోలు చేసినట్లు అంచనా పెళ్ళిళ్ళు, సభలు, సమావేశాలకు జరిగే ప్రదేశాల్లో కార్లల్లో వచ్చేవారి సంఖ్య గతంలో కన్నా ప్రస్తుతం అనేక రెట్లు ఎక్కువగా ఉందని అభిప్రాయపడుతున్నారు. కార్ల వినియోగం పెరగడంతో మండల కేందమైన తుళ్ళూరులో ఇటీవల కొంతమంది కారు డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చే కార్యక్రమం సైతం నిర్వహించారు. మారుతున్న జీవన శైలికి అనుగుణంగా కార్లు కొనుగోలుకు ప్రాధాన్యం పెరగడం గమనార్హం.

# రాజధానిలో సిమెంటు వ్యాపారంపై మక్కువ



రిక్షాపై సిమెంటు కట్టలను తీసుకువెళ్తున్న కార్మికుడు

**బాబూరావు, రాజధాని,ప్రతినిధి – తుళ్ళూరు :** రాజధానిలో సిమెంటు వ్యాపారంపై పలువురు మక్కువ కన పరుస్తున్నారు. ఇప్పటికే వ్యాపార రంగంలో కొనసాగుతున్న వారితో పాటు కొత్త వాళ్లు సైతం సిమెంటు వ్యాపారంపై దృష్టి సారిస్తున్నారు.రాజధాని ప్రాంతంలో భవన నిర్మాణ విస్తరించడమే ఇందుకు కారణంగా కనబడుతోంది. రాజధాని ప్రాంతం మండల కేంద్రమైన తుళ్ళూరులో రాజధాని ప్రకటనకు ముందు కేవలం 2 సిమెంటు విక్రయ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 10కి చేరింది

రాజధాని ప్రాంతంలో వ్యవసాయ భూముల ధరలు భారీగా పెంగడంతో ఆ ప్రభావం భవన నిర్మాణ రంగంపై పడింది. అధిక ధరలకు భూములు అమ్ముకున్నవారు భవన నిర్మాణాలపై ఆసక్తి కనపరుస్తున్నారు.

రాజధాని ప్రాంతంలో 29 గ్రామాలు ఉండగా ఒక్క తుళ్ళూరులోనే 100కి పైగా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం జరుగుతున్నట్లు చెప్పుకుంటున్నారు. మున్ముందు ఇంటియ అద్దెల ద్వారా అధిక రాబడి పొందవచ్చు అనే ఆలో చనతో భవన నిర్మాణాలపై ఆసక్తి కనపరుస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. రాజధాని ప్రాంతంలో రానున్న రోజుల్లో భవన నిర్మాణ రంగం మరింత విస్తరిస్తుందన్న ఆలోచనలు వ్యాపారస్తులు ఉన్నారు.ఈ నేపథ్యంలో సిమెంటు వ్యాపారం మరింత ఊపందుకునే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ముఖ్యమంత్రికి మొదటి భవనం

- 2,3,4లో మంత్రుల కార్యాలయాలు
- 5లో ఆర్అండ్‌బీ,రవాణా,పంచాయతీరాజ్
- 6వ భవనంలో శాసనసభ, మండలి

**రాజధాని ప్రతినిధి,(విజయవాడ) :** రాజధాని అమరావతి వెలగపూడిలో నిర్మిస్తున్న తాత్కాలిక ప్రభుత్వ భవనాల్లో ఏయే శాఖలకు ఏది కేటాయించాలనే విషయమై కసరత్తు పూర్తయింది. అమరావతిని కేంద్రంగా చేసుకుని ఈనెల 27వ తేదీ నుండి పాలన సాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించిన విషయం తెలిసిందే. వెలగపూడిలో ఎల్ అండ్ టీ, షాపూర్జీ– పల్లోంజీ సంస్థలు జీ ప్లస్ 1గా ఆరు భవనాలతో కూడిన సముదాయాన్ని నిర్మిస్తున్నాయి. వీటిలో హైదరాబాద్ నుండి తరలి రానున్న ఆయా శాఖలకు ఏమేరకు స్థలాలు కేటాయించాలి, ఆయా స్థలాలకు సంబంధించి అంతర్గత డిజైనింగ్ ఏవిధంగా చేయాలి, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అధికారులు తలమునకలై ఉన్నారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా సరే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని ఈనెల 27వ తేదీ నాటికి ఆరు భవనాలను అందుబాటులోకీ తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టారు. కాగా హైదరాబాద్ నుండి వివిధ శాఖలను ఒక్కసారిగా కాకుండా అంచెలంచెలుగా తరలించాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆరు భవనాల్లో పలుశాఖలకు కేటాయించిన స్థలాలను ఏవిధంగా వినియోగించుకోవాలనే విషయమై ఆయా శాఖాధిపతుల సూచనల మేరకు భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో సాధారణ పాలన, న్యాయశాఖలతో పాటు ముఖ్యమంత్రి సమావేశమందిరానికి కేటాయించారు. మొదటి అంతస్తులో ముఖ్యమంత్రి కార్యాలయం, ప్రధాని కార్యదర్శి కార్యాలయం ఉంటాయి. అలాగే 2,3,4 భవనాల్లో వివిధ మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేయనున్నారు. మూడవ భవనంలో సాధారణ సదుపాయాలైన టెలికం, ప్లేస్కూలు, డిస్పెన్సరీ తదితరాలుంటాయి. అలాగే ఇదే భవనంలో సెంట్ర ల్ రికార్డ్ గదిని కూడా ఏర్పాటు చేయాలని అధికా రులు భావిస్తున్నారు. ఇక 5వ భవనంలో 400 మంది కూర్చునేవిధంగా సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేస్తారు. అలాగే రహదారులు, భవనాలశాఖ, రవాణా, పంచాయితీరాజ్‌శాఖలకు కేటాయించారు. మొదటి భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో సాధారణ పరిపాలనకు 23,070 చదరపు అడుగుల స్థలాన్ని కేటాయించాలని నిర్ణయించారు. ఇదే ఫ్లోర్‌లో న్యాయశాఖకు 6,850 చ.అడుగుల స్థలాన్ని ఇవ్వనున్నారు. రెండవ భవనంలో ఆర్థికశాఖకు 18,470, ప్రణాళికశాఖకు 13,200చ.అడుగులు కేటాయించారు. ఇంధనం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలకు 2,590, పరిశ్రమలకు 5,310, పట్టణాభివృద్ధిశాఖకు 8,080, హోంశాఖకు 7,400, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌కు 2,970 చ.అడుగులు కేటాయించారు.

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు రాష్ట్రవ్యాప్తంగా
విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం:9440662699
Email : Info@rajadhanivartalu.com




### సబ్‌డివిజన్ పరిధిలో పోస్టులకు దరఖాస్తులు

**పి సురేష్, నిడదవోలు :** నిడదవోలు పోస్టల్ సబ్ డివిజన్ పరిధిలో బ్రాంచ్ మరియు సబ్ పోస్టు ఆఫీసులలో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పోస్టల్ ఆఫీసర్ కె శ్రీనివాసరావు తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి 60రోజుల కంప్యూటర్ కోర్స్ పూర్తిచేసి 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు మధ్య వయసుగల రిజర్వేషన్లకు అను గుణంగా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరములు ఒబిసి అభ్యర్థులకు 3 సంవత్సరములు సడలింపుచేసి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని తెలిపారు. జూలై 9వ తేదీ 2016లోపు కె శ్రీనివాసరావు ఇన్స్‌ఫెక్టర్ పోస్ట్స్, నిడదవోలు సబ్‌డివిజన్, నిడదవోలు 534301 రిజిస్టర్ పోస్టులోగాని స్పీడ్‌పోస్టులో గాని కవర్‌మీద ఏ పోస్టుకు దరఖాస్తు చేస్తున్నారో వివరంగా వ్రాసి పోస్టల్‌లో పంపించవలసిందిగా ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిశీలన ఆగస్ట్ 17, 18 తేదీలలో జరుగుతాయన్నారు.

ఇంటర్,డిగ్రీ చదివిన యువతీ యువకులకు సదవకాశం
సామాజిక స్పృహ కలిగి వార్తలు, విశ్లేషణలు, వ్యాసాలు రాయాలనుకునే ఔత్సాహికులకు
రాజధాని వార్తలు
జర్నలిజంలో శిక్షణ ఇవ్వనుంది...
సంప్రదించవలసిన నెం: 9440662699,9652600909
Email : Info@rajadhanivartalu.com

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.